22-2Pg1exHMNWJQEBPRCKLTV.qxd:22-2Pg1exHMNWJQEBPRCKLTV.qxd 1/1/02 7:51 AM Page 1





ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

22-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 21 పేజీలు: 14 వెల: 6.50


మహాయుతిలో తారస్థాయికి చేరిన లుకలుకలు

ఎఫ్‌బిఐ కొత్త డైరెక్టర్‌గా కాశ్‌పటేల్ 5లో

## రాష్ట్రంలో ఇక ప్రజలందరికి

# 25లక్షల ఆరోగ్యబీమా

### ఈ ఉచిత పథకం ఏప్రిల్ లేదా మే నుంచి అమలు

### 30 రకాల స్పెషాల్టీలతో కలిపి 3,257 రకాల చికిత్సలు

### కొత్త విధానంలో 6 గంటల్లోనే చికిత్స ఆరంభం

### ప్రతి కుటుంబం తరపున ప్రభుత్వం రూ.2,500 దాకా ప్రీమియం చెల్లింపు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య సేవల విషయంలో ప్రజలకు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇందుకు వీలుగా ప్రభుత్వం రూ. 25లక్షల ఆరోగ్యబీమాను అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఆలోచనా విధానాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రజలందరికీ త్వరలోనే ఉచిత ఆరోగ్య బీమా కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రజలందరికి బీమాకు వర్తింపచేసి, తద్వారా ఆరోగ్యబీమా(హెల్త్ ఇన్సురెన్స్)ను రూ. 25లక్షల వరకు వైద్యసేవలు అందిస్తారు. ఈ విధానం అమలు కోసం పలు ప్రతిపాదనలను చేసారు. వీటిలో కీలక ప్రతిపాదనను అమలులోకి తీసుకుని వస్తారు. ఈ విధానం అమల్లోకి వస్తే చికిత్స కోసం ఎక్కువ సమయం ఇబ్బంది పడాల్సి ఉండదన్నారు. బీమా విధానంలో 6గంటల్లోనే చికిత్స ప్రారంభ అనుమతి లభిస్తుంది. చికిత్సకు ఆమోదం తెలిపేందుకు బీమా సంస్థ నిరాకరిస్తేవెంటనే అప్పీలు చేసుకునే వెసులు బాటును కల్పిస్తారు. ఈ విధానంలో ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు ఉంటాయి. ఎంపిక చేసిన బీమా కంపెనీ మూడేళ్ల పాటు సర్వీసును అందించాలి. ప్రతిఏడాది పని తీరును సమీక్షిస్తారు. ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవట్రస్టు అనుబంధ ఆసుపత్రులు బీమా విధానంలోనూ కొనసాగుతాయి. వైద్యమిత్రల సేవలనుకొనసాగిస్తారు. ఎంపిక చేసిన బీమా సంస్థలకు ప్రతి మూడునెలల కొకసారి ప్రభుత్వపరంగా ముందుగానే చెల్లింపులు చేస్తారు. దీనివల్ల బిల్లుల చెల్లింపుల సమస్యలు తలెత్తవు. రోగులకు చికిత్స వివరాలు అందిన తర్వాత బీమా సంస్థలు సాధ్యమైనంత త్వరగా చెల్లింపులు చేసేలా నిర్దేశిత గడువును కూడా టెండరు డాక్యుమెంట్‌లో పొందుపరుస్తున్నారు. ప్రస్తుతం 30రకాల స్పెషాల్టీలతో కలిపి 3వేల 257రకాల చికిత్సలు అందు బాటులో ఉన్నాయి. వీటిని అలాగే కొనసాగిస్తారు. ప్రధానమంత్రి జన ఆరోగ్యయోజన కింద అందే 19వందల49రకాల చికిత్సలూ ఇందులో ఉన్నాయి. బీమా ప్రీమియం కింద ప్రభుత్వం చెల్లించే మొత్తం కంటే తక్కువగా ఖర్చు అయితే అందులో నిర్వహణ వ్యయ మొత్తాన్ని కంపెనీలు మినహాయించుకుని మిగిలిన దానిని వెనక్కి ఇచ్చేయాలి. ఎక్కువైతే మాత్రం బీమా కంపెనీ భరించాలన్న విధంగా ప్రతిపాదనలు సిద్ధమ >>2

# ఎన్నికల ప్రక్రియలో విదేశీ జోక్యమా? 5లో

# మిర్చిపై కేంద్రంతో చర్చలు

### గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు

### 15శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ప్రణాళికలు

### గత పాలకుల నిర్వాకంతో ఆర్థికవ్యవస్థ అస్తవ్యస్తం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు గాడిన పడుతున్నాయి, వృద్ధి రేటు మొదలైందన్నారు. మిర్చిరైతులకు గిట్టుబాటు ధర కల్పించే దిశలో కేంద్రంతో చర్చలు జరుపుతున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణాలకు కేంద్రం నుంచి నిధులు విడుదల అంశంలో మంచి సహకారం లభిస్తుందన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల24న జరుగుతున్నాయి. ఈ నెల28న అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. ఈ క్రమంలో బడ్జెట్ అంశాలతో పాటు, వివిధ విషయాలపై సీఎం చంద్రబాబు వర్చువల్‌గాను, మౌఖికంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నన్ను నమ్మారు. నేను వస్తే అభివృద్ధి జరుగుతుందనే విశ్వాసం వారిదన్నారు. వారికి ఎన్నికల సందర్భంలో ఇచ్చిన సందర్భంగా ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామన్నారు. బడ్జెట్‌లో ఇందుకు అనుగుణంగా కేటాయింపులు జరగాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే రీతిలో నిధులు కేటాయింపు ఉంటుం దన్నారు. మంచి అభివృద్ధి కార్యక్రమాలు అమలుతోనే సంపద వస్తుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి ఆదాయం పెరుగుతుంది. పిల్లల భవిష్యత్ బాగుంటుందని ఓట్లు వేసి గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యంగా నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. వ్యవస్థలు భ్రష్టుపట్టాయి. మూడు రాజధానుల పేరుతో అమరావతిని సమాధి చేశారు. ఏపీ జీవనాడి పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. గత పాలనలో ఎవ్వరికీ స్వేచ్ఛ లేదు. ఇక్కడ పుట్టి పెరిగిన వారు కూడా రాష్ట్రానికి రావాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా భయపడే పరిస్థితి తీసుకొచ్చారు. విపత్కర పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లే బాధ్యత ప్రజలు మాకు అప్పగించారని ముఖ్యమంత్రి అన్నారు. అభివృద్ధివల్ల సంపద వస్తుంది. సంపద వల్ల ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ ఆదాయం పెరిగితే దాన్ని సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించి పేదరికం రూపుమాపవచ్చు. ఇది నేను నమ్మిన ఆర్థిక సిద్ధాంతం. 1995లో నేను ఐటీ అంటే అందరూ నవ్వారు. ఐటీ తీసుకొస్తే తిండిపెడుతుందా అని చాలామంది ఎగతాళి చేశారు. నేడు ఐటీ మనిషిని ఎక్కడికో తీసుకెళుతోంది. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు, 1992లో వచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని నేను మనసావాచా నమ్మి ఆచరణలో పెట్టాను. నేను తెచ్చిన విజన్ 2020తో నేడు దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ ముందుంది. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు ఎక్కువ తలసరి ఆదాయం సంపాదిస్తున్నారు. రెండోతరం ఆర్థిక సంస్కరణలకు నేను నాంది పలికాను. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చి రాష్ట్రానికి వెలుగులు ఇచ్చినేను ఓడిపోయాను. ఆ విషయంలో నేను రాజీపడి ఉంటే ఓడిపోయేవాడిని కాదేమో.

## కెఆర్ఎంబి ప్రత్యేక సమావేశం వాయిదా

**విజయవాడ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణానదీ యాజమాన్య బోర్డు అత్యవసరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం ఈ నెల 24కు వాయిదా పడింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి రెండు రాష్ట్రాలకునీటి వాటాలు, ఇతర అం శాలపై చర్చించేందుకు ఇవాళ కేఆర్ఎంబీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల ముఖ్య కార్యదర్శితో కృష్ణాబోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ మధ్యాహ్నం సమావేశం కావాల్సి ఉంది. అయితే తనకు ముందు గానే నిర్ణయించిన ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నందువల్ల ఇవాల్టి సమావేశానికి హాజరు కాలేకపోతున్నానని, సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేయాలని ఏపీ స్పెషల్ సీఎస్ బోర్డుకు విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రత్యేక సమా వేశాన్ని కేఆర్ఎంబీ సోమవారానికి వాయి దా వేసింది. సోమవారం మధ్యాహ్నం మూ డున్నర గంటలకు హైదరాబాద్‌లో జల సౌధలో సమావేశం జరగనుంది.




శుక్రవారం విజయవాడలో ఏపీ,తమిళనాడు రాష్ట్రాల చేనేత, జౌళిశాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య చేనేత వస్త్రాల అమ్మకాలపై ఒప్పందం దృశ్యం

# కో ఆప్టెక్స్‌తో ఆప్కో కీలక ఒప్పందం

### తమిళనాడు, ఎపి మంత్రుల సమక్షంలో ఎంఓయు

### రూ.9.20 కోట్ల వస్త్రాల విక్రయాలు లక్ష్యం

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం మరో కీలక ముందుకు వేసింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో,కోఆప్టెక్స్ ఏజెన్సీలు తమషోరూమ్‌ల్లో రెండురాష్ట్రాల చేనేత వస్త్రాలు విక్రయించుకునేలా >>2

## తెలంగాణ డిజి అంజనీకుమార్ ఎపికి మార్పు

### 24 గంటల్లోగా రిపోర్ట్ చేయాలని కేంద్రహోంశాఖ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** తెలంగాణలో ఉన్న ముగ్గురు ఐపిఎస్ అధికారులకు కేంద్రం షాక్ ఇచ్చింది. తెలంగాణలో రోడ్ సేఫ్టీ డీజీగా కొనసాగుతున్న అంజనీకుమార్‌ను వెంటనే రిలీవ్ చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఏపీ కేడర్ ఐపిఎస్ అధికారిగా ఉన్న అంజనీకుమార్‌తో పాటు అభిలాష్ బిస్త్, అభిషేక్ మహంతి సైతం ఏపీకి కేటాయించబడిన అధికారులు. అయితే వారు ఏపికి వెళ్లకుండా తెలంగాణలోనే ఉండిపోయారు. ప్రస్తుతం కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా మహంతి విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా బిస్త్ పని చేస్తున్నారు. అయితే ఈ ముగ్గురిని ఏపీ కేడర్‌లో 24గంటల్లోగా రిపోర్ట్ చేయాలని కేంద్ర హోం శాఖ ఆదేశించింది.

# టమాటా కొనుగోళ్లు చేపట్టిన ప్రభుత్వం

### మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** టమాటాకు గిట్టుబాటు ధరను కల్పించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ మార్కెటింగ్ అధికారులతో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టమాటా రైతులకు సరైన గిట్టుబాటుధర వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పథకం మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం (ఎంఐఎస్)లో ఎన్ఎఫ్ఇడి,ఎన్‌సిసిఎఫ్ ద్వారా రాష్ట్రంలో ఉన్న టమాటాలను అన్ని ఆపరేషన్‌ల ఖర్చులను వారే భరించే విధంగా, టమాటా కొరత ఉన్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణా, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రలలో విక్రయించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతో కిలో టమాటా ధర సుమారు 10 నుండి 15 రూపాయల వరకు రైతులకు అందుతుందన్నారు. రైతులను ఆదుకొనేందుకుగాను తీసుకునే చర్యలలో భాగంగా, టమాటాధర చాలా తక్కువగా పలుకుతున్న అనంతపురంజిల్లా నుండి ప్రభుత్వమే టమాటాను సుమారు కిలో 8 రూపా యలకు కొనుగోలు చేసి రాష్ట్రంలో ఉన్న అన్ని రైతు బజార్లకు సరఫరా చేస్తున్నారు. ఈరోజు 1000 క్వింటాళ్ల టమాటాను అనంతపురం, కర్నూలు, విజయనగరం, అనకాపల్లిజిల్లాల నుండి సేకరించారు. వీటిలో విజయనగరం, అనకాపల్లిజిల్లాల నుండి సేకరించిన టమాటాలను విశాఖపట్టణం, రాజమండ్రి జిల్లాల్లోని రైత బజార్లలోనూ అనంతపురం, కర్నూలుజిల్లాల్లో సేకరించిన టమాటాలను విజయవాడ,గుంటూరుజిల్లాల రైతుబజార్లలో అమ్మకం చేపట్టినట్లు మంత్రి తెలిపారు.




ఆక్రమిత భూముల్లో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి ఎస్టేట్

# భూమి ఆక్రమించిన ఎమ్మెల్యేకు నోటీసులు

### నేడు జాయింట్ కలెక్టర్ కోర్టులో విచారణ

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో 100 ఎకరాలు ఆక్రమించిన అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాధ్ రెడ్డికి జాయింట్ కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. శనివారం జాయింట్ కలెక్టర్ కోర్టులో హాజరు కావాలని తాఖీదులు పంపారు. ఈ వ్యవహారం సంచలనంగా మారింది. ఈ అక్రమ వ్యవహారంలో ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ కూడా చేసినట్లు బయటపడింది. వివరాలలోకి వెళితే రాజంపేట మండలం మందపల్లె, ఆకేపాడు గ్రామ రెవెన్యూ పొలంలో ఈ ఆక్రమణ జరిగినట్లు రాజంపేట టీడీపీ గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనర్సయ్యానాయుడు జిల్లా కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. మందపల్లె సర్వే నెంబర్ 815/1లో 3.79ఎకరాలు, సర్వే నెంబర్ 814/4లో 4ఎకరాలు, ఆకేపాడు సర్వే నెంబర్ 56/8లో 5.68ఎకరాలు, 56-1లో 5ఎకరాలు, 56-9లో 2.35ఎకరాలు, 56-1లో ఒకటిన్నర ఎకరా, మందపల్లె సర్వే నెంబర్ 816-2లో 4.31ఎకరాలు, 814-3లో 4ఎకరాలు, 815-2లో 5ఎకరాలు, 814-1లో ఎకరా భూమి ఆక్రమించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పైన పేర్కొన్న భూముల విస్తీర్ణం 39.58 ఎకరాలుగా పేర్కొన్నారు. అంతేకాకుండా రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్‌లో జిరాయితీ పట్టా, అనువంశికంగా వచ్చినట్లు ఆన్‌లైన్ చేశారు. అంతేకాకుండా తిరుమలతిరుపతి దేవస్థానానికి ఆకేపాడు సర్వేనెంబర్ 56-1లో 1.50ఎకరాలు రిజిష్టర్ కూడ చేసి ఉన్నారు. ఇకపోతే పైన పేర్కొన్న సర్వే నెంబర్‌లలో అమర్‌నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి జ్యోతమ్మ, సోదరుడు అనిల్‌కుమార్ రెడ్డి, ఆయన భార్య సుజన పేర్లతో రాజంపేట సబ్ రిజిస్ట్రార్ 1761-2023, 1768, 1769, 1770, 1771, 1772, 1773, 1774, 1775, 2346 డాక్యుమెంట్లుగా >>2





VISAKHAPATNAM: VARUN MOTOR: 9966739777 | JAYABHERI: 8919907003, 7780636899 | PENDURTHI: VARUN MOTOR: 7799224440 | GAJUWAKA: VARUN MOTOR: 7799884651 | MURALINAGAR: VARUN MOTOR: 9052267733 | SRIKAKULAM: VARUN MOTOR-PEDDAPADU: 9885277152 | VIZIANAGARAM: JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | KAKINADA: SB MOTOR: 8886661920.

22-2pg2exHMNWJQE.qxd:22-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:13 AM Page 1





ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలిలో శుక్రవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ

# కో ఆప్టెక్స్‌తో ఆప్కో కీలక ఒప్పందం

>> ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్ లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధితో పాటు చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ సదుపాయం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ నగరాల్లో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ వస్తోంది. చేనేత కార్మికులకు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా డిజైన్లు, దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తూ, తయారైన చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న ఆశయంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తో ఆప్కో ఒప్పందం చేసుకుంది. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత,జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఇరు రాష్ట్రాలకు చేనేత సంస్థలు రూ.9.20 కోట్ల మేర ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ.20 లక్షలు, ట్రిచీ, మదురై, తిరుచెన్ గోడ్ సర్కల్, అరబిందో టెక్స్ టైల్స్ మధ్య రూ.1.25కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీ సుదర్శన్ సిల్క్ మధ్య రూ.కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహామూర్తి సంస్థ మధ్య రూ.50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి.వాటితో మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరియి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలు డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్ మరియు డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు,వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్ లో రాష్ట్రానికి చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది. దీనివల్ల ఉత్పత్తవుతున్న సరకును ఎప్పటికప్పుడు అమ్మకం కావడం వల్ల నేతన్నలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి కలుగుతుంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న ఉద్దేశం కూడా నెరవేరబోతోంది.

**తమిళనాడు బయ్యర్‌సెల్లార్ మీట్ ను ప్రారంభించిన ఏపీ మంత్రి సవిత..**


విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన బయ్యర్, సెల్లార్ మీట్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం కో ఆప్టెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీతో కలిసి పరిశీలించారు. చీరలు, ఇతర చేనేత వస్త్రాలను నాణ్యతను, ధరలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ కార్యదర్శి వి.అమృతవల్లి, డైరెక్టర్ మేఘాశ్వేరి రవికుమార్, ఏపీ చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, చేనేత సొసైటీలు, పలు వాణిజ్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 25లక్షల ఆరోగ్యబీమా

>> య్యాయి. ప్రతి కుటుంబం తరపున ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియం 2,500 వరకు ఉండొచ్చని అంచనా. జాతీయ స్థాయిలో పిలిచే టెండర్ల ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ బీమా కం పెనీలు పోటీపడతాయి. తమిళనాడు, ఝార్ఖండ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వ బీమా సంస్థల ద్వారా అక్కడి వారికి వైద్య సేవలు అందుతున్నాయి. డబ్ల్యూహెచ్‌వో అధ్యయన ఫలితాలు, వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఉత్తమ పద్ధతులను ప్రభుత్వం సమీక్షించింది. రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపచేసేలా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. వీటిపై త్వరలో ఉన్నత స్థాయిలో జరిగే సమీక్ష సమావేశంలో చర్చించి అధికారిక నిర్ణయాన్ని తీసుకోనున్నారుఆరోగ్యబీమాను. షరతులతో నిమిత్తం లేకుండా: దీనికి అనుగుణంగా ఉమ్మడి శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు ఒక యూనిట్, గుంటూరు నుంచి రాయలసీమ జిల్లాల వరకు మరో యూనిట్‌గా గుర్తించి టెండరు పిలువబోతున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవట్రస్టు కింద ఏడాదికి 25 లక్షల విలువైన చికిత్సలను ఉచితంగా ప్రస్తుతం అందిస్తున్నారు. కొత్త బీమా విధానంలో వార్షిక పరిమితి, ఇతర షరతులతో నిమిత్తం లేకుండా ప్రజలందరికీ ఉచితంగా బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు వీలుగా టెండరు డాక్యుమెంట్ సిద్ధమైంది. ప్రతి కుటుంబానికి ఇప్పుడున్న 25లక్షల వార్షిక పరిమితి వైద్య సేవలు అలాగే కొనసాగుతాయి. అయితే ఏడాదికి రెండున్నర లక్షల రూపాయల వైద్య సేవలు ఉచితంగా అందించేలా టెండరు పిలుస్తారు. ఆపైన చికిత్సకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు భరిస్తుంది. ప్రస్తుతం ఏడాదికి రెండున్నర లక్షల్లోపు వ్యయమయ్యే చికిత్సలు పొందేవారి సంఖ్య రాష్ట్రంలో 97 శాతం ఉంది. సీఎం చంద్రబాబు సమక్షంలో నిర్ణయం జరిగిన అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ లేదా మే నుంచి బీమా విధానం అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రజలందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పనపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ప్రధానంగా చర్చ జరగనుంది. ఆ మేరకు ప్రతిపాదనల్లో కొన్ని మార్పులు చేర్పులు చేయనున్నారు. ప్రస్తుతం వార్షిక ఆదాయం 5 లక్షలలోపు ఉన్న వారికి ట్రస్టు ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయి. ఈ పరిధిలో కోటీ 43 లక్షల కుటుంబాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు కలిపి ఎనిమిదిన్నర లక్షల మంది ఉన్నారు. బీమా పథకం కింద ఏడాదికి ఒక్కో ఉద్యోగి, పెన్షనర్ సుమారు 7వేల వరకు చెల్లిస్తున్నారు. జర్నలిస్టులు కూడా ప్రీమియం చెల్లిస్తున్నారు. ప్రీమియం చెల్లించే జాబితాలో ఉన్న వారికి మినహాయించి, మిగిలిన వారందరికీ బీమా విధానాన్ని వర్తింపచేసేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.నిర్దేశించిన రెండు యూనిట్లకు కలిపి ఒక టెండరు పిలుస్తారు. తక్కువ మొత్తాన్ని కోట్‌చేసి, ఎల్1గా ప్రైవేట్ కంపెనీ వస్తే.. అదే ధరకు సేవలు అందించేందుకు వీలుగా ప్రభుత్వ రంగ సంస్థను ఆహ్వానిస్తారు. దీనికి ప్రభుత్వ రంగ సంస్థ ఆమోదం తెలిపితే మరో యూనిట్ బాధ్యత అప్పగిస్తారు. ఒకవేళ ప్రభుత్వ రంగ సంస్థే ఎల్1గా వస్తే రెండు యూనిట్ల బాధ్యతను అప్పగిస్తారు. ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా సేవలు కొనసాగించేలా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ప్రస్తుతం ట్రస్టు ద్వారా రోగి చికిత్సకు ముందస్తు అనుమతి లభించేందుకు 24 గంటల వరకు సమయం పడుతోంది. ఆరోగ్య బీమా అమలులోకి వస్తే ఈ పరిస్దితి మారుతుంది.

# భూమి ఆక్రమించిన ఎమ్మెల్యేకు నోటీసులు

>> రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇవన్ని ప్రభుత్వ భూములు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎలా రిజిష్టర్ చేశారని ఫిర్యాదులో ప్రస్తావించారు. ఇది కాకుండా ఆకేపాటి ఎస్టేట్‌లో మరో 60ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో మొత్తం డాక్యుమెంట్లను అందజేశారు. అమర్‌నాధ్ రెడ్డి కుటుంబ సభ్యుల భూముల ఆక్రమణపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట సబ్‌కలెక్టర్ నైదియా దేవి, రాజంపేట తహసీల్దార్ పీర్ మున్నీ ప్రాథమిక సమాచారాన్ని జిల్లా కలెక్టర్‌కు పంపారు. ఈ ఫిర్యాదుపై అమర్‌నాధ్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులకు, ఫిర్యాదు దారులకు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ నెల 17న అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జేసీ కోర్టులో హాజరు కావాలని నోటీసులు పంపారు. అంతేకాకుండా నోటీసులో ఆక్రమణలకు సంబంధించి సమగ్ర సమాచారంతో రావాలని రాజంపేట తహసీల్దార్‌ను కూడ ఆదేశించారు. ఆక్రమిత భూములుగా ఫిర్యాదులో పేర్కొన్నందువల్ల అడంగల్, పాత ఫసలి 10(1) ఆర్‌ఓఆర్-1 రిజిష్టర్ 1బి రిజిష్టర్, ఎఫ్‌ఎంబీలు తీసుకురావాలని ఆదేశించారు. ఎమ్మెల్యే అమర్‌నాధ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేర్లతో పరస్పరం ఒకరికి ఒకరు విక్రయం చేసుకున్నట్లు డాక్యుమెంట్లను చూస్తే తెలుస్తోంది. ఈ వ్యవహారం రాజంపేట నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూముల్లో ఎస్టేట్ కట్టడం అందులో ప్రభుత్వ నిధులు పెద్దఎత్తున ఖర్చు చేసి రోడ్ల నిర్మాణం చేపట్టడం కూడ వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ కోర్టులో ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.



శుక్రవారం రాష్ట్రపతి ముర్మును కలిసిన ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

# రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలను కలిసిన ఢిల్లీ సీఎం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ఢిల్లీనూతన ముఖ్యమంత్రిగాప్రమాణస్వీకారం చేసిన రేఖాగుప్తా శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మునుమర్యాదపూర్వకంగా కలిసారు. అదేవిధంగా ఆమె ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను కూడా కలిసారు. ఇరువురు రాజ్యాంగ నేతలకు ఆమె పుష్పగుచ్ఛాలిచ్చి తనను తాను పరిచయం చేసుకన్నారు. ముందు రాష్ట్రపతిని కలిసిన రేఖాగుప్తా వైస్‌ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌ను కలిసారు. ఇద్దరితోను కొద్దిసేపు సీఎం ఇష్టాగోష్టి జరిపారు. ఈ ఫోటోలను రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి కార్యాలయాలు తమతమ సోషల్ మీడియాలో పోస్టు చేసాయి.

# మార్చి 5న గోదావరి బోర్డు సమావేశం

**విజయవాడ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి నదీ యాజమాన్య బోర్డు 17వ సర్వసభ్య సమావేశం మార్చి 5న నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలోగోదావరి బోర్డు చైర్మన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. రెండు రాష్ట్రాలకు చెందిన జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు దీనికి హాజరుకానున్నారు.

# చైనాలో మరో ప్రాణాంతకవైరస్

## హెచ్‌కెయు5-కోవ్-2గా గుర్తింపు



**బీజింగ్, ఫిబ్రవరి 21:** చైనాలో కొవిడ్ తరహాలోనే ఉన్న మరో కొత్తవైరస్‌ను శాస్త్రవేత్తలు గుర్తించారు. జంతువులనుంచి మానవులకు సంక్రమించే ముప్పు ఉందని కూడా హెచ్చరిస్తున్నారు. గబ్బిలాల్లో గుర్తించిన ఈకొత్త వైరస్‌ను హెచ్‌కెయు5-కోవ్-2గా వెల్లడించారు. కొవిడ్19కి కారణమైన సార్స్‌కోవ్-2ను పోలి ఉన్నట్లు తమ పరిశీలనలో గుర్తించామని హాంకాంగ్‌కుచెందిన సౌత్‌చైనా మార్నింగ్‌పోస్టు తన కథనంలో ప్రస్తావించింది. గబ్బిలాల్లో కరోనా వైరస్‌లపై విస్తృతస్థాయిలో పరిశోధనలు చేసి బ్యాట్ ఉమన్‌గా పేరొందిన ప్రఖ్యాత వైరాలజిస్టు ఝంగ్‌లీ ఈ పరిశోదన బృందానికి సారథ్యం వహించారు. ఇందులో గ్యాంగ్‌ఝౌ ప్రయోగశాల, గ్యాంగ్‌ఝౌ అకాడమీ ఆఫ్ సైన్సెస్,వుహాన్ యూనివర్సిటీతోపాటు వుహాన్ వైరాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు భాగస్వాములుగా ఉన్నారు. ఈ పరిశోధనకు సంబంధించిన పరిశోధనా పత్రి సెల్‌జర్నల్‌లోసమీక్షకు పోస్టుచేసారు. ఈ వైరస్ మెర్బెకోవైరస్‌తోపాటు ప్రాణాంతక మెర్స్‌కోవ్(మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్) ఉపరకానికి చెందినదని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది హెచ్‌కెయు5 కరోనా వైరస్‌సంతతికి చెందినదేనని, ఈవైరస్ తొఉలత హాంకాంగ్‌లోనిజపనీస్ పిపస్ట్రెల రకం గబ్బిలాల్లో గుర్తించినట్లు చైనా పరిశోధకులు వెల్ల డించారు. ఇపుడు చేస్తున్న అధ్యయనాల ప్రకారం హెచ్‌కెయు5-కోవ్-2 నేరుగా లేదా మాధ్యమ జీవుల సాయంతోమనుషులకు వ్యాపించే అవకాశం ఎక్కువని అన్నారు. అయితే కొవిడ్‌తోపోలిస్తే ఈవైరస్ సామర్థ్యం తక్కువేనని చెప్పారు.

# పవార్‌కు గ్లాసులో నీళ్లుపోసి అందించిన ప్రధానిమోడీ!




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** దేశరాజధాని ఢిల్లీలో జరుగుతున్న 98వ అఖిలభారత మరాఠి సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర సంఘటనలు జరిగాయి. విజ్ఞాన్‌భవన్ వేదికగా జరుగుతున్న సభలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఎన్సీపీ ఎస్పీ అధినేత శరద్ పవార్‌నడుమ ఆసక్తికర సన్నివేశాలు జరిగాయి. పవార్‌కుర్చీలో కూర్చోడానికి మోడీసాయం చేయడంతోపాటు తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లనింపి పవార్‌కు అందించారు. దీనితో అక్కడున్నవారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేసారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కూడా ఈకార్యక్రమంలోపాల్గొన్నారు. మరాఠి భాషకు కొన్నినెలలక్రితం కేంద్రం శాస్త్రీయభాషా హోదా కల్పించింది. ఈ క్రమంలోసుమారు 71 ఏళ్లతర్వాతఢిల్లీ వేదికగా రెండోసారి ఈ సదస్సునిర్వహించారు. తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీలో మరాఠా సదస్సును నిర్వ హించారు. పవార్ ఈ సందర్భంగా మోడీని ప్రశం సించారు. కార్యక్రమానికి ఆహ్వానిస్తే కాదనకుండా అంగీకరించారన్నారు.మరాఠికి ఉన్నతభాష హోదా ఇవ్వడంతో ప్రధానిమోడీ పాత్ర కీలకం అన్నారు. తనప్రసంగంముగించి వచ్చి కుర్చీలో కూర్చునే క్రమంలో ఈ అరుదైన సందర్భాలు కనిపించాయి.

# ప్రభుత్వాన్నే కూల్చేసినోణ్ణి... నన్ను తేలిగ్గా తీసుకోవద్దు: షిండే హెచ్చరికలు

**ముంబయి, ఫిబ్రవరి 21:** మహారాష్ట్రలోని అధికార మహాయుతికూటమిలో విభేదాలు తీవ్రం అయ్యాయని ఊహాగానాలు వినిపిస్తున్న వేళ డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్‌షిండే కీలక వ్యాఖ్యలు మరోసారి దుమారంరేపాయి. తనను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. సీఎం దేవేంద్రఫడ్నవిస్ సమావేశాలకు ఇటీవల దూరంగా ఉంటున్న షిండే 2022లో ప్రభుత్వాన్ని పడగొట్టిన విషయాన్ని తాజాగా ప్రస్తావించారు. షిండే హయాంలో ఆమోదించిన ఒకప్రాజెక్టునుప్రభుత్వం నిలిపివేసిన నేపత్యంలో సేవసేన నేత పైవ్యాఖ్యలుచేసారు. నేను ఒక సాధారణ పార్టీ కార్యకర్తను. అంతేకాదు బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడిచిన వ్యక్తిని. ప్రతిఒక్కరూ అర్థంచేసుకోవాలి.

2022లో అందరూ నన్ను తేలిగ్గా తీసుకున్నపుడు నాడు అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని పడగొట్టా అని మీడియాతోనే ఏక్‌నాథ్‌షిండేఅన్నారు. తర్వాత విధానసభలోచేసిన మొదటిప్రసంగంలో ఫడ్నవిస్‌కు 200 కంటే ఎక్కువసీట్లు వస్తాయని చెప్పానని 232 సీట్లువచ్చాయన్నారు. అందుకే తనను తేలిగ్గా తీసుకోవద్దని ఇది ఎవరిని ఉద్దేశించి చెపుతున్నాననో వారు అర్థంచేసుకుంటారని భావిస్తున్నట్లు షిండే అన్నారు. సీఎం ఫడ్నవిస్ సమావేశాలకు షిండే హాజరుకాకపోవడం, షిండేవర్గం ఎమ్మెల్యేలకు భద్రతను తొలగించడం, సచివాలయంలో వైద్యసహాయ కేంద్రాలు ఇద్దరు వేరువేరుగా ఏర్పాటుచేసుకోవడం వంటి సంఘటనలు వీరిమధ్య దూరాన్ని పెంచాయని తెలుస్తోంది. అభివృద్ధిని అడ్డుకునేవారితో నాపోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-02-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
నవమి మ.1.20
జ్యేష్ఠ సా.5.39
వర్జ్యం : రా.2.00-3.40
దు.ఉ.6.39 - 8.14
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం.

**వృషభం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**మిథునం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఖర్చులు అధికమవుతాయి.

**కర్కాటకం:** సన్నిహితుల ద్వారా విలువైన సమాచారం అందుకొంటారు. గృహం కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు.

**కన్య :** కొత్త వస్తువులు, ఆభరణాలు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. ఔషధ సేవనం. ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు చాలా అవసరం.

**తుల :** శ్రమాధికం. బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** సోదరుల నుండి కొన్ని విషయాలు తెలుసుకుంటారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. అనుకోని విధంగా ఖర్చులు ఎదురవుతాయి.

**మకరం:** ఉద్యోగాలలో ఆకస్మిక బదలీలు ఆశ్చర్యపరుస్తాయి. సేవకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** రుణబాధలు తీరి ఊరట చెందుతారు. మిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలుగుతుంది. వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మిర్చి రైతులను ఆదుకోవాలని కోరాం

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

### మిర్చికి రూ.11,600కు పైగా ధర ఇవ్వాలి, మిర్చి ఎగుమతులపైనా చర్చ

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కోరినట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతెలిపారు. శుక్రవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశానికి



కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

హాజరైన రామ్మోహన్ నాయుడు అనంతరం మీడియాతో మాట్లాడుతూ మిర్చికి రూ.11,600 కు పైగా ధర ఇవ్వాలని కోరామన్నారు. మిర్చి ఎగుమతులపైనా చర్చిం చామన్నారు. ఎగుమతి దారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారని వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర కల్పించి ద్వారా మిర్చి రైతులను ఆదుకోవాలని కోరగా, సమస్య చెప్పిన వెంటనే శివరాజ్‌సింగ్ స్పందించారని తెలిపారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుల మధ్య వ్యత్యాసం ఇస్తామని చెప్పారన్నారు. మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు.మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం లెక్కిస్తే రూ. 11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదన్నారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతామన్నారు. మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్నదే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని నిన్న ఢిల్లీలో లేనప్పటికీ మధ్యప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎంతో మాట్లాడారని తెలిపారు. ఈరోజు ఢిల్లీ వచ్చిన వెంటనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారన్నారు. మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ. 11,600 కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు. మిర్చి ఎక్స్‌పోర్ట్స్ గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగడం లేదని అన్నారు. మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కింద 75 వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు రూ.11600 లేదా ఉత్పత్తి వ్యయం జోడించి రూ.12,000 పైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. ధర విషయంలో ఐసీఏఆర్ అధికారులకు కేంద్రమంత్రి ఆదేశాలిచ్చారని.. ఎగుమతులను స్థిరీకరించే అంశంపైన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. ఎగుమతుల సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి దారులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిర్చి రైతుల విషయంలో వీలైనంత త్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# భారతీయ భాషలమధ్య శతృత్వం లేనేలేదు: మరాఠీ సాహిత్యసమ్మేళన్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** జాతీయ విద్యావిధానం కింద హిందీని బలవంతంగారుద్దేప్రయత్నం జరుగుతున్నదంటూ తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య మాటలయుద్ధంజరుగుతున్న క్రమంలోప్రధానమంత్రి నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు చేసారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారం జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠి సాహిత్య సమ్మేళన్‌లోప్రధాని మాట్లాడుతూ భారత భాషలమధ్య ఎప్పుడూ శతృత్వంలేదని స్పష్టంచేసారు. భారతీయ భాషలన్నీ ఒకదానికకటి సుసంపన్నం చేసుకున్నాయి. భాషాప్రతిపదికగా విభజనలు తెచ్చేప్రయత్నాలు జరిగినా భారత దేశ ఉమ్మడిభాషా వారసత్వం తగిన సమాధానం ఇచ్చింది. ఇలాంటి అపోహలకు దూరంగా ఉంటూ అన్నిభాషల సమున్నతికి పాటుపడటం ఒక సామాజిక బాధ్యతగా మనం గుర్తించాలని ఆదిశగానే ఈరోజు మరాఠి భాషతోసహా దేశంలోని అన్నిప్రధానభాషల్లోను మనం విద్యను ప్రమోట్‌చేస్తున్నట్లు ప్రధాని చెప్పారు. మహారాష్ట్ర యువత మరాఠీలోనే ఉన్నతవిద్య, ఇంజనీరింగ్, వైద్య విద్యలు చదువుతున్నారరన్నారు లిటరేచర్ అనేది సమాజానికి అద్దంలాంటిదని సమాజానికి ఒక నిర్దేశకత్వంచూపుతుందని వివరించారు. లిటరరీ సదస్సులు సంస్థలు ఈదిశగా కీలకపాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. భారతదేశంప్రపంచంలోని అతిపెద్ద భాషా వైవిద్యం కలిగి ఉందని భాషా వైవిధ్యం మన ఐక్యతకు ప్రాథ మిక ఆధారమని మోడీ అన్నారు. జాతీయ విద్యావిధానంతో త్రిభాషా సూత్రాన్ని విధించేప్ర యత్నంలో తమపై హిందీని రుదే ప్రయత్నం చేస్తున్నారంటూ తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, డిప్యూటీ సిఎం ఉదయనిధి విమర్శ లుచేస్తున్న క్రమంలో ప్రధాని వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# పూర్తిస్థాయిలో ఖర్చుకాని ఎస్ఎస్ఏ నిధులు

### గత ఏడాది రూ. 1913 కోట్లకి పీఏబీ ఆమోదం

### ఈ ఏడాది రూ. 1600 కోట్లకే ప్రతిపాదనలు పంపాలని సూచన

### తెలంగాణలో పూర్తిస్థాయిలో ఖర్చు చేయకపోవడంతోనే ప్రతిపాదనల తగ్గింపు?

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** పాఠశాల విద్య శాఖలో అమలవుతున్న సమగ్ర శిక్ష పథకం కింద కేంద్రం ఇస్తున్న నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టకపోవడంతో.. ఈ ఏడాది కేటాయించాల్సిన నిధుల్లో కోత పెట్టినట్టు తెలుస్తోంది. గత ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్ఏ కింద రాష్ట్రానికి రూ.2347.50 కోట్లు కావాలని పాఠశాల విద్య కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. ప్రతిపాదనలను పరిశీలించిన అందులో రూ. 1913 కోట్లకు ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు(పీఏబీ)లో కేంద్రం ఆమోదం తెలిపింది. అందులో రూ. 1148.34 కోట్లు కేంద్రం వాటా కాగా.. రాష్ట్ర వాటా రూ. 765.56 కోట్లుగా పేర్కొంది. అయితే పీఏబీలో కేంద్రం ఆమోదం తెలిపిన మొత్తాన్ని కూడా రాష్ట్రంలో ఖర్చు చేయకపోవడంతో.. ఈ ఏడాది రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులకి సంబంధించి రూ. 1600 కోట్ల వరకే ప్రతిపాదనలను సమర్పించాలని కేంద్రం సూచించినట్టు తెలుస్తోంది. అందుకే గతేడాది పీఏబీ ఆమోదించిన బడ్జెట్ కంటే ఈ ఏడాది ప్రతిపాదనల్లోనే కోత పెట్టినట్టు తెలుస్తోంది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్ఎస్ఏ పథకాన్ని నిర్వహిస్తున్నారు. నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో పథకానికి సంబంధించిన నిధులను కేంద్రం మంజూరు చేస్తూ ఉంటుంది. ఈ పథకంలో కేంద్రం 60 వాటా శాతం కాగా.. రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం ఉంటుంది. ఈ పథకంలో భాగంగా ప్రధానంగా పాఠశాల విద్యలో మౌలికవసతుల కల్పన, నాణ్యమైన బోధనకు వీలు కల్పించేందుకు ఈ పథకం ద్వారా నిధులను ఖర్చు చేస్తారు. కేజీబీవీలు, టీచర్ల ట్రైనింగ్స్, యూనిఫారాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు సహా మౌలిక వసతుల కోసం ఈ పథకం ద్వారా నిధులను ఖర్చుచేస్తారు. 2024-25 విద్యాసంవత్సరానికి రాష్ట్రానికి పీఏబీ రూ. 1,913కోట్లకు ఆమోదం లభించింది. అందులో కేంద్రం వాటా రూ. 1,148.34 కోట్లు కాగా.. రాష్ట్రవాటా రూ. 765.56కోట్లు. కేంద్రం ఇవ్వాల్సిన నిధులను నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో విడుదల చేస్తుండగా.. రాష్ట్ర ప్రభుత్వం సైతం నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో నిధులను కలిపి విడుదల చేస్తుంది. 2024 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు కేంద్రం మూడు ఇన్‌స్టాట్‌మెంట్ల నిధులను విడుదల చేసింది. వాటిలో రెండు ఇన్‌స్టాల్‌మెంట్ నిధులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసింది. మూడో ఇన్‌స్టాట్‌మెంట్ కింద కేంద్రం రూ. 242 కోట్లను విడుదల చేయగా.. రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 161 కోట్లు విడుదల చేయాల్సి ఉండగా ఇప్పటికీ విడుదల చేయనట్టు తెలిసింది. మూడో ఇన్‌స్టాల్‌మెంట్ నిధులు ఖర్చు కాకపోవడంతో నాలుగో ఇన్‌స్టాల్‌మెంట్ నిధులు రావడం ప్రశ్నార్థకంగా మారాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి నెల మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో నాలుగో ఇన్‌స్టాల్‌మెంట్‌తోపాటు నాన్ రికరింగ్ నిధుల విడుదలపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఇప్పటికే ఇచ్చిన నిధులు ఖర్చుచేయకపోవడంతో నాలుగో ఇన్‌స్టాల్‌మెంట్ నిధుల విడుదలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో 2025-26 విద్యాసంవత్సరంలో పీఏబీలో రూ. 300కోట్లకు కోతపడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పీఏబీ సమావేశాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి.

22-02Pg3exHMNWJQELR.qxd:22-02Pg3exHMNWJQELR.qxd 1/1/02 7:46 AM Page 1



# పిఎంజెవికె కింద రాష్ట్రానికి రూ.600 కోట్లు కేటాయించండి

## కేంద్రానికి రాష్ట్ర మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఫరూక్ లేఖ

**విజయవాడ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** మైనారిటీల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి ఉద్దేశించిన ప్రధానమంత్రి జన్‌వికాస్ కార్యక్రమ్ కు కేంద్రం వాటాగా ఆంధ్రప్రదేశ్‌కు రూ.600 కోట్లు కేటాయించాలని మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కోరారు. ఈ మేరకు ఆయన కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు గురువారం లేఖ రాశారు. 2025-26 లో ఈ పథకం కింద రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్లతో ప్రతిపాదనలు నివేదించాం. ఈ పథకం కింద రాష్ట్రవాటా రూ.400 కోట్లు విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉంది. కేంద్రం వాటాగా రూ.600 కోట్లు కేటాయించాలి అని లేఖలో పేర్కొన్నారు . అన్యాక్రాంతమైన వక్ఫ్‌భూముల స్వాధీనానికి ప్రణాళికాబద్దంగా ముందుకు వెళుతున్నట్లు ఫరూక్ వెల్లడించారు. ఇక మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ లో మంత్రి ఫరూక్ ను వక్ఫ్ బోర్డు సభ్యులు డాక్టర్ ఆఫీయా, షేక్ ఖాజా తో పాటు పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వక్ఫ్ బోర్డు కు సంబంధించిన పలు అంశాలు, వక్ఫ్ బోర్డు ద్వారా చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక అమలుకు సంబంధించి బోర్డు సభ్యులతో మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఉన్న భూములను పరిరక్షించుకోవడం పై ఒక ప్రణాళికబద్ధమైన కార్యాచరణ సిద్ధం చేసి మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో చర్యలు చేపట్టడం జరుగుతున్నదని మంత్రి అన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా ప్రభుత్వం బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు. 20252026 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో కూడా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత ఇవ్వబోతున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రంజాన్ మాసం లో ప్రత్యేక వసతులు కల్పించాలనికోరిన ఎంహెచ్ పిఎస్‌రంజాన్ మాసంలో మసీదులు, ఈద్గాలు, దర్గాల వద్ద ప్రత్యేక వసతులు కల్పించాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఎంహెచ్ పిఎస్ నాయకులు కోరారు మంత్రి పేషీ లో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షుబ్లీ తదితరులు మంత్రిని కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యాలని, టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని మసీదులకు మరమ్మత్తుల కొరకు ప్రతి ఏటా ఇచ్చే రూ.25వేలు మంజూరు చెయ్యాలని, శిక్ష అనుభవిస్తున్న ముస్లిం ఖైదీలకు సహారీ, ఇఫ్తార్ ఏర్పాటు కొరకు జైళ్ల శాఖకు ఆదేశించాలని, ప్రభుత్వం తరపున రంజాన్ ఉత్సవాలు (జష్నే రంజాన్) నిర్వహించాలని కోరారు. వచ్చే బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.3296 కోట్లు మంజూరు చెయ్యాలని మంత్రిని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ ఉలేమా వింగ్ అధ్యక్షులు మోలానా అబ్దుల్ రషీద్, నాయకులు సగీర్, ఖాజా, అర్షద్, భాష తదితరులు పాల్గొన్నారు.

# రాజ్‌భవన్‌లో అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం ఆవిర్భావ వేడుకలు



అరుణాచల్‌ప్రదేశ్ మిజోరాం ఆవిర్భావ వేడుకల సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షిస్తున్న రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్

**విజయవాడ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రాంతాలు వారిగా అభిరుచులు, సాధారణ జీవన విధానంలో భిన్నంగా ఉన్నట్లు కన్పించిన భారతీయ సాంస్కృతిక వికాసం ఏకత్వాన్ని ప్రబోధిస్తుందని ఏపీ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ వ్యాఖ్యానించారు. కళలు, వివిధ సాంస్కృతిక జీవన ప్రక్రియలు పురాతన నాగరిక జీవన విధానాన్ని తెలియజేస్తాయన్నారు. అరుణాచల్‌ప్రదేశ్ మిజోరాం ఆవిర్భావ వేడుకలను విజయవాడలోని రాజ్‌భవన్‌లో నిర్వహించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొని ప్రసంగించారు. అరుణాచల్‌ప్రదేశ్ సూర్యుడు ఉదయించు భూమిగా పర్వతాలు సరస్సులు సంస్కృతికి ప్రసిద్ది. బహుభాషా గిరిజన ప్రాంతాల్లో ఒకటిగా నిలిచింది. 1987 లో రాష్ట్ర హోదా పొందిన మిజోరాంలో ప్రజలు తమ సంస్కృతి, విలువలను కాపాడుకునేందుకు అత్యంత ప్రాధాన్యమిస్తారు అని గవర్నర్ పేర్కొన్నారు. ఇవి మన భారతీయ సాంస్కృతిక, సహజీవన విధానాలకు నిర్వచనాలుగా నిలిచే ప్రదేశాలన్నారు. విజయవాడలో చదువుకుంటున్న ఆ రాష్ట్రాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

# సాంస్కృతిక వారసత్వాలకు చిహ్నంగా లేపాక్షి : మంత్రి సవిత



మంత్రి సవిత సమక్షంలోఎస్పీఏవీతో ఏపీహెచ్డీసీ ఒప్పందం

> సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్మాణాలు
>
> రాష్ట్ర వ్యాప్తంగా అన్ని షోరూమ్‌ల్లోనూ మరమ్మతులు
>
> ఎస్పీఎవితో ఎపి హెచ్‌డిసి ఒప్పందం, మంత్రి సమక్షంలో ఎంవోయూపై సంతకాలు

**విజయవాడ.ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదనం, సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపట్టేలా లేపాక్షి నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(ఎస్పీఏవీ)తో ఏపీ హ్యాండీ క్రాఫ్ట్స్ డవలప్ మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత సమక్షంలో ఏపీ హ్యాండీక్రాఫ్ట్స్ ఎండీ విశ్వ, ఎస్పీఏవీ డైరెక్టర్ ఎస్.రమేష్ శుక్రవారం ఎంవోయూపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న లేపాక్షి షో రూమ్ లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలను ఉట్టిపట్టేలా ఆకర్షణీయంగా నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న లేపాక్షి షోరూమ్‌లకు మరమ్మతులు చేపట్టి, ఆకర్షణీయమైన ఆకృతుల్లో నిర్మాణాలు చేపట్టనున్నారు. షో రూమ్‌ల బయట, లోపల కూడా మరమ్మతులు చేపట్టనున్నారు. వినియోగదారులను ఆకట్టుకునేలా షోరూమ్‌లను రూపొందించడం వల్ల వివిధ కళా రూపాల అమ్మకాలు పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. అదే సమయంలో ఏపీలోని పలు ప్రాంతాల సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించే వీలు కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(ఎస్పీఏవీ)తో ఏపీ హ్యాండీక్రాఫ్ట్స్ డవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీహెచ్డీసీ) ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవిత సమక్షంలో ఎంవో యూపై ఏపీ హ్యాండీ క్రాఫ్ట్స్ ఎండీ విశ్వ, ఎస్పీఏవీ డైరెక్టర్ ఎస్.రమేష్ ఎంవో యూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం మూడేళ్లు అమలులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఏపీహెచ్డీసీ, ఎస్పీఏవీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెన్నై మ్యూజియంలోని అమరావతి బౌద్ధ శిల్ప సంపదను ఎపికి బదలీచేయండి

### - అఖిల భారత పంచాయతీ పరిషత్తు జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** చెన్నై ఎగ్మూర్ మ్యూజియంలోని అమరావతి బౌద్ధ శిల్ప సంపదను రాజధాని అమరావతికి బదిలీ చేయాలంటూ అఖిల భారత పంచాయతీ పరిషత్తు జాతీయ ఉపాధ్యక్షుడు, అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కోరారు. ఈ మేరకు విజ్ఞప్తి లేఖను ఈమెయిల్ ద్వారా తమిళనాడు సీఎంకు పంపారు. 1797లో బ్రిటిషు ప్రభుత్వ పురావస్తుశాఖ గుంటూరు జిల్లాలోని అమరావతి, దాని సమీప ప్రాంతాల నుంచి 400కు పైగా పురాతన చిహ్నాలు, రాజవంశాలకు చెందిన శిల్పాలను వెలికి తీసింది. వాటిని ఎగ్మూర్ మ్యూజియంలో భద్రపరిచింది. ఇప్పుడు అమరావతిలో సాంస్కృతిక వారసత్వాన్ని పునరుద్ధరించడానికి, పురాతన ప్రాంతీయ సంస్కృతిని భావితరాలకు అందించడానికి కృషి జరుగుతోంది. ఆ పురాతన సంపదను అమరావతికి బదిలీ చేయడానికి అనుమతించాలి అని ఆ లేఖలో కోరారు.

# వల్లభనేని వంశీ కస్టడీ హెల్త్ పిటిషన్లపై తీర్పు వాయిదా

**విజయవాడ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వల్లభనేని వంశీ కస్టడీ హెల్త్ పిటిషన్లపై తీర్పును విజయవాడ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు వాయిదా వేసింది, సోమవారం తీర్పు వెలువరించనున్న ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు. వంశీ బెయిల్ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ వాయిదా పడింది. ఈ కేసుల్లో కౌంటర్ దాఖలు చేసేందుకు పోలీసులు గడువు కోరడంతో విచారణ మంగళవారానికి వాయిదా వేసిన ఎస్సీ,ఎస్టీ కోర్టు. గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం కేసులో ఒక వ్యక్తిని వంశీ కిడ్నాప్ చేసిన బ్లాక్‌మెయిల్ చేసా రన్నది ఆరోపణ. ఈ కేసులో ఆయనపై ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసారు. మరి కొన్ని సెక్షన్లు ఆపాదించారు. ఈ కేసులో అరెస్టయి విజయవాడ సబ్‌జైల్‌లో వంశీ ఉన్నారు. తన అనారోగ్య కారణంగా జైలులో మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోర్టులో ఫిర్యాదు చేసారు. వంశీని 10 రోజుల కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.

# మాజీ సిఎం వైఎస్ జగన్‌కు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలి

### - ప్రధానికి వైఎస్సార్సీ లోక్ సభ పక్ష నేత మిథున్ రెడ్డి లేఖ

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు వైయస్సార్సీపీ లోక్ సభ పక్ష నేత మిథున్ రెడ్డి లేఖ రాసారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని లేఖల్లో విజ్ఞప్తిచేసారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్ పర్యటనలు సందర్భంలో ఎటువంటి భద్రత కల్పించడం లేదన్నారు. జగన్ పర్యటనలో తీవ్రమైన భద్రత వైఫల్యం తలెత్తింది. జెడ్ ప్లస్ సెక్యూరిటీ కేటగిరి లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్కు వెంటనే కేంద్ర బలగాలతో రక్షణ కల్పించండి, ఇటీవల వైఎస్ జగన్ నివాసం వద్ద కొన్ని ఘటనలు జరిగాయి .ఇవి భారీ ఎత్తున పన్నిన కుట్రలో భాగంగా జరుగుతున్న ఘటనలు.

వైఎస్ జగన్ ప్రాణాలకు ముప్పు తెచ్చే విధంగా భద్రత వైఫల్యం కనిపిస్తోంది కూటమి ప్రభుత్వం విధానాల వల్ల మాజీ ముఖ్యమంత్రి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు. ప్రజాస్వామ్య విధానాలకు తూట్లు పొడిచేలా ప్రమాదకర ధోరణికి తెరలేపుతోందన్నారు. ప్రభుత్వం ఉద్దేశం పూర్వకంగా జగన్ విషయంలో సున్నిత పరిస్థితులను సృష్టించడం ద్వారా ఆయనకు ఇబ్బంది కలిగించాలని చూస్తోందని మిధున్‌రెడ్డి తన లేఖలో స్పష్టంచేసారు. జగన్‌కు భద్రతను పెంచాలని కోరారు.

# రైళ్లలో నేరాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం

### - క్రైమ్ సమీక్షా సమావేశంలో రైల్వే ఐజీ మోహన్‌రావు



సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే ఐజీ మోహన్‌రావు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 21,ప్రభాతవార** రైళ్లలో ప్రయాణికుల రక్షణ, భద్రతాలకై ప్రతిఒక్కరు సమన్వయంతో కలిసి పనిచేయాలని రైల్వే ఐజీ మోహన్‌రావు అన్నారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో నిర్వహించిన రైల్వే అంతర్ రాష్ట్ర జీఆర్‌పి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన రైల్వే ఎస్‌పి రాహుల్ మీనా, డిఎస్‌ఆర్‌పి హర్షిత, మురళీధర్‌లతో కలిసి డివిజన్ పరిధిలో క్రైం రికార్డ్స్ బ్యూరో నివేదికను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో పెరిగే రైళ్లు, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్‌పిఎఫ్, డివిజన్ పరిధిలోని కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలోని జీఆర్‌పి పోలీసు అధికారులతో ఆయా రాష్ట్రాలలో జరిగే నేరాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా రాష్ట్రాల జీఆర్‌పి, రైల్వే రక్షక దళంతో కలిసి నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్లు అజయ్‌కుమార్, రామాంజనేయులు, అశోక్ కుమార్, శ్రీనాథ్ రెడ్డి, మౌలా, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, రైల్వే ఎస్‌పి కార్యాలయ సిబ్బంది అధిక సంఖ్యలో జీఆర్‌పి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మినుము సాగుపై దృష్టి పెట్టాలి

### వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మినుము సాగు, ఉత్పత్తి పెంపుపై ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పనిచేయాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు సూచించారు. ఏడు జిల్లాలకు సంబంధించి గురువారం విజయవాడలో జరిగిన జాతీయ ఆహార పోషక భద్రత మిషన్ సదస్సులో మాట్లాడారు. అధిక దిగుబడినిచ్చే వంగడాల రూపకల్పనకు ప్రాధాన్యమివ్వాలన్నారు.

# యువ శాస్త్రవేత్తల కోసం యువికా 2025కు ఆహ్వానం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో యువ శాస్త్రవేత్తలను తీర్చిదిద్దేందుకు ఈ ఏడాది కూడా యువికా కార్యక్రమం ప్రారంభిస్తోంది. యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం యువికా 2025 కోసం ఉత్సాహవంతులైన యువతీ యువకులను ఇస్రో దరఖాస్తులు చేసుకోవాలని ఆహ్వానించింది. ఈ నెల 24 నుంచి మార్చి 23 దాకా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇస్రో ప్రకటించింది. ఈ కార్యక్రమంలో అంతరిక్ష విజ్ఞానంపై యువతీ యువకులకు శిక్షణ ఇస్తారు. రెండురోజులు పాటు రెసిడెన్షియల్ ప్రోగ్రాం కూడా ఉంటుంది. దేశంలోని కొన్ని ఇస్రో ప్రధాన కార్యాలయాల్లో కూడా ఎంపిక చేయబడిన విద్యార్థుల పర్యటన ఉంటుంది. రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన ఆన్‌లైన్ వివరాలు కూడా ఇస్రో పేర్కొంది. గతంలో కూడా యువికా కార్యక్రమం కింద అనేకమంది ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులు వెలుగులోకి వచ్చారు. ఈసారి ఈ అవకాశాన్ని ముఖ్యంగా స్టుడెంట్లు సద్వినియోగం చేసు కోవాలని ఇస్రో శాస్త్రవేత్తలు పిలుపు నిచ్చారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
బెలగాం బ్రాంచ్, ప్రకాశం టౌన్ హాల్, బెలగాం పార్వతీపురం, ఆంధ్రప్రదేశ్ - 535501. ఫోన్: 8591200401.
E-mail: ubin0800406@unionbankofindia.bank

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8 (1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 అఫ్ 2002) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: 1. మెస్సర్స్ శ్రీ అరుణ మోదరన్ రైస్ మిల్, ప్రొప్రయిటర్ : శ్రీమతి బలగ ఉషారాణి, యూనిట్ చిరునామా:** అడ్డాపుసీల గ్రామం, పార్వతీపురం మండలం, పార్వతీపురం మణ్యం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 532457. **2. ప్రొప్రయిటర్ : శ్రీమతి బలగ ఉషారాణి,** భర్త : బలగ పాపి నాయుడు. 110-ఎఫ్, సెక్టార్-4. ఉక్కు నగరం, పెద గంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530032 మరియు **3. శ్రీ బలగ పాపి నాయుడు,** తండ్రి : బలగ రామి నాయుడు, 110-ఎఫ్, సెక్టార్-4, ఉక్కు నగరం, పెద గంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530032. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.25,81,799/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెలగాం బ్రాంచ్** అధీకృత అధికారి గారిచే **తేది.25-10-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.21-02-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఋణగ్రహీత చెల్లించవలసిన బకాయి **తేది.19.10.2024** నాటికి **రూ.25,81,799/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుందునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**ప్రైమరీ సెక్యూరిటీ :** హైపోథికేషన్‌లో ఉన్న మెషినరీ, పూర్తిగా చెల్లించిన స్టాక్స్, పూర్తయిన గూడ్స్ మరియు బుక్ డెట్స్, సంస్థ యొక్క ఛార్జ్ చేయదగిన ఆస్తులు మరియు ఇతర చోట్ల ప్రస్తుత మరియు భవిష్యత్తు & బ్యాంక్ ఫైనాన్స్ నుండి కొనుగోలు చేసిన ఆస్తులు.

**కొల్లేటరల్ సెక్యూరిటీ :** పార్వతీపురం మణ్యం జిల్లా, పార్వతీపురం మండలం, అడ్డాపుసీల పంచాయితీ/రెవెన్యూ గ్రామం వద్ద ఎస్.సి. నెం.163, సర్వే నెం.44-6 లోని 2103 చ॥గ॥ల విస్తీర్ణం గల ప్రస్తుతమున్న భూమి మరియు రైస్ మిల్ భవనం యావత్తు ఆస్తి మెస్సర్స్ అరుణ మోడరన్ రైస్‌మిల్, ప్రొప్రయిటర్ : బలగ ఉషారాణి గారి పేరున కలదు. **కొలతలు :** 2103 చ॥గ॥ల (1766.52 చ॥మీ॥లు) స్థలం మరియు దీనిలో 5885.4 చ॥అ॥ల (529.68 చ॥మీ॥లు) రైస్‌మిల్ యొక్క ఎసిసి షీట్ భవనం మరియు 1200 చ॥అ॥ల (108.00 చ॥మీ॥లు) ఎసిసి షీట్ రూమ్స్. **హద్దులు: తూర్పు :** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** గుంటిరెడ్డి సుగునమ్మ గారి మెట్ట భూమి, **పడమర :** శ్రీ రాఘవేంద్ర మినరల్ వాటర్ ప్లాంట్ మరియు వి. దుర్గా నాగేశ్వరరావు గారికి చెందిన ఖాళీ స్థలం, **ఉత్తరం :** వి. దుర్గా నాగేశ్వరరావు గారికి చెందిన ఖాళీ స్థలం.

తేది : 21-02-2025
స్థలం : పార్వతీపురం

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# జోన్ల వారీగా మధ్యాహ్న భోజనం కొత్త మెనూ అమలు

**విజయవాడ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కొత్త మెనూను ప్రయోగాత్మకంగా అమలు చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పథకం అమలు కోసంనాలుగు జోన్ల వారీగా దీన్ని రూపొందించారు. ఆయా ప్రాంతాల్లోని స్థానిక వంటలు విద్యార్థుల అభిరుచులు, పోషకాలను పరిగణనలోకి తీసుకొని కొత్త మెనూను విద్యాశాఖ రూపొందించింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజనం మెనూ మార్చేందుకు వంట ఏజెన్సీలతో రాష్ట్ర స్థాయి కార్యాశాల నిర్వహించింది. విద్యార్థులు ఆసక్తిగా తినేలా, పోషకాలు ఉన్న మెనూ ఎంపిక చేసింది. దీన్ని ఈ విద్యా సంవత్సరం ముగింపు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని విద్యాశాఖ సూచించింది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలు జోన్ 1 లో ఉండగా కాకినాడు తూర్పుగోదావరి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు పశ్చిమగోదావరి కృష్ణా , ఎన్టీఆర్ జిల్లాలు జోన్ 2 గా పేర్కొంది. గుంటూరు పల్నాడు బాపట్ల ప్రకాశం, నెల్లూరు జోన్ 3 లో ఉండగా రాయలసీమలోని జిల్లాలు నాలుగో జోన్‌లో ఉన్నాయి.

# మెరుగైన ప్రభుత్వ వైద్యసేవలు,పటిష్టమైన పాలనకు 30సూత్రాల అజెండా

### - సిఎం ఆలోచనల మేరకు రూపొందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



**సచివాలయం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యసేవలు, వైద్య, ఆరోగ్య శాఖ పర్యవేక్షణ, పరిపాలనను పటిష్టం చేసే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ 30అంశాలతో కూడిన ఏజెండాను రూపొందించారు. ఆయా అంశాలపై నిర్ధిష్ట కాలపరిమితుల మేరకు నిరంతరం ప్రయాస, పనితీరు, ఫలితాల సమీక్షలుజరపాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును మంత్రి ఆదేశించారు. గత ఏడాది జూన్‌లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఆరోగ్యశాఖకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన వివిధ సమీక్షా సమావేశాల్లో ఇచ్చిన ఆదేశాలు, ఆలోచనలు, వైద్యసేవలు, మంత్రిత్వ శాఖ పనితీరుపై మంత్రి సత్యకుమార్ యాదవ్‌చేసిన సమీక్షల్లో వెల్లడైన అంశాల ఆధారంగా మంత్రి ఈ ఎజెండాను రూపొందించారు. ఆరోగ్యరంగానికి సంబంధించి స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ పత్రంలోని లక్ష్యాల్ని, మార్గాల్ని ప్రజలకు తెలిపి లక్ష్య సాధన ప్రయత్నంలో సంబంధిత అందర్నీ భాగస్వాములను చేయడం. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు త్వరిత గతిన నిర్ణయాల్ని తీసుకునేందుకు అవసరమైన వికేంద్రీకరణ వైద్యసేవల్లో కృత్రియ మేధ పూర్తి వినియోగ అవకాశాల్ని గుర్తించి ఆ మేరకు చర్యల్ని చేపట్టడం డిజిటల వైద్యసేవల్ని విస్తృతం చేయడం. వైద్యులు, ఇతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వ సాయాన్ని రాబట్టడం. వివిధ విభాగాధిపతులు, వైద్యులు, అధికారుల పనితీరును నిష్పక్షపాతంగా ఫలితాల ప్రాతిపదికన మదింపుచేయడం వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం కోసం పటిష్టచర్యలు, పర్యవేక్షణ అవినీతిని అరికట్టడానికి పటిష్ట చర్యలు, విభాగాధిపతులు, వివిధ పథకాల నోడల్ అధికారులు పథకాల అమలు, పనితీరుపై నెలవారీ నివేదికల్ని అందించడం వాటిని సమీక్షించడం. ప్రజల్లో సరైన శుభ్రత, ఆరోగ్యపు అలవాట్లను పెంచడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం. రాష్ట్రం, దేశ విదేశాల్లో ఆరోగ్య సేవలు తీరును మదింపు చేసి సేవల నాణ్యత, తీరు పెంచడానికి మంత్రిత్వ శాఖకు సలహాలిచ్చేందుకు వైద్య, ఆరోగ్య రంగ నిష్ణాతులతో సలహా/సంప్రదింపుల కమిటీ ఏర్పాటు. ఆగష్టు నెలలో విడుదల చేసిన 30సూత్రాల ప్రణాళిక మేరకు ప్రభుత్వాసుపత్రుల్లో ప్రగతిని నిరంతరం సమీక్షించడం అన్ని (175) అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్పెషాలిటి ఆస్పత్రుల ఏర్పాటు, హైబ్రిడ్ విధానంలో రూ.25లక్షల బీమాను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా త్వరలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.


**ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా**
(షెడ్యూల్-'A' మినీ రత్న కేటగిరీ-1 పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్)
రాజీవ్ గాంధీ భవన్, సఫదర్‌జంగ్ ఎయిర్‌పోర్ట్, న్యూ ఢిల్లీ-110003

MAKE IN INDIA

**ప్రకటన నం. 01/2025/CHQ క్రింద ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో వివిధ డిసిప్లిన్స్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్‌ల నియామకం**

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ క్రింది ఉద్యోగాల కొరకు AAI వెబ్‌సైట్ www.aai.aero ద్వారా అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దాఖలు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

**(ఏ ఇతర పద్ధతి ద్వారా ఏ దరఖాస్తూ అంగీకరించబడదు)**

| ఉద్యోగం కోడ్ | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య మరియు రిజర్వేషన్ | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మొత్తం | UR | EWS | OBC (NCL) | SC | ST | (ఖాళీలు కలిసి ఉన్నవి) PwBD | | | |
| | | | | | | | | (A) | (B) | (C) | (D & E) |
| 01 | జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఫైర్ సర్వీస్‌లు) | 13 | 05 | 01 | 04 | 02 | 01 | 00 | 00 | 00 | 00 |
| 02 | జూనియర్ ఎగ్జిక్యూటివ్ (మానవ వనరులు) | 66 | 30 | 06 | 17 | 09 | 04 | 01 | 00 | 00 | 01 |
| 03 | జూనియర్ ఎగ్జిక్యూటివ్ (అధికార భాష) | 04 | 04 | 00 | 00 | 00 | 00 | 01 | 00 | 00 | 00 |

**ఖాళీల యొక్క సంఖ్య తాత్కాలికం. AAI యొక్క ఏకైక నిర్ణయాధికారం వద్ద పెరగవచ్చు లేదా తగ్గవచ్చు**

ఉపయోగించిన సంకేతాలు:

UR=రిజర్వ్‌డు కానివి, EWS=ఆర్థికంగా బలహీన వర్గం, OBC (NCL)=ఇతర వెనుకబడిన తరగతులు. (నాన్-క్రీమీ లేయర్) SC=షెడ్యూల్డ్ తరగతి, ST=షెడ్యూల్డ్ ట్రైబ్, PwBD= ప్రామాణిక వైకల్య బాధిత వ్యక్తులు, PwBD కేటగిరీ (A), (B), (C), (D), & (E) : సవివర ప్రకటనలో ఉద్యోగ కోడ్‌కు ప్రామాణిక వైకల్యాల యొక్క అనువైన కేటగిరీలు దయచేసి రిఫర్ చేయండి.

| ఈవెంట్ | తేది |
|---|---|
| ఆన్-లైన్ దరఖాస్తులకు తెరచు తేది | 17.02.2025 |
| ఆన్-లైన్ దరఖాస్తులకు ముగింపు | 18.03.2025 |
| కంప్యూటర్ ఆధారిత టెస్ట్ యొక్క ఉజ్జాయింపు తేది | AAI వెబ్‌సైట్ www.aai.aero పై ప్రకటించబడతాయి |

**వివరాలకు, AAI యొక్క వెబ్‌సైట్ www.aai.aero కేరీర్స్ సెక్షన్ క్రింద మరియు ఎంప్లాయిమెంట్ న్యూస్ / రోజ్‌గార్ సమాచార్ దయచేసి సంప్రదించండి.**

N-04/2024-25 CBC 03111/12/0004/2425 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (HR)

వార్త

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.

-జార్జి ఎలియట్

# వణకుతున్న ఊళ్లు!

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడు ఎడతెగక పారు ఏరు...' చోటును ఎంపిక చేసుకొని ఉండమన్నారు సుమతీశతకకారుడు. వేసవికాలం వస్తున్నదంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణమైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనరాహిత్యం, ముందుచూపు లేకపోవడం, ప్రకృతి సహాయనిరాకరణ తోడుకావడంతో తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది ప్రజలు గుక్కెడు మంచినీటికి పడరాని పాట్లుపడక తప్పడం లేదు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. దాదాపు ముప్పై ఆరు రకాల రోగాలు కేవలం జలకాలుష్యం వల్లనే వస్తున్నట్లు వైద్యనిపుణులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్టాల్లోనే కాదు మంచినీటి సమస్య దేశవ్యాప్తంగానే తీవ్రంగా ఉన్నట్లు చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అది సాధించాం, ఇది సాధించామని గొప్పలు చెప్పుకుంటున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీసం అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లో ఉన్నాం. అలాని మంచినీటి కోసం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని చెప్పడం లేదు. గత ఏడున్నర దశాబ్దాల్లో కేవలం మంచినీటి కోసమే లక్షలాది కోట్లు వెచ్చించారు, వెచ్చిస్తూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు పనిచేస్తూనే ఉన్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధులు ఏమేరకు కిందిస్థాయికి వెళ్లి ప్రజల అవసరాలు తీరుస్తున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అన్నింటిలో మంచినీటి సమస్య తీవ్రంగానే ఉంటుంది. బోరుబావులపై ఆధారపడాల్సిన పరిస్థితులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. యేటా తెలుగు రాష్ట్రాల్లోనే పరిశీలించినా వేలాది బోరుబావులు కొత్తగా పుట్టుకొస్తున్నాయి. భూగర్భజలాల వినియోగం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. అదే స్థాయిలో నీటి వృధాకూడా పెరుగుతున్నది. ప్రధానంగా వ్యవసాయరంగంలో ఉచిత విద్యుత్ కూడా ఈ నీటి వృధాను పెంచుతున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలోని అనేక రాష్ట్రాల నీటి మట్టాలు పడిపోతున్నాయి. తెలంగాణలో ఇంకా ఎండాకాలం మొదలుకాకుండానే నీటి మట్టాలు భారీగా తగ్గడం ఆందోళన కలిగిస్తున్నది. డిసెంబరులో 6.7 మీటర్లు లోతుగా ఉన్న రాష్ట్ర భూగర్భ సగటు జలమట్టం జనవరిలో 7.46 లోతుకు తగ్గిపోయింది. ఈ స్థాయిలో ఇప్పుడే భూగర్భజలాలు అడుగంటితే ఏప్రిల్, మే నాటికి పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులతోపాటు సామాన్య ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా ఈసారి భూగర్భజలాల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో పంటల దిగుబడిపై ఆ ప్రభావం పడుతుందనివ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్‌లో యేటా దాదాపు 250 ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నారు. దీనిపై ఏవో నామమాత్రపు నిబంధనలున్నా పట్టించుకోకపోవడంతో వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. వాస్తవంగా దేశంలో ఆరువేల ఐదువందల డెబ్భైరెండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా వాటిలో మూడోవంతు బ్లాకులు అవసరానికి మించి భూగర్భజలాలు వాడుతున్నారు. బోరుబావుల సంఖ్య యాభైయేళ్లలో 120 రెట్లకుపైగా పెరిగి దాదాపు మూడున్నర కోట్లకు పైగా బోరుబావులు చేరుకున్నాయి. దీంతో సన్నకారు, చిన్నకారు, మధ్యతరగతి రైతులు కొంతమేరకు లాభపడిన మాట వాస్తవమే అయినా నానాటికీ బోరుబావుల మీద ఆధారపడే పరిస్థితి పెరిగితే ఇది అనేక అనర్థాలకు దారితీస్తుంది. దేశంలో భూగర్భజలాల వినియోగం మూడింతలు పెరగడం, నీటి నియమాలు నీరుగారిపోతున్నాయనేందుకు సజీవ సాక్ష్యాలుగా పేర్కొనవచ్చు. పంజాబ్‌లో డెబ్బైఐదు శాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, కర్ణాటక, తమిళనాడులో నలభై శాతం అధికంగా భూగర్భజలాలు వాడుకుంటున్నట్లు సమాచారం. దేశ రాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో యేటా యాభైనాలుగు లక్షలకోట్ల లీటర్లకుపైగా భూగర్భ జలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవి కావని కేంద్రం ఏనాడో ప్రకటించింది. పాతాళంలోకి దిగ జారిపోతున్న జలాలను పైకి తోడడానికి అటు విద్యుత్ కానీ, ఇటు డీజిల్ కానీ వినియోగం పెరిగిపోతుంది. మంచి నీటికొరతను ఆసరాగా చేసుకొని కొందరు దళారులు మంచినీటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా నీటి వ్యాపారం వేల కోట్లల్లోకి చేరుకున్నది. వేసవి వస్తున్నదంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాలు ముఖ్యంగా నగరాలు, పట్టణాలు, గ్రామాలే కాదు శివారు పల్లెలకు కూడా నీటివ్యాపారం విస్తరించింది. ఏ కోణంలో చూసినా మంచినీటి పరిస్థితి రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. భూగర్భజలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. మరొక పక్క కోట్లాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీటిని దేశంలో వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి సముద్రం పాలవుతున్నది. ప్రజల్లో అవగాహన లోపించడం ఫలితంగానే భూగర్భజలాల సమస్య రానురాను తీవ్ర రూపం దాలుస్తున్నది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాజకీయాలకు అతీతంగా నేతలు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాలి.

క్షమించడం, క్షమాపణ పొందడం ఒకే నాణేనికి రెండువైపులు. వాటి మధ్య సమన్వయం సాధించడమే ముఖ్యమైన కర్తవ్యం.



ఇ. గిబ్బన్

నీ తోటి మనుషులతో నీవే ఎక్కువ తెలివైనవాడిగా, ఎక్కువ చదువుకున్న వాడిగా ఎప్పుడూ వ్యవహరించకు.



విలియం రోజర్

# ప్రజావాక్కు



### ఉరుము ఉరిమి ఉక్రెయిన్ మీద పడింది

అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ రాకతో ప్రపంచ దేశాల భౌగోళిక రాజకీయ సంబంధాలు పెద్ద కుదుపుకి లోనవుతున్నాయి. ఒక్కోచోట పిడుగులు, ఒక్కోచోట కుంభవృష్టి. అమెరికాతన ప్రయోజనాల్ని సాధించుకోడానికి ఏ దిశగా, ఎంత వేగంగా ప్రయత్నిస్తుందో చెప్పడం కష్టమోతుంది. తాజాగా ఆ దేశం వ్యూహం రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనుంది. అదీ తను ఇందాకా పక్షంవహించిన ఉక్రెయిన్ ఆశలకు విరుద్ధంగా. రష్యా, ఉక్రెయిన్ నడుమ యుద్ధం మూడేళ్లుగా కొనసాగుతోంది. బలమైన రష్యాతో, బలహీనమైన ఉక్రెయిన్ తలపడడానికిముఖ్యకారణం తన వెనుకబలంగా నిలిచిన అమెరికా, యూరోప్ దన్ను చూసుకునే. వారి నుండి అందుతున్న ఆర్థిక, సైనిక, ఆయుధ సాయంతోనే.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### వైద్య సౌకర్యం కల్పించాలి

ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలి. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలలో ఇటీవలకాలంలో 9210 నూతనంగా డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్, పిజిటి, టీజీటీ, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్స్ వివిధ సొసైటీలలో జాయిన్ కావడం జరిగింది. రాష్ట్రంలో మొత్తం 20 వేలమంది గురుకుల సిబ్బందికి ఈఎస్ఐ వైద్య సదుపాయం కల్పించాలి. గురుకులాలలో నిత్యం విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తూ వివిధ అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి ఈఎస్ఐ ఆరోగ్య కార్డు ఇచ్చి ఉద్యోగితోపాటుగా వారి కుటుంబ సభ్యులకు వారి తల్లిదండ్రులకు ఉచిత ఈఎస్ఐ వైద్య సదుపాయం కల్పించాలి.

-రాపాక రవీందం, జనగాం

### లోక్‌అదాలత్ నిర్వహణ

ప్రతి జిల్లాలో న్యాయసేవల సాధికార సంస్థ నిర్ణీత కాలంలో లోక్ అదాలత్ నిర్వహణ జరుగుతోంది. చట్టం అనుమతించే రాజీమార్గం ఉన్న కేసుకు సత్వర న్యాయం లభిస్తుంది. ఎందరో పేద కుటుంబాలువారికి జరిగిన అన్యాయాలకు ఆర్థిక స్తోమత లేనప్పుడు మొదట పత్రాలతో సంబంధిత అధికారులు లేదా పర్యవేక్షకులను సంప్రదిస్తే దానివిధానం తెలియజేస్తారు. దీనివల్లపరిష్కారం ఏ ఖర్చు లేకుండా పొందవచ్చు. వస్తుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### జరిగిన నష్టం రాబట్టాలి!

ఎపి ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి ఆ సంస్థలో పని చేస్తున్న ముగ్గురు ఉన్నతాధికారులపనితీరు పూర్తిగా లోపభూయిష్టంగా, బాధ్యతారహితంగా ఉండటంతో తొలగించాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయం. తొలగించడమే కాకుండా, వారి బాధ్యతారాహిత్యం వలన సంస్థకు జరిగిన నష్టం వారి నుంచి రాబట్టాలి. ఒక్కఫైబర్ నెట్‌మాత్రమే కాదు, ప్రతి శాఖలో, ప్రభుత్వ సంస్థల్లో అన్ని స్థాయిల్లో ఇదే పరిస్థితి నెలకొంది. పాలకులు ప్రజలకు జవాబుదారీ. మంత్రులు, వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు పని చేయని అధికారులను గుర్తించితక్షణమే తొలగించాలి. అవినీతికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### పెరిగిన టారిఫ్

డోనాల్డ్ ట్రంప్ మహాశయుడు అమెరికా అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికయిన తరువాత అనేక పరిశోధనలు చేస్తున్నారు. మన టారిఫ్ తో సమానంగా వారి టారిఫ్‌ను పెంచడం ఈ విషయాన్ని ఖరాఖండిగా మన ప్రధాని మోడి గారితోనే నిష్కర్మగా నిర్మోహమాటంగా చెప్పానని ట్రంప్ చెప్పారు. భారత దేశానికి డబ్బుఅవసరం ఏ మాత్రంలేదని చెప్పారు. ఎందుకంటే భారత్ ధనిక దేశమట. పన్నుల రూపేణా అధికంగా సంపాదిస్తోందట. ధనిక దేశమే అయితే కోటిలక్షల కోట్లు అప్పు చేయడమెందుకో. కొంతమంది ఐ.పి.ఎస్. 95 స్కీములో రిటైరయిన వారు రెండు దశాబ్దాల పైగా తమకొచ్చే వెయ్యిరూపాయల ఫించన్ను పెంచమని మొత్తుకుంటుంటే తమ ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని బీద అరుపులు అరుస్తోంది. కోట్లాది మంది భారతీయులు ఇంకా దారిద్రరేఖ దిగువున నివసిస్తున్నారు. మరి భారత్ ధనిక దేశం ఏలా అయిందో ట్రంప్ విడమరచి చెప్పాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### మాతృభాషలోనే విద్యాబోధన

విద్యాహక్కు చట్టం 2005 ప్రకారం మాతృభాషలోనే విద్యాబోధన చేయాలి. ప్రతి తరగతికి ఒక గదిఉండాలి. అన్ని పాఠశాలలకు ర్యాంకింగ్స్ ఇవ్వాలి. ఉపాధ్యాయులను బోధనే తర కార్యక్రమాలకు ఉపయోగించకూడదు. అన్నిపాఠశాలల్లో మౌలిక వసతులుకలిపించాలి. పాఠశాలల ముందు స్కూల్ జోన్ బోర్డు ఉండాలి. మాతృభాషలో విద్యాబోధన ద్వారా విద్యార్థులు పాఠాలు త్వరగా నేర్చుకోవడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'సహకారా'నికి తూట్లు పొడవొద్దు

**దేశంలో యాభైరెండు శాతంపైగా రైతులు అప్పుల ఊబిలో మగ్గిపోతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సహకారవ్యవస్థ దిగజారే కొద్దీ ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు ఏదో ఒక రూపేణ ఈవ్యవస్థలోకి ప్రవేశించక తప్పదు. ఇప్పటికే ప్రైవేట్‌వడ్డీ వ్యాపారులు ఫైనాన్స్, మైక్రోఫైనాన్స్ పేర్లతో గ్రామగ్రామానికి విస్తరించారు. ఇష్టానుసారంగా వడ్డీలు వసూలుచేస్తున్నారు. రానురాను మరింత పెరిగేపరిస్థితులు కన్పిస్తున్నాయి. ఏదిఏమైనా ఎంతో పవిత్ర ఆశయంతో పెద్దలు ప్రవేశపెట్టిన ఈ సహకార రంగానికి తూట్లు పొడవడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

'అప్పిచ్చువాడు వైద్యుడు, ఎప్పుడు ఎడతెగక పారు ఏరును ద్విజుడున్, చొప్పడిన ఊరనుండుము, చొప్పడ కున్నట్టిఊరు చొరకుము సుమతీ' అంటూ కొత్త ప్రదేశాల్లో స్థిరపడాలనుకునేవారికి సుమతీ శతకకారుడు కొన్నిసూచనలు ఇచ్చారు. అందులోనూ మొట్టమొదటిది అన్నిం టికంటే ముఖ్యమైనది అప్పు. ఆ అప్పుకు ఎంతటి ప్రాధా న్యత ఇచ్చారో ఆనాటి పెద్దలు. ఆరోగ్యం, నీరుకంటే అప్పిచ్చు వారికే అగ్రతాంబూలం ఇచ్చారు. ఇది కొత్తగా వచ్చిందికాదు, కొత్తగా చెప్పేది కాదు. ఎంతో అనుభవంతో కాచివడబోసి వెల్లడించిన సుమతీశతకం ఇది. పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదోఒక రూపంలో కొనసాగుతూనే ఉంది. రాజుల కాలం కానీ, ఆ తర్వాత కానీ ఆ గ్రామాల అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. ఆనాడు లాభాపేక్ష ఉండేది కాదు. రైతులకు అప్పులు ఇచ్చేవారి మధ్య అవినాభావ సంబంధాలు ఉండేవి. ఎంతో మానవతా విలువలు ఉండేవి. ఒకరినొకరు ఆదుకోవాలనే తపన, ఆరాటం ఉండేది. కానీ దిగజారిపోతున్న మానవ విలువలతో పాటు ఆ వ్యవస్థ కూడా లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధవడ్డీలు అంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసేవిధానం కూడా చోటు చేసుకుంది. ఈ నాగులు, అపరాధ వడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీని నుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించిందని చెప్పొచ్చు. ఈ దోపిడీని వ్యతిరేకించిన వారిలో కొందరు యువకులు ఆనాటి బ్రిటిష్ పాలకులు కూడా ఎదురొడ్డి నిలిచారు. పోరాట బాటపట్టారు. ఒక దశలో బ్రిటిష్ ప్రభుత్వానికి ఇదొక సమస్యగా రూపాంతరం చెందింది. అప్పుల భారం భరించలేక, వ్యవసాయానికే మంగళం పాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అటు వడ్డీ వ్యాపారులను కట్టడి చేయలేక, ఇటు రైతులను ఆదుకోలేక ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం సతమతమైంది. ఎన్నో కమిటీలు, సుదీర్ఘ అధ్యయనం అనంతరం గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకున్న బ్రిటిష్ పాలకులు 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. 1911 మార్చి17వ తేదీన గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వర రావు, భోగరాజు పట్టాభి సీతారామయ్య లాంటి పెద్దలు కలిసి విజయవాడ కోఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులోనుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాలిక రుణాలు ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా కృష్ణజిల్లా గుడ్ల వల్లేరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నా యి. అందరి రైతులకు కాకపోయినా కొందరికి కొంతమేరకు ఊరట లభించింది. ఈ వ్యవస్థను నీరుకార్చేందుకు కొందరు భూస్వాములు వడ్డీవ్యాపారస్తులు ఎవరి వంతు వారు కృషి చేశారు. అయినా రైతుల విశ్వాసం చూరగొంటూ అంచెలంచెలుగా ఎదిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్ని వడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరి వ్యాపారులకు పెత్తందారులకు ఇది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. వడ్డీ వ్యాపారస్తులకు సంబంధించిన వ్యక్తులు డబ్బులు వసూలు చేయడంలో ఎంత కర్కశంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలుకథలుగా చెప్పుకుంటారు. వారికి వాయిదాల ప్రకారం డబ్బు చెల్లించకపోతే

ఒక్క మాట

డబ్బు కట్టేవరకు ఇంట్లో పొయ్యి వెలిగించకుండా నీళ్లుపోసే వారట. అంటే తమకు డబ్బు చెల్లించకుండా ఆ ఇంట్లో ఎవరూ ఆకలి తీర్చుకునే అవకాశం లేకుండా చేసేవారు. వంటపాత్రలను ఎత్తుకెళ్లేవారు. వ్యవసాయ పశువులను తోలుకుపోయేవారు. ఇంటి ముందు తలుపులు తీసుకువెళ్లడం, వ్యవసాయ పనిముట్లు జప్తు చేసుకువెళ్లడం లాంటివి చేసి సమాజంలో అవమానపరిచేందుకు ఎన్ని మార్గాలు ఉన్నాయో అన్ని అమలు చేసేవారు. మొత్తం మీద ఈ సహకార వ్యవస్థతో గ్రామీణరంగంలో ఆ బాధలు తప్పిపోయాయని రైతులు ఆనందించారు. మరొకపక్క రైతుల అవసరాలను బట్టి రుణసహాయం అందిస్తూ వారి ఆదరాభిమానాలు అందుకుంటూ సహకార రంగం శాఖోపశాఖలుగా విస్తరించింది. అంచెలంచెలుగా ఎదిగి కోట్ల రూపాయలు అప్పులిచ్చే స్థాయికి చేరుకున్నది. మరెన్నో సహకార సంఘాలు ఆవిర్భవించి దేశానికి ఆదర్శంగా నిలిచాయి. కరీంనగర్ జిల్లా ముల్కనూరులో ఏర్పాటైన సొసైటీ కార్యకలాపాలను చూసేందుకు మనదేశం నుంచే కాదు బ్రిటన్ లాంటి దేశాల నుంచి కూడా నిపుణులు వచ్చి అధ్యయనం చేసివెళ్లేవారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ ఈ వ్యవస్థలో రాజకీయాలు ప్రవేశించడంతో క్షీణదశ ఆరంభమైందని చెప్పొచ్చు. గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిస్థితి రానురాను దిగజారిపోతున్నది. అప్పులు వసూలు చేయడంలో పాత వడ్డీవ్యాపారులు వ్యవహరించిన తీరు కొన్నిచోట్ల అధికారులు పాల్పడుతుండడంతో రైతుల విశ్వాసాన్ని కోల్పోతున్నారు. గతవారంలో తెలంగాణలో ఓ బక్క రైతు అప్పుకట్టలేదని ఆయన ఇంటి ముందు తలుపులు తీసుకువెళ్లారు. ఆ తలుపులతో ఆయన కట్టాల్సిన లక్షలాది రూపాయలు అప్పులో వందోవంతు కూడా తీరదని తెలుసు. కేవలం ఆ రైతును అవమానపరిచేందుకే ఇలాంటి పాత పద్ధతులను అవలంబిస్తున్నారు. రైతుల పరిస్థితి వేదనాభరితంగా మారుతున్నది. అధికారులు పాల్పడుతున్న ఇలాంటి చర్యల పట్ల తెలంగాణ వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మొన్న బహిరంగంగానే తీవ్ర స్థాయిలో హెచ్చరిం చారు. అయినా కొందరు అధికారుల్లో మార్పురావడం లేదు. పోనీ ఇంత నిర్దాక్షిణ్యంగా రైతుల నుంచి వసూలుచేసి సహ కార వ్యవస్థ పురోభివృద్ధికి ఉపయోగపడుతున్నాయంటే అదీ లేదు. సహకార సంఘాల ఆర్థికపరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. నష్టాలఊబిలో కూరుకుపోతున్నాయి. కొన్ని సహకార సంఘాలు తమ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. సహకార చట్టంలో ఎన్నిసార్లు మార్పులు చేశారో చెప్పలేం. సకాలంలో ఎన్నికలు జరపడం లేదు. వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటున్నారు. ప్రస్తుతం కూడాఅదే పద్ధతి అవలంబిస్తున్నారు. రాజకీయాల అవసరాల కోసం వీరూవారు అనితేడాలేకుండా అందరూ అన్నివిధాలుగా ఈ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు మారినప్పుడు వారి అధీష్టాలమేరకు నిబంధనలు మారుస్తున్నారు. భూమున్న రైతులేకాదు, భూమి లేని వారు కూడా కేవలం పదిరూపాయలు ఫీజు చెల్లించి సభ్యులుగా చేరవచ్చునన్న సవరణ తెచ్చారు. ఆ తర్వాత మళ్లీదాన్ని సవరించారు. ఎన్నికల్లో ఓట్లకోసం ఇష్టానుసారంగా సభ్యత్వాన్ని పెంచారు. 'ఒకరి కోసంఅందరు, అందరి కోసం కొందరు నిలిచి' అన్న సహకారస్ఫూర్తికి ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. సహకారవ్యవస్థ రాజకీయ పునరావాసంగా రూపాంతరం చెందింది. ఆదాయ వ్యయాలు నిమిత్తం లేకుండా అవసరాలకు మించి ఉద్యోగులను నియమించడంతో సహకార సంఘాలకు మోయలేని భారంగా పరిణమించింది. ఇక అవకతవకలకు అంతేలేకుండాపోయింది. రైతులకు తెలియకుండా రైతుల పేరుపై అప్పులు తీసుకొని భోంచేసిన ఉదంతాలు ఎన్నో బయటకు వచ్చాయి. విచారణ పేరుతో ఏళ్లతరబడి కాలంగడుపుతున్నారు. 'కావడి ఎన్ని వంకలు తిరిగినా చివరకు ఇంటికి చేరాల్సిందేనన్నట్లు' ఈ భారమంతా రైతులు మోయాల్సివస్తుందనే వాస్తవాన్ని పాలకులు పట్టించుకోవడంలేదు. దేశంలో వ్యవసాయరంగం కుదేలైపోతుండడానికి కారణాల్లో రైతులకు సకాలంలో అప్పులు దొరక్కపోవడం. దీంతోవారు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. దేశంలో యాభై రెండు శాతం పైగా రైతులు అప్పులఊబిలో మగ్గిపోతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తు న్నాయి. సహకార వ్యవస్థ దిగజారే కొద్దీ ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు ఏదోఒక రూపేణ ఈ వ్యవస్థలోకి ప్రవేశించక తప్పదు. ఇప్పటికే ప్రైవేట్‌వడ్డీ వ్యాపారులు ఫైనాన్స్, మైక్రోఫైనాన్ పేర్లతో గ్రామగ్రామానికి విస్తరించారు. ఇష్టానుసారంగా వడ్డీలువసూలు చేస్తున్నారు. రానురాను మరింత పెరిగేపరిస్థితులు కన్పిస్తున్నాయి. ఏదిఏమైనా ఎంతో పవిత్ర ఆశయంతో పెద్దలు ప్రవేశపెట్టిన ఈ సహకార రంగానికి తూట్లు పొడవడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# న్యాయస్థానాల్లో తీవ్రజాప్యాన్ని అరికట్టాలి!

బి. మధు

ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసిన ఉమ్మడి కుటుంబాల ఆస్తుల విషయంలో అన్నదమ్ముల మధ్య వచ్చే పొరపచ్చలు, ఘర్షణ వాతావరణం, బహిరంగ కొట్లాటలు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ, పరస్పర దాడులు చేసుకుంటూ తమది న్యాయం అంటే తమది న్యాయం అంటూ చివరకు పోలీస్ స్టేషన్‌కు, కోర్టుకువెళ్లడం వంటివి సంభవించడం ఒక సర్వ సాధారణ విషయంగా మారిపోవడం ఈ సమాజానికి సంబంధించి ఏ మాత్రం ఆరోగ్యకరమైన పరిణామం కాదు. ముఖ్యంగా ఈ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎవరికి చెందాల్సిన ఆస్తులు వారికే చెందకుండా అంతా ఆస్తిని తాము ఒక్కరమే అనుభవించాలనే దురాశతో, దుర్బుద్ధితో తమకువచ్చే ఆస్తులు చాలక తన సొంత అన్నదమ్ములు, తోబుట్టువుల ఆస్తులను కూడా దొడ్డిదారిలో కాజేయాలని చూస్తుండటం, హస్తగతం చేసుకోవాలని ప్రయత్నం చేయడం అందుకోసం ఎలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడటానికి కూడా వెనుకంజ వేయకపోవడం వంటి అనైతిక పోకడల మూలాన ఆస్తుల వ్యవహారాలు ముదిరిపాకాన పడిఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటూ, దుమ్మెత్తి పోసుకుంటూఅంతిమంగా న్యాయం కోసం ఏ పోలీస్ స్టేషన్ లేదా న్యాయ వ్యవస్థ గడపనో తొక్కడం వంటి చర్యలు అనేకం. ప్రస్తుతం మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనే మాట పచ్చి యథార్థం. అయితే ఎక్కువ భాగం ఇలాంటి కేసులలో తమ తల్లిదండ్రులను నయనో భయానో లొంగదీసుకొని లేదా వారిని పక్కదోవ పట్టించి మరీ ఉమ్మడి కుటుంబంలోని కొంతమంది నయవంచకుల వంటి అన్నదమ్ములు తమ సొంత అన్న లేదా తమ్ముడి ఆస్తులను చట్టంలోని లొసుగులను ఆధారంగా చేసుకొని ఆస్తులను అప్పనంగా కొట్టేసేందుకు ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నుతుండటం, అందుకోసం నీతి, నియమాలకు సైతం తిలోదకాలు ఇచ్చి డబ్బు వ్యామోహం మెండుగా గల కొంతమంది లాయర్లను ఆసరాగా పెట్టుకొని మరీ అందరికి చెందాల్సిన ఆస్తులు తమకే చెందేలా ఆస్తులను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కూడా ఏ మాత్రం వెనుకంజ వేయడం లేదు. అంటే నేటి సమాజంలో ఎలాంటి అత్యంత దురదృష్టకరమైన, ఆందోళనకరమైన పరిస్థితులు పొడచూపుతున్నాయో మనకు బాగా విశదమవుతున్నది . అందుకోసం మోసపురితమైన, దగాకోరు పంథాలో తల్లిదండ్రుల నుంచి ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాలపై సంతకాలు తీసుకొని తమకు చెందని ఆస్తులను కూడా కొంతమంది రిజిస్ట్రేషన్ ఆఫీసు అధికారులను, అక్కడ పని చేసే సిబ్బందిని మభ్యపెట్టి వారికి కాసుల ఆశ చూపి తమ పేర లిఖించుకొని ఆన్‌లైన్ చేసుకుంటున్నారు. అంటే మన వ్యవస్థ ఎంతగా భ్రష్టు పట్టిందో, ఏస్థాయిలో దిగజారిపోయిందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఏదిఏమైన ఇప్పటికైనా ఉమ్మడి కుటుంబంలోని సభ్యులు తమ ఆస్తుల విషయంలో నిద్రాణావస్థ నుంచి మేల్కొని తమ ఆస్తులు మరొకరి పాలు కాకుండా, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు, ఒకవేళ తమకు అన్యాయం జరిగిన త్వరితగతిన తమ తల్లిదండ్రులను సంప్రదించి జరిగిన దారుణ మోసాన్ని వారికి బట్టబయలు చేసివారిని (ఎంఆర్ఓ) మండల రెవెన్యూ అధికారి, తహశీల్దారు వంటి ఆఫీసర్ల వద్దకు తీసుకెళ్లి తక్షణమే వారు దొడ్డిదారిన రిజిస్ట్రేషన్ చేసిన భూమిని బ్లాక్ చేయించే విషయంపై అవగాహన పెంచుకొని తమ విలువైన ఆస్తులను అత్యంత సురక్షితంగా కాపాడుకోవాలి. కాబట్టి ఉమ్మడి ఆస్తుల పరిరక్షణే ప్రదాన ధ్యేయంగా ప్రతి ఒక్క ఉమ్మడి కుటుంబ సభ్యులు భావించి తదనుగుణంగా తమ గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వర్తించకపోతే మాత్రం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందాన అమూల్యమైన జీవితాలు అధోగతి పాలు కావడం తథ్యం. ●

# చదువుల విప్లవం డిజిటల్ టెక్నాలజీతో సాధ్యం!

డాక్టర్ మోటె చిరంజీవి

కాలం మారుతుంది. కాలానికి అనుకూలంగా విద్యలో కూడా అనేక మార్పులు వస్తున్నాయి. రోజురోజుకు విద్యార్థుల్లో కూడా కాంపెటీషన్ పెరుగుతుంది. దాన్ని అధిగమించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు అధ్యాపకులు. ఇలా పట్టణప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలకు కూడా డిజిటల్ తరగతులతో బోధన చేపట్టి, విద్యార్థుల్లో నైపుణ్యాలను అలవరుస్తున్నారు. కరోనా సమయంలో కూడా ఈ డిజిటల్ తరగతులు కీలకంగా పని చేశాయి. గూగుల్, జూమ్ యాప్ ద్వారా ఇంటిదగ్గర ఉన్నటువంటి పిల్లలకు సైతం పాఠాలు బోధించారు. ఈ విధంగా ఆన్లైన్ క్లాసులకు ఆజ్యం పోయడం జరిగింది. ఇలా పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇంట్లోనే పాటలు వినేటువంటి పరిస్థితి కలిగింది. ప్రైవేటు పాఠశాలలే కాకుండా ప్రభుత్వ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధనలు అందించడానికి పలు రకాలుగా పాఠాలను బోధిస్తున్నారు. అందులో సులభతరంగా విద్యాబోధన చేయడానికి ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాల తరగతి గదుల్లో డిజిటల్ విప్లవం వచ్చింది అనడంలో అతిశయోక్తి లేదు. విద్యార్థులకు సులభతరంగా పాఠ్యాంశాలు బోధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యలోసాంకేతిక పురోగతి కోసం పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఐక్యంగా నిలబడి, అధ్యాపకులు సైతం అండగా ఉన్నప్పుడుమాత్రమే ఇది సాధ్యమవుతుంది. అందుకోసం అధ్యాపకులకు నూతన టెక్నాలజీని కూడా బోధిస్తున్నారు. సాంకేతిక విప్లవం ఇంకా వెనుకబడి ఉన్న అనేక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ప్రధాన సవాళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదిలో ఆధునిక విద్యా సాధనాలను ఉపయోగించడానికి వెనుకాడతారు. అలా వెనకాడకుండా ఉండడానికి , సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడానికి, వారికి సరైన శిక్షణ ఇస్తున్నారు. గతంలో వనరులు, మౌలిక సదుపాయాలు కనెక్టివిటీ లేకపోవడం వల్ల తరగతి గదులకు ఇంత సుసం పన్నమైన సాంకేతికత అందుబాటులో లేకుండా పోయింది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బంది ఏమీ లేదు. భారతదేశం డిజిటల్ మయమైంది. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో మన పట్టణకేంద్రాలు అభివృద్ధి చెందుతున్నందున, మన నగరాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విస్తారమైన విద్యా అంతరాన్ని తగ్గించడంపై మనం దృష్టి పెట్టవలసిన సమయం ఆసన్నమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ నిధులు కేటాయిస్తూ, అందులో చదువుతున్నటువంటి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ తరగతి గదుల పరిచయం ఆశాకిరణంగా ఉద్భవించింది. ఈ వినూత్న సెటప్‌లు మన



దేశంలోని మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులకు సాధికారతను కల్పిస్తాయి. దృశ్య అభ్యాస అనుభవాలు ఇంటరాక్టివ్ వాతావరణాల ద్వారా మెరుగైన అవగాహనను అందిస్తాయి. గ్రామీణవిద్యలో సాంకేతికతను సమగ్రపరిచే మార్గంలో సవాళ్లులేకుండా లేవు. పరిమిత మౌలిక సదుపాయాలు, అనియత విద్యుత్ సరఫరా నుండి డిజిటల్ అక్షరాస్యతకు, అడ్డంకులు అనేకం ఉన్నాయి. అన్నింటిని అధిగమిస్తూ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు ఇలా అన్ని సమకూర్చుతూ మరోపక్క బోధన పద్ధతుల్లోకూడా వినూత్న పద్ధతులు పాటించేలా అనేక విద్యాప్రమాణాలను పాటిస్తూ, గురుకులాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతుంది. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడం జరిగింది. కంప్యూటర్ ల్యాబ్‌తోపాటు, ట్యాబు ద్వారా, బై జ్యూస్ కంటెంట్ విద్యార్థులకు బోధించేందుకు ప్రతి తరగతి గదిలో ఐ ఎఫ్ ప్యానల్, స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారు. ప్రొజెక్టర్ ద్వారా లైవ్ క్లాస్‌లను కూడా అందుబాటులోకి తేవడం జరిగింది. విద్యార్థికి ఏదైనా అర్థం కానప్పుడు అడిగే విధంగా కూడా ఉండి, వారికి వచ్చిన డౌటును క్లారిఫై చేసుకోవడం జరుగుతుంది. ఈవిధంగా పాఠశాల విద్యార్థుల్లో మెరుగైన ర్యాంకులురావడం, కళాశాల విద్యార్థులు నీట్, ఐఐటి వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించడం, డిగ్రీ, పిజి, పిహెచ్‌డి విద్యార్థులు సైతం వారికి తెలియని విషయాలను సైతం తెలుసుకుంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్నారు. ఈ విధంగా కరోనా సమయంలో ఇంట్లోనే ఉండి విద్యను నేర్చుకోవడం జరిగింది. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సైతం ఆన్లైన్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు ఆన్లైన్ పాఠాలు బోధిస్తున్నారు. 20వ శతాబ్దపు 3వ పారిశ్రామిక విప్లవం ఇంటర్నెట్, ఆటోమేషన్ టెక్నాలజీలను తీసుకువచ్చింది. డిజిటల్ టెక్నాలజీల విస్తృత వినియోగం కారణంగా, దీనిని డిజిటల్ విప్లవం అని కూడా పిలుస్తారు. కొత్త డిజిటల్ టెక్నాలజీల సహాయంతో ప్రస్తుత వ్యాపార ప్రక్రియలను మెరుగుపరిచే ప్రక్రియను డిజిటలైజేషన్ అంటారు. 20వ శతాబ్దంలో కంప్యూటర్లు విస్తృతంగా వాడుకలోకి వచ్చిన తర్వాత ఇది ప్రారంభమైంది. ఇంతకుముందు భారత్‌లో ఎంతోమంది విద్యార్థులు పలు రకాల కారణాలతో అర్ధాంతరంగా చదువుకు దూరం అయ్యేవారు. వారికోసం వారు చదువు కొనసాగించడానికి విశ్వవిద్యాలయంలో ఈ డిజిటల్ ఆన్లైన్ తరగతులు ఎంతగానో తోడ్పడుతుంది. ఇవే కాకుండా సీట్లు పొందినటువంటి విద్యార్థులు డిజిటల్‌ద్వారా తమకు నచ్చిన విశ్వవిద్యాలయంలో గాని, విద్యాలయాలలో గాని, సంక్షేమ గురుకులాల్లో సీట్లు పొందుతున్నారు. ఈ విధంగా విద్యార్థులకు ఆన్లైన్‌కోర్సులు విస్తృతంగా అందుబాటులోకి రావడం, ఆన్లైన్ కోర్సులను అందించడానికి కేంద్రం ఆధ్వర్యంలో 2016లో మాసీవ్ ఓపెన్ ఆన్లైన్‌కోర్సెస్ వేదిక ఏర్పాటు చేశారు. రాబోయే రోజులలో అంతర్జాతీయ విద్యా సంస్థలతో డిజిటల్ పాఠాలను అందించినట్లయితే ఎంతగానో ఉపయోగపడుతుంది. ఏది ఏమైనప్పటికీ డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలా ఇంటర్నెట్ సౌకర్యం కలిగి ఉండి, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తున్నటువంటి గురుకులాలు, పాఠశాలలు ఉన్నతప్రమాణాలు పాటించడమే కాకుండా వారిని సమాజంలో ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతున్నారు అధ్యాపకులు. ఈ విధంగా విద్యార్థులు, అధ్యాపకులు, డిజిటల్ వ్యవస్థలను ఉపయోగించి, వాటితో బోధించి, ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శప్రాయులుగా నిలుస్తున్నారు. ●


22-2Pg5.qxd:22-2Pg5.qxd 1/1/02 6:52 AM Page 1



# ఎన్నికల ప్రక్రియలో విదేశీ జోక్యమా?

## డోజ్ వ్యాఖ్యలపై మండిపడుతున్న వివిధ పార్టీలనేతలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** అంతర్జాతీయ అభివృద్ధికి నిధులు అందచేసే యుఎస్ఎయిడ్ భారత్‌లో ఓటర్ టర్నౌట్ పెంచేందుకుగాను 21 మిలియన్ డాలర్ల నిధిని అందించిందని ఎలాన్‌మస్క్ చేసిన వ్యాఖ్యలు ఆపై వీటన్నింటిని రద్దుచేస్తున్నట్లు ప్రకటించిన వైనంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. భారత అంతర్గత వ్యవహారాల్లో అమెరికా మితిమీరిన జోక్యం చేసుకుంటున్నదని దౌత్యవేత్తలు అభిప్రాయపడుతున్నారు. విదేశాంగశాఖ ఈ 21 మిలియన్ డాలర్ల ఇండియా ఫండ్‌పై స్పందించింది. కాంగ్రెస్ బిజెపిలమధ్య మాటలయుద్ధం పెరుగుతుండటంతో ఆయన స్పందించారు. భారత ఎన్నికల ప్రక్రియలో బయటిశక్తుల జోక్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. అయితే అధికార బిజెపి 2012లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం భారత్ కీలక సంస్థల్లోకి చొరబాట్లను సమ్మతించిందని, జాతిప్రయోజనాలను పణంగా పెట్టిందని ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్‌నేతలు కూడా ఘాటుగానే స్పందించారు. యుఎస్ ఎయిడ్ ద్వారా ఒక్క బిజెపి మాత్రమే లబ్దిపొందిందని అన్నారు. డోజ్ సంస్థ చీఫ్ టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని డోజ్




ఆడిట్‌లో అనేక ప్రభుత్వ ఏజెన్సీలకు వృధా నిధుల మంజూరును కోత విధించింది. సుమారు 486 మిలియన్ డాలర్లు ఎన్నికల కూటములు, ఎన్నికల ప్రక్రియను పటిష్టంచేసేందుకు వెచ్చించినట్లు చూపించడంతో వాటిని రద్దు చేసారు. మాల్డోవా లో సమ్మిళిత రాజకీయ ప్రక్రియలో భాగ స్వామ్యం కోసం 22 మిలియన్ డాలర్లు, 21 మిలియన్ డాలర్లు భారత్‌లో ఓటర్ల భాగస్వామ్యం పెంచే చైతన్యకార్యక్రమానికి వినియోగించినట్లు తేల్చింది. బిజెపికి చెందిన అమిత్ మాలవీయతోపాటు నలిన్‌కోహ్లీకూడా అమెరికా ఏజెన్సీ భారత్‌లో ఎన్నికల పనులకని 21 మిలియన్ డాలర్లు ఎందుకు ఇచ్చిందని ప్రశ్నించడంతోపాటు భారత ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడమేనని అన్నారు. అయితే 2010 నుంచి 2012మధ్యకాలంలో పనిచేసిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎస్‌వై ఖురేషి ఈ క్లెయిమ్‌లను ఖండించారు. బిజెపి నేతల వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. అంతర్జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయడం, మరింత పటిష్టంచేయడం వంటి వాటితోపాటు ఐఎఫ్ఆఎస్ వంటి సంస్థలతో ఎంఒయులు జరిగాయని, అవి ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయని వనరులను శక్తివంతం చేయడంకోసం ఈ నిధులు వెచ్చిస్తాయన్నారు. యుఎస్ఎయిడ్ ఇచ్చిన నిధుల్లో ఎక్కువ శాతం రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలోని స్వచ్ఛంద సంస్థలు రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌కే వెళ్లాయని ఆరోపించారు.

డోజ్ సంస్థ బం గ్లాదేశ్‌కు కూడా 29 మిలియన్ డాలర్లు ఇచ్చినట్లు ప్రకటించింది. వీటిని కూడా రద్దుచేస్తామని ప్రక టించారు. తనను గద్దెనుంచి దించేందుకు విదేశీ శక్తుల హస్తం ఎంతో పనిచేసిందని, ఒక ద్వీప్ కల్పం అప్పగించనందుకు అమెరికా తనను గద్దె నుంచి దించే కుట్రలు చేసిందని బంగ్లా మాజీ ప్రధాని హసీనా ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇపుడు డోజ్ సంస్థ ప్రకటించిన నిధుల జాబితా తనను గద్దెదించేందుకు వినియోగించారని ఆమె ఆరోపించారు.



## కేంద్రం ఏ భాషను నిర్బంధం చేయలేదు..

### స్టాలిన్ లేఖపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కేంద్ర ప్రభుత్వం ఏ భాషను బలవంతంగా రుద్దడం లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. విదేశీ భాషపై అతిగా ఆధారపడటం వల్ల విద్యార్థులు భాషాపరమైన మూలాలను తెలుసుకోకుండా పరిమితం చేసినట్లవుతుందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా ఈ పరిస్థితిని సరిచేసే ప్రయత్నం జరుగుతోందని మంత్రి ఎక్స్ వేదికగా వెల్లడించారు. తమిళ భాష శాశ్వతమని గతంలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యను ప్రస్తావించిన మంత్రి తమిళ సంస్కృతి, భాషను విశ్వవ్యాప్తం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యను రాజకీయం చేయవద్దని విజప్తి చేశారు. మోడీకి తమిళనాడు సిఎం లేఖ రాసిన నేపథ్యంలో మంత్రి నుంచి ఈ స్పందన వచ్చింది. సమగ్రశిక్షా పథకంకింద రాష్ట్రానికి రూ.2,152 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయాలని ప్రధాని మోడీ ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కోరారు. ప్రధానికి రాసిన లేఖలో జాతీయ విద్యావిధానం - 2020ని పూర్తిగా అమలుచేసి త్రిభాషా విధానాన్ని ఆమోదించే వరకు తమిళనాడుకు సమగ్ర శిక్షా పథకం కింద నిధులు మంజూరు చేయబోమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ఇటీవల వెల్లడించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలోని విద్యార్థులు, రాజకీయ పార్టీలు, ప్రజల మధ్య ఆవేదన, ఆక్రోశం కలిగించిందని తెలిపారు. సమగ్ర శిక్షా పథకం కింద నిధులు మంజూరు చేయకపోతే ఉపాధ్యాయులకు వేతనం, విద్యార్థులకు సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు దెబ్బతింటాయన్నారు. 2024,25వ ఏడాదికి రాష్ట్రానికి అందాల్సిన రూ.2.152 కోట్లను వెంటనే మంజూరు చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు.



## దేశాల మధ్య వివాదాలు విచ్ఛిన్నానికి దారితీయొద్దు

జి-20 విదేశాంగమంత్రుల సమావేశంలో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్

**ప్రిటోరియా, ఫిబ్రవరి 21:** ఏ కోణంలో చూసినా ప్రపంచ రాజకీయ పరిస్థితి సంక్లిష్టంగానే ఉందని విదేశాంగమంత్రి జైశంకర్ పేర్కొన్నారు. రాబోయే కాలంలో కృత్రిమమేథ, ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, డ్రోన్లు, గ్రీన్ హైడ్రోజన్ వంటి అంశాల్లో భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావం కచ్చితంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సంఘర్షణ పరిస్థితులు, ఆర్థిక ఒత్తిళ్లు, ఆహార భద్రత, కొవిడ్ మహమ్మారి సవాళ్లు, వాతావరణ ఆందోళనలను ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్నాయన్నారు. జి-20 మన ఆసక్తులు, సంస్కృతులు, దృక్పథాల వైవిధ్యాన్ని సంగ్రహిస్తుందన్నారు. దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న విదేశాంగ మంత్రి జి-20 విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సమస్యలను ఎదుర్కోవడంలో, ప్రపంచ దేశాల ఎజెండాను ముందుకు తీసుకువెళ్లడంలో జి-20 కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సమాఖ్యను కాపాడుకోవడం ప్రపంచ దేశాల తక్షణ కర్తవ్యమని అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు వివాదాలుగా మారి విచ్ఛిన్నానికి దారితీయకూడదని పేర్కొన్నారు.

**ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకం:** పశ్చిమాసియా ఘర్షణలు, సముద్ర భద్రత, ఉక్రెయిన్ వివాదం, ఇండో-పసిఫిక్, యుఎన్ సంస్కరణలపై భారతదేశ వైఖరిని జైశంకర్ తెలిపారు. గాజా కాల్పుల విరమణ, బందీల విడుదలను దేశం స్వాగతిస్తోందని అన్నారు. భారత్ ఎప్పుడూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించదని, మానవతా సహాయానికి మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఘర్షణలు నెలకొంటున్న ఆయా ప్రాంతాల్లో శాంతి, సుస్థిరత నెలకొనడం ప్రపంచ దేశాలకు చాలా అవసరమని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రపంచదేశాలు ఒకదానికి ఒకటి సహాయ,సహకారాలు అందించుకోవాలని, అంతర్జాతీయ చట్టంప్రకారం కుదుర్చుకున్న ఒప్పందాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. రష్యా-ఉక్రెయిన్ వివాదంపై జైశంకర్ మాటాడుతూ యుద్ధం నివారించడానికి ఇరుదేశాల అధినేతలు చర్చల్లో పాల్గొనాలని భారత్ చాలాకాలంగా సూచిస్తోంద న్నారు. భారత్ యుద్ధాన్ని ప్రోత్సహించదని, దౌత్యాన్ని సమర్థిస్తుందని పేర్కొన్నారు. ఈ సమస్యకు త్వరలో ముగింపు పలకాలని కోరుతున్నట్లు తెలిపారు.



## మహాయుతిలో తారస్థాయికి చేరిన లుకలుకలు!



**ముంబయి, ఫిబ్రవరి 21:** మహాయుతికూటమిలో అంతర్గత విభేదాలు పెరిగి పోతున్నాయి. అందుకు అనుగుణంగానే జరుగుతున్న కొన్ని సంఘటనలు ఇందుకు ఊతం ఇస్తున్నాయి. ప్రత్యేకించి డిప్యూటి సిఎం ఏక్‌నాథ్‌షిండే, ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవిస్‌లమధ్య దూరం పెరుగుతూ వస్తోంది. బిజెపి ఆధ్వర్యంలోని మహాయుతిలో బిజెపితోపాటు ఎన్సీపీ అజిత్ పవార్, ఏక్‌నాథ్‌షిండే శివసేనలు మిత్రులుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. బిజెపి అద్వితీయ మెజార్టీతో గెలిచినప్పటికీ అజిత్, షిండేలకు డిప్యూటి సిఎంలు కేటాయించిన బిజెపి హైకమాండ్ వీరిమధ్య చోటుచేసుకుంటున్న విభేదాలను మాత్రం సర్దుబాటు చేయలేకపోతోంది. నాయకులను బుజ్జగించలేకపోతోంది. తాజాగా ప్రభుత్వపరంగా ఏర్పాటు అయిన మూడు అధికారిక కార్యక్రమాల్లో ఏక్‌నాథ్‌షిండే పాల్గొనడకపోవడం నేతలమధ్య పొరపొచ్చాలు మరింతపెరుగుతున్నట్లు సూచిస్తోంది. థాణెజిల్లా బద్లాపూర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహం ప్రారంభం కార్యక్రమంలో డిప్యూటిసిఎం ఏక్‌నాథ్‌షిండే పాల్గొనలేదు. మరాఠా కింగ్ జయంతి కార్యక్రమాల్లోను ఆయన పాల్గొనకపోవడం విభేదాలు మరింత పెరుగుతున్నాయి. అలాగే అంబేగాంవ్ బుద్రక్‌లో జరిగిన శివశృతి కార్యక్రమానికి కూడా రాలేదు. అలాగే ఆగ్రాఫోర్ట్‌లోజరిగిన చరిత్రాత్మక కార్యక్రమంలో కూడా షిండే పాల్గొనలేదు. ఈ మూడు కార్యక్రమాల్లోను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ పాల్గొన్నారు. రానురాను ఈ విభేదాలు మరింత తారస్థాయికి చేరాయి. శివసేనకు చెందిన ఎమ్మెల్యేలకు వై కేటగిరీ సెక్యూరిటీ కవర్‌ను మహారాష్ట్రప్రభుత్వం ఉపసంహరించింది. హోంశాఖ ముఖ్యమంత్రి ఫడ్నవిస్ చేతుల్లోనే ఉండటం ఇందుకు మరింత కారణం అయింది. ఈ చర్యతో శివసేన షిండేవర్గం తీవ్రంగా కలతచెందింది. 44 మంది ఎమ్మెల్యేలు, 11 మంది లోక్‌సభ ఎంపిలకు 'వై'కేటగిరీ భద్రతను కల్పించారు. ఆనాడు షిండే వర్గీయులు కావడంతో వీరిపై దాడులుజరగవచ్చున్న భావనతో వారికి భద్రతపెంచడంతోపాటు కీలకమైనవారికి కేబినెట్ బర్తులు కూడా ఇచ్చారు. ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో ఎన్నికల్లో ప్రధానంగా లడ్కీబహిన్‌యోజన వివాదాలను పెంచింది. ఈ పథకానికి ముందు ముఖ్యమంత్రి అన్న పదాన్ని ఎన్సీపీ అజిత్‌వర్గం తన ప్రచార సామగ్రిలో తొగించింది. ఎన్సీపీ నేత అదితి తత్కారే, బిజెపి గిరీష్‌మహాజన్‌లను నాసిక్, రాయ్‌గడ్ ఇన్‌ఛార్జి మంత్రులుగా నియమించడం కూడా వివాదాన్ని మరింతపెంచింది. 2027 నాసిక్ కుంభమేళా సమీక్షాసమావేశానికి కూడా షిండే గైర్హాజరు అయ్యారు. సీనియర్ బిజెపి నాయకుడు ఆశీష్ షేలార్ మాట్లాడుతూ ఎలాంటి అసమ్మతి, అసంతృప్తిలేదని ప్రభుత్వం సజావుగా నడుస్తోందని, ఏకతాటిపై కూటమి పయనిస్తోందని ప్రకటించారు. షిండే కూడా పైపైకి ఎలాంటి కోల్డ్‌వార్ తమమధ్యలేదని చెప్పలేక చెపుతూ రావడంచూస్తుంటే మహాయుతిలో మహా లుకలుకలు బయలుదేరాయని స్పష్టం అవుతోంది.

## రాత్రికి రాత్రే బెంగళూరు నగరాన్ని మార్చేయలేం..

### కర్ణాటక డిప్యూటీ సిఎం వివాదాస్పద వ్యాఖ్యలు

**బెంగళూరు, ఫిబ్రవరి 21:** డిప్యూటి ముఖ్యమంత్రి డికెశివకుమార్ బెంగళూరును సాక్షాత్తూ దేవుడే దిగివచ్చినా బాగుచేయలేడని చేసిన వ్యాఖ్యలు ఇపుడు రాజకీయంగా పెద్ద దుమారం రేపాయి. ఇటు నగరవాసులు రాజకీయ పార్టీల నాయకులు ఆయనపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. బెంగళూరు నగరాన్ని రాత్రికి రాత్రే మార్చేయలేం. ఈ మహానగరం ఏ రెండేళ్లకో, మూడేళ్లకో మారదు. ఒకవేళ దేవుడే తలుచుకున్నా అది సాధ్యపడదు. నగరం బాగుచేయాలంటే ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో జరగాలి అని ఒక వర్క్‌షాపులో శివకుమార్ అన్నారు. సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా బెంగళూరులోట్రాఫిక్‌జామ్ వాహనదారులకు నిత్యం నరకం చూపిస్తుంటుంది. ఈ మధ్యకాలంలో అది మరీపెరిగిపోవడంతోపలువురు మేధావులుకూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో స్వయంగా డిప్యూటిసీఎం వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ప్రజల్లో అసహనం పెరిగింది. ఆయన మంత్రి అయి రెండేళ్ల అవుతోందని బలమైన నేతగా మీకు ఆహ్వానం పలికాం కానీ మా బతుకులు బలహీనంగా మారుతున్నాయని ప్రముఖ ఆర్థికవేత్త ఆరిన్‌కేపిటల్ ఛైర్మన్ మోహన్ దాస్‌పాయ్ విమర్శించారు. ఫుట్‌పాత్‌ల పరిస్థితి సజావుగాలేదని, ఐదువేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులు అవసరమని మెట్రోరైలు విస్తరించాలని మోహన్ దాస్ అన్నారు. బ్రాండ్ బెంగళూరు అంటూ నినాదం ఇచ్చిన వ్యక్తి ఈరోజు దేవుడుకూడా సరిచేయలేడంటూ వ్యాఖ్యానించడం దురదృష్ట కరమని బిజెపి వాదిస్తోంది. ప్రజలకు సేవచేసే అవకాశం దేవుడు ఇస్తే ఈప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని బిజెపినేత మోహన్‌కృష్ణ విమర్శించారు. ఈ విమర్శలపై డికెఎస్ స్పందిస్తూ బెంగళూరు నగర సమస్యలను పరిష్కరించే బాధ్యతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే నగరంలో కొత్తరోడ్లనిర్మాణం, ట్రాఫిక్ సమస్యను తప్పించే ప్రణాళికతోకూడిన మినీ బుక్‌ను విడుదల చేసామని చెప్పారు.





## టెన్త్ విద్యార్థుల ఘర్షణ: కాల్పుల్లో ఒకరు మృతి

**పాట్నా, ఫిబ్రవరి 21:** పదో తరగతి పరీక్షల్లో చీటింగ్ జరిగిందంటూ వచ్చిన ఆరోపణలు విద్యార్థుల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీశాయి. దీంతో రెచ్చిపోయిన విద్యార్థులు ఏకంగా తుపాకులతో కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులకు గాయాలు కాగా అందులో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. బీహార్‌లోని రోహ్‌తాస్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. రోహ్‌తాస్‌లోని సాసారామ్ పట్టణంలో నిర్వహించిన పదోతరగతి పరీక్షల్లో చీటింగ్ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. ఇందుకు సంబంధించి ఫిబ్రవరి 19న విద్యార్థుల మధ్యవివాదం చోటుచేసుకుంది. మరుసటిరోజు గ్రూపులుగా విడిపోయిన విద్యార్థులు భౌతిక దాడులకుపాల్పడ్డారు. ఈ క్రమంలో తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ బాధిత విద్యార్థి కుటుంబసభ్యులు, గ్రామస్థులు మృత దేహంతో జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. సాసారామ్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దీంతో భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. అటు విద్యార్థులు చికిత్స పొందుతున్న స్థానిక మెడికల్ కాలుజీ ఆసుపత్రి వద్ద కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎఫ్‌బిఐ కొత్త డైరెక్టర్‌గా కాశ్‌పటేల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) డైరెక్టర్‌గా భారతీయ అమెరికన్ కాశ్ పటేల్ నియామకాన్ని గురువారం సెనెట్ ఆమోదించింది. ఈ నేపథ్యంలో కాశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికన్లకు హాని చేయాలని చూస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. 'ఎఫ్‌బిఐ తొమ్మిదో డైరెక్టర్‌గా నన్ను నియమించడం ఎంతో గౌరవంగా ఉంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అటార్నీ జనరల్ పామ్ బోండికి కృతజ్ఞతలు. ఎఫ్‌బిఐకి ఎంతో ఘనచరిత్ర ఉంది. దేశ ప్రజలకు పాదర్శకంగా, జవాబు దారీగా ఉండేందుకు బ్యూరో కట్టుబడి ఉంది. దేశం గర్వించేలా ఎఫ్‌బిఐని పునర్నిర్మిస్తాం. అమెరికన్లకు ఎవరైనా హాని చేయాలని చూస్తే.. వారి అంతు చూస్తాం' అని ఆయన రాసు కొచ్చారు. ఇదిలా ఉండగా ఎఫ్‌బిఐ డైరెక్టరుగా కాశ్ పేరును అలస్కాకు చెందిన రిపబ్లికన్ తోపాటు పలువురు డెమోక్రట్లు వ్యతిరేకించారు. అయితే 51-49ఓట్ల తేడాతో ఆయన నియా మకం జరిగింది. దీంతో ఈ పదవిని చేపట్టిన తొలి హిందూ, భారతీయ అమెరికన్‌గా ఆయన నిలిచారు.





అధ్యక్షుడు ట్రంప్‌నకు వీరవిధేయుడిగా కాశ్‌కు పేరుంది. పటేల్ కుటుంబ మూలాలు గుజరాత్‌లో ఉన్నాయి. ఆయన తల్లిదండ్రులు తూర్పు ఆఫ్రికాలో పెరిగారు. ఉగాండా నియంత ఈదీ ఆమిన్ బెదిరింపుల కారణంగా అతడి తండ్రి అమెరికాకు వలస వచ్చారు. 1980లో న్యూయార్క్‌లోని గార్డెన్‌సిటీలో పటేల్ జన్మించారు. యూనివర్శిటీ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత ఒక లా సంస్థలో పని చేయాలనుకున్నా కొలువు లభించలేదు. దీంతో ఆయన మియామీ కోర్టుల్లో పబ్లిక్ డిఫెండర్‌గా పనిచేసి వివిధ హోదాల్లో సేవలందించారు.

## ఒక్కరోజు కాకుండానే మాపై విమర్శలా?

### మాజీ సిఎం విమర్శలు తిప్పికొట్టిన ఢిల్లీ సిఎం రేఖాగుప్తా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** బిజెపి ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ ఢిల్లీమాజీ సీఎం అతిశి చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖాగుప్తా కొట్టిపారేసారు. కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు ఢిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేసారో చూసుకోకుండా అధికారంలోకి వచ్చి ఒక్కరోజుకూడా కాని మాపై విమర్శలు చేస్తున్నారేమిటి? మొదటిరోజే మేం కేబినెట్ సమావేశం నిర్వహించాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్‌భారత్‌యోజనను అందుబాటులోకి తెచ్చాం. దాంతో ప్రజలకు రూ.10 లక్షల మేర వైద్యసహాయం అందనున్నది. ఈపథకాన్ని ఆప్ అమలుచేయలేదు. మమ్మల్ని ప్రశ్నించే హక్కు వారికిలేదు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఢిల్లీ తన హక్కులన్నీ సాధిస్తుందని ముందు మీరు మీ పార్టీగురించి చూసుకోండి అని హితవు పలికారు. ఎంతో మంది మీ పార్టీని వీడాలని ఆసక్తితో ఉన్నారు. కాగ్ నివేదికను అసెంబ్లీలోపెడితే అందరి జాతకాలు బయటపడతాయని ఆందోళన చెందుతున్నారని రేఖ దుయ్యబట్టారు. మహిళలకు రూ.2500 నెలనెలా ఆర్థిక సాయం



అందించేపథకం మొదటి కేబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని బిజెపి హామీ ఇచ్చిందని కానీ మొదటిరోజే ఉల్లంఘించిందని అతిశి విమర్శించారు. అయితే రేఖాగుప్తామాత్రం మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాల్లో నెలవారీ ఆర్థికసాయం రూ.2500 జమచేస్తామని తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికోసం ఒక్కరోజును కూడా వృథా చేయనని ఆమె అన్నారు. పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ నివేదికలను అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే ప్రవేశపెడతామని చెప్పారు.




## టారిఫ్‌ల దెబ్బకు బ్రిక్స్ మాటే వినిపించట్లేదు..

### కూటమిదేశాలపై ట్రంప్ వ్యంగ్యోక్తులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** బ్రిక్స్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కొంతకాలంగా గుర్రుగా ఉన్నారు. కూటమి దేశాలపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ప్రపంచ రిజర్వు కరెన్సీగా అమెరికన్ డాలర్‌స్థానంలో వేరే కరెన్సీ తెచ్చేందుకు ప్రయత్నిస్తే 150శాతం సుంకాలు విధిస్తామని పలుమార్లు తీవ్రంగా హెచ్చరించారు. తాజాగా బ్రిక్స్‌దేశాలపై మరోసారి ఆయన నోరుపారేసుకున్నారు. సుంకాలు విధిస్తామనగానే బ్రిక్స్ చెల్లాచెదురైపోయిందని వ్యంగ్యోక్తులు విసిరారు. బ్రిక్స్ దేశాలు డాలర్‌ను నాశనం చేయాలని చూస్తున్నాయని అందుకు ప్రయత్యామ్నాయంగా కొత్తకరెన్సీని సృష్టించాలను కున్నాయని, డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని తీసుకొస్తే బ్రిక్స్‌పై 150శాతం సుంకాలు వేస్తామని తాను చెప్పగానే అందులోని దేశాలు పరస్పరం దూరం జరిగాయని తర్వాత ఆకూటమి మాటే వినిపించడంలేదని ట్రంప్ అన్నారు. ఇప్పటికే ట్రంప్ బ్రిక్స్ కూటమిపై ఘాటుగా స్పందించారు. బ్రిక్స్ ఒక చెడు ప్రతిపాదన తెచ్చిందని దీన్ని ఎవరూ అంగీకరించరని, డాలర్‌తో ఆటలాడితే 150శాతం సుంకాలు విధిస్తానని చేసిన హెచ్చరికతో ఆ ప్రతిపాదన గురించి మాట్లాడేందుకుసైతం భయపడుతు న్నారన్నారు. తాను ఈ వ్యాఖ్యలుచేసిన వెంటనే బ్రిక్స్ అంతం అయిందన్నారు. అంతర్జాతీయ వాణిజ్యంలో కానీ మరేప్రాంతంలో అయినా కానీ అమెరికన్ డాలర్‌ను భర్తీచేసే అవకాశం బ్రిక్స్‌కు లేదని ఒకవేళ ఏదేశం అయినా ప్రయత్నిస్తే సుంకాలకు హాలోచెప్పి అమెరికాకు గుడ్‌బై చెప్పాల్సివస్తుందన్నారు. బ్రిక్స్‌కు ఉమ్మడి కరెన్సీ ఏదీ లేనప్పటికీ ఉక్రె యిన్‌తో ఉద్ధం అనంతరం అనేక పశ్చిమ దేశాలనుంచి రష్యా ఆంక్షలను ఎదుర్కొనడంతో ఈ అంశంపై చర్చలు భారీగా సాగాయి.

## వారణాసి సమీపంలో రోడ్డు ప్రమాదం కర్ణాటక బీదర్ వాసులు దుర్మరణం



**వారణాసి, ఫిబ్రవరి 21:** మహాకుంభమేళాకు వెళుతూ ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. భక్తులుప్రయాణిస్తున్న క్రూయిజర్ వాహనం లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదంజరిగింద.ఇ ప్రమాదంలో మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారణాసి జిల్లాలోని మీర్జామురారా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్సనిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బీదర్‌జిల్లాలోని లడగేరి ప్రాంతానికి చెందిన 14 మందిక్రూయిజర్ జీపులో మహాకుంభమేళాకు బయలుదేరారు. వారి వాహనాన్ని యుపిలోని వారణాసి జిల్లా మీర్జామురారా పోలీస్ స్టేషన్‌పరిధిలో రూపా పూర్‌గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో క్రూయిజర్ జీపు లోని ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ సహా మిగతా ఇద్దరు క్షేమంగా బయటపడ్డారు.

## ట్రక్కును ఢీకొట్టిన బస్సు: నలుగురు మృతి, 30 మందికి గాయాలు

**కచ్(గుజరాత్), ఫిబ్రవరి 21:** కచ్‌జిల్లాలోని ముంద్రా ప్రాంతంలో ఒక ప్రయాణీకుల బస్సు, ట్రక్కు ఢీకొన్న సంఘటనలో నలుగురు మృతిచెందారు. మరో 30మందివరకూ తీవ్రగాయాలపాలయ్యారు. బస్సులో ప్రమాద సమయానికి 40 మందిప్రయాణిస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన వారందరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించామని కచ్ ఎస్‌పి తెలిపారు. గత వారంలో కూడా ఒక టూరిస్టు వ్యాన్ ప్రయాణీకులతో మహాకుంభ్‌నుంచి తిరిగివస్తుండగా ఒక స్టేషనరీతో వెళుతున్న ట్రక్కును హైవేపైనే ఢీకొట్టింది. దాహోద్‌జిల్లాలో ఈసంఘటన జరిగింది. ఆ ప్రమాదంలో కూడా నలుగురు చినపోగా



ఆరుగురు తీవ్రగాయాల పాలయ్యారు. ప్రస్తుతం ముంద్రా ప్రమాదంలో గాయపడిన అందరినీ వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



- పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం
- ప్రజా సమస్యలు పరిష్కరించటం ఉద్యోగుల ముఖ్యమైన బాధ్యత
- రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీరాంప్రసాద్ సిసోడియా

**నెల్లూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** – కలెక్టరేట్ శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పిజిఆర్ఎస్ , రెవెన్యూ సదస్సులు, రీ సర్వే, భూ ఆక్రమణలు, భూ సంబంధిత కోర్టు కేసులు తదితర అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్ష చేశారు. ఈ సమీక్ష సమావేశంలో సిసోడియా మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అర్జీలను పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాత మాత్రమే డిస్పోస్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. .సమస్యలతో వచ్చే అర్జీదారులను వెయిట్ చేయించకుండా వారి పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించటం ఉద్యోగుల ముఖ్యమైన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. రీసర్వే చేసిన భూముల కొలతలతో చిన్న చిన్న తేడాలుంటే రైతులను పిలిపించి నచ్చజప్పి వీలు ఉన్నంతవరకు పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. భూములు ఆక్రమణ గురైతే ఆక్రమణలు తొలగించి మరల ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టకుండా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు సకాలంలో అందించాలన్నారు.

చుక్కల భూముల విషయంలో ప్రత్యేక డ్రైవ్ పెట్టాలని సూచించారు. రెవెన్యూ రికార్డులన్నీ డిజిటలైజేషన్ చేయాలన్నారు.

కోర్టు కేసులను తేలికగా తీసుకోకుండా వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి కౌంటర్ అఫిడవిట్లు ఫైల్ చేయాలన్నారు. నెల్లూరు జిల్లా తీర ప్రాంతంలో ఉంది కాబట్టి ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, కమ్యూనికేషన్ ప్లాన్ పక్కాగా రూపొందించుకోవాలని ఉన్నారు. జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాల ప్రకారం సమస్యలు పరిష్కారం నాణ్యతగా ఉండేటట్లు చూస్తామని ,అఫిడవిట్ల ఫైల్ చేయడంలో జాప్యం లేకుండా ఆర్డీవో తాసిల్దారులకు ఆదేశాలు ఇస్తామని లీగల్ సెల్ ఏర్పాటు చేసి కేసుల సత్వర పరిష్కారం చర్యలు తీసుకుంటామని ప్రధాన కార్యదర్శి జెసి వివరించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్, సూర్యతేజ, సబ్ కలెక్టర్ పూజ,డీఆర్ఓ జె.ఉదయ భాస్కర రావు, కావలి, ఆత్మకూరు ఆర్ డీ ఓ లు జిల్లా సర్వే అధికారి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# గజపతినగరంలో దొంగల హాల్‌చల్

**గజపతినగరం (విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** విజయనగరం గజపతినగరం పట్టణంలో గురువారం అర్ధరాత్రి దొంగలు హాల్‌చల్ చేశారు. ఒకేసారి ఎనిమిది వేర్వేరు షాపుల్లో భారీ చోరీకి పాల్పడ్డారు. సుమారు రెండు లక్షల నగదు, ఎనిమిది లక్షల రూపాయల విలువ గల వస్తువులు దొంగలు అపహరించుకుపోయారు. దీంతో గజపతినగరం ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దొంగలు ఒకే రోజు ఈ తరహా దొంగతనానికి పాల్పడటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసు స్టేషన్‌కి కూత వేటు దూరంలో హైవేపై గల ఈ ఎనిమిది దుకాణాల్లో ఒకేసారి దొంగతనాలు జరగడం పోలీసుల వైఫల్యమేనని స్థానికులు విమర్శిస్తున్నారు. గురువారం అర్ధరాత్రి ఒంటిగంట, మూడున్నర గంటల మధ్య దొంగలు ఈ చోరీకి పాల్పడినట్లు సిసి ఫుటేజీ ఆధారంగా తెలుస్తోంది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే 26వ నెంబర్ జాతీయ రహదారిపై గల సూపర్ ఎం మార్ట్, వెంకి మొబైల్స్, మినీ డిమార్ట్‌లతో పాటు మెంటాడ రోడ్డులో గల ఆర్కే ఫ్యామిలీ మార్ట్, హాసిని బట్టల దుకాణం, షూ మార్ట్‌తో పాటు మరో రెండు దుకాణాల్లో షట్టర్లు లేపి దొంగలు లోపలకు ప్రవేశించారు. దొరికినదంతా దోచుకుపోయారు. ప్రధానంగా వెంకి మొబైల్స్ దుకాణంలో లక్షా యాభై వేల నగదు, ఐదు లక్షల రూపాయల విలువ చేసి సెల్ ఫోన్లు, ఆర్కే ఫ్యామిలీ మార్ట్‌లో ఇరవై వేల రూపాయలు నగదు, కొంత సామాగ్రి దొంగిలించుకుపోయినట్లు ప్రాథమిక సమాచారం. ఈ వరుస దొంగతనాల నేపథ్యంలో వ్యాపారుల్లో సైతం అభద్రతా భావం, భయాందోళనలు నెలకొన్నాయి.



సంఘటన స్థలాలను పరిశీలిస్తున్న బొబ్బిలి డిఎస్పీ భవ్యరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిపివి రమణ

శుక్రవారం ఉదయం స్థానికులు కొందరు దుకాణాల షట్టర్లు తెరిచి ఉండటం గమనించి సంబంధిత యజమానులకు సమాచారం అందజేయడంతో ఈ దొంగతనాల విషయం బయటకు వచ్చింది. ఆ తరువాత పోలీసులకు దుకాణాల యజమానులు సమాచారం అందజేయడంతో ఎస్.ఐ లక్ష్మణరావు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో దర్యాప్తు ప్రారంభించారు. ఆ తరువాత బొబ్బిలి డిఎస్పీ భవ్యరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిపివి రమణ సంఘటన స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణ యజమానులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి ఆరోపణలపై వివరణ కోరిన మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీరెడ్డి చేసిన ఆరోపణలపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారుల నుంచి వివరణ కోరారు. ఆ సంస్థ ఎండీ దినేష్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ లతో ఆయన సచివాలయంలో సమావేశమై ఈ అంశాలపై ఆరా తీశారు. ఏపీ ఫైబర్‌నెట్ సంస్థను పూర్తిగా కనుమరుగు చేసేలా అధికారులు కుట్రలు పన్నుతున్నట్లు అనుమానం వ్యక్తమవుతోందని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎండీ దినేష్ కుమార్ ఏపీ ఫైబర్‌నెట్ సంస్థను చంపేయాలనుకుంటున్నారని తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఫైబర్‌నెట్‌లో ఉన్నత ఉద్యోగులు రాజద్రోహానికి పాల్పడుతున్నారని జీవీ రెడ్డి ఆరోపించారు.

గత ప్రభుత్వానికి సహకరించే విధంగా వారి వ్యవహార శైలి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క పైసా ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టకపోగా, సంస్థకు నష్టం కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని జీవీరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆయన ముగ్గురు ఉన్నతాధికారులను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థ నష్టపోయిన ఆదాయాన్ని అధికారుల నుంచే రాబట్టేలా ప్రభుత్వాన్ని కోరతానన్నారు. ముఖ్యంగా ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ దినేష్‌రెడ్డిపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఫైబర్‌నెట్ సంస్థలో జరుగుతున్న అవకతవకలు, ఉద్యోగుల పనితీరుపై ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి చేసిన ఆరోపణలపై శనివారం సాయంత్రంలోగా రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఎండీ దినేష్‌కుమార్‌ను ఆదేశించారు. మరోవైపు ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని ఏపీఎఫ్ఎస్ఎల్ ఛైర్మన్ జీవీరెడ్డికి కూడా మంత్రి కార్యాలయం లేఖ రాసింది. అయితే రెండు రోజుల్లోగా మొత్తం ఆధారాలు సమర్పిస్తానని జీవీ రెడ్డి మంత్రికి తెలియజేశారు.

# ఉత్తమ పోలీసు అధికారులకు సిఎం చంద్రబాబు అభినందన



అఖిల భారత పోలీసు డ్యూటీ మీట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎపి పోలీసు అధికారులతో ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి**హ అఖిల భారత పోలీసు డ్యూటీ మీట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎపి పోలీసు అధికారులను ఎక్స్ వేదిక ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అభినందించారు. జార్ఖండ్ రాజధాని రాంచిలో ఆరు రోజుల పాటు 68వ అఖిల భారత పోలీసు డ్యూటీ మీట్‌లో సత్తా చాటి నాలుగు స్వర్ణపతకాలు, ఒక రజత పతకం, రెండు కాంస్య పతకాలు సాధించడంతో పాటు టీం విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి పతకాల పట్టికలో ద్వితీయ స్థానంలో నిలవడంపై హర్షం వ్యక్తం చేశారు. వ్యక్తిగత విభాగంలో మూడు స్వర్ణ పతకాలసాధించిన రికార్డ్ సృష్టించిన ఎస్ఐ కె.కృష్ణమూర్తికి

ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇక జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎపి పోలీసు అధికారులన డిజిపి హరీష్ కుమార్ గుప్తా అభినందించారు.

మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో వారందరిని డీజీపీ సముచిత రీతిన సత్కరించారు. కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలకు చెందిన 24 టీమ్‌లు పాల్గొనగా, డిఐజి కె.కె.ఎస్ అంబురాజన్ నేతృత్వంలోని అధికారులతో కూడిన బృందం పాల్గొందని తెలిపారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఒక్కో రోజుకు ఒక్కో వాహానం

**(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)**

మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలంటే ఎన్నో వింతలు,ప్రతి రోజు ఓ వాహన సేవను నిర్వహిస్తారు. అయితే ఈ వాహనాలనే ఎందుకు వాడుతున్నారన్నది దేవస్థానం నిర్వాహకులు వివరిస్తూ వాహన మండపం వద్ద సమాచారం అందిస్తే బాగుంటుంది. ప్రతి రోజూ ఏదో వాహనంపై స్వామి అమ్మవార్లు వస్తారు. దర్శించుకుంటున్నామనే భావనేతప్ప ఈ వాహనంపై స్వామి అమ్మవార్లు ఎందుకు వస్తున్నారనే విషయం పలువురికి తెలియదు. అయితే స్థానిక ఆర్చకుల కథనం మేరకు వాహనాలకు సంబంధించిన సమాచారం ఇలా ఉంది. దేవతల్ని త్రిపురాసురుడనే రాక్షసుడు ఇక్కట్లు పెడుతున్నట్లు చెబుతున్నారు. వారి తపస్సులకు భంగం కల్గిస్తూ ఆధ్మాతిక కార్యక్రమాలను జరగనివ్వకుండా ఇబ్బందులు పెడుతుంటే ఆతన్ని సంహరించే శక్తి ఒక్క శివునికే ఉందని భావించిన ఋషులు దేవ దేవుని వేడుకున్నట్లు స్థలపురాణంలో పేర్కొన్నారు. మహాశివరాత్రి పది రోజులు ఒక్కొక్కరోజుకు ఒక్కొక్క ప్రధాన్యత ఉంది. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో మొదటి రాత్రిని దేవరాత్రి అంటారు. త్రిపురాసురుని సంహరించుటకు సముద్రంలో అమృతమథనం కోసం దేవతలందరూ సమావేశమై తమను త్రిపురాసురుని బాధ నుంచి కాపాడేది ఒక్క కైలాసనాధుడే అని చర్చించు కోవటాన్ని దేవరాత్రి అంటారు. హాలాహాలాన్ని ముక్కంటీశుడు భక్షించి దేవతలకు అమృతం పంచిన రాత్రి అనికూడా అంటారు.దేవతలందరూ సమావేశమై నిర్ణయించు కోవటానికి దేవరాత్రి అంటారు. అంటే శివరాత్రి బ్రహ్మోత్స వాల్లో మొదటి రోజు ధ్వజారోహణం సందర్భంగా స్వామిని దేవతలు వేడుకోవటాన్ని వివరిస్తారు. ఆ రోజు స్వామి వారు వెండిపల్లకిలో దర్శన మిస్తారు. త్రిపురాసురుడు ఒక్క దేవతల్నే కాకుండా అన్ని వర్గాల వారిని వేధిస్తూ అల్లకల్లోలం సృష్టించటంతో ప్రకృతి ఆతని బారి నుంచి ఎలా బయటపడాలనే యోచన చేస్తున్నట్లు చెబుతారు. రెండవ రాత్రిని భూత రాత్రి అంటారు. భూతాలందరూ సమావేశమై తమ ఆరాధ్యదైవమైన ముక్కంటీశుని ప్రార్థించటాని న్ని భూత రాత్రి అంటారు. భోళాశంకరుడు భూతనాదుడంటారు. కాబట్టి తమ నాధుని వేడుకునే రాత్రిని భూత రాత్రి అంటారు. శివరాత్రి బ్రహ్మోత్స వాల్లో రెండవ రోజు భూత నాధుడు 'భూతకీ వాహనం'పై దర్శన మిస్తాడు శివునికోసం ఘోర తపమాచరించి వరాలు పొందిన రావణాసురుడు సామవేదానికి అధిపతి అంటారు. గంధర్వులందరూ సమావేశమై తమను త్రిపురాసురుని బారి నుంచి రక్షించాలని వేడుకునేందుకు తీర్మానించినట్లు చెబుతారు. ఈ సందర్భంగా రావణాసురుని దౌత్యంతో మూగజీవాలకు మోక్షమిచ్చిన ముక్కంటీశుని వేడుకోవటం అని అర్థం. ఈ రాత్రి ని గాంధర్వ రాత్రి అంటారు. అందుకు ఆ రోజు స్వామి



ఉత్సవాలకు సిద్ధమైన బంగారు వాహనాలు

'రావణాసుర వాహనం'పై దర్శన మిస్తాడు. నాల్గవ రాత్రిని నాగరాత్రి అంటారు. నాగలోకంలోని నాగదేవతలందరూ సమావేశమై తమను త్రిపురాసురుడనే రాక్షసుని బారి నుంచి తప్పించాలంటూ తీర్మానం చేయటాన్ని నాగరాత్రి అంటారు. పాములను హారాలుగా ధరించిన పరమేశ్వరుని వేడుకునేందుకు సమావేశం కావటాన్ని నాట్యాలకు ప్రతీతిగా చెబుతారు. ఆ రోజు రాత్రి అర్ధనారీశ్వరుడు 'శేషవాహనంపై' దర్శనమిస్తాడు. అన్ని వర్గాలు, సంస్థల అభ్యర్థన మేరకు సాగరమధనంలో మొదట వచ్చిన హాలాహలాన్ని తాను మింగి పార్వతి దేవి ఒడిలో రెప్పకాలం పాటు విశ్రయించి నిద్రలేచిన సందర్భంగా శివయ్య మరణాన్ని జయించాడంటూ అన్ని వర్గాలు ఆనందో త్సాహాలతో సంబరాలు జరుపుకుంటారు. ధర్మస్వరూపుడు నంది.కాబట్టి నంది వాహనంపై కైలాసనాధుడు దర్శనమిస్తాడు.'నంది సేవ' అంటారు.

# రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ లో ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. మార్చి 1, 3వ తేదీల నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను వాట్సప్ గవర్నెన్స్ లో అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అదే విధంగా ఇంటర్మీడియట్ బోర్డు అఫీషియల్ వెబ్‌సైట్ నుంచి సైతం డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇటీవల ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధంచిన హాల్ టికెట్లను వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయం కల్పించారు.ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 12 గంటల వరకు జరగనున్నాయి. ఏపీలో ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 1 నుంచి జరుగుతాయి. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 1 నుంచి 19 వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను వాట్సప్ గవర్నెన్స్‌లో అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులు వాట్సప్ ద్వారా నేటి నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించింది. ఫీజులు చెల్లించలేదని ప్రైవేటు కాలేజీలు హాల్‌టికెట్లు ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకుంది ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ కలిపి దాదాపు 10 లక్షలకు పైగా విద్యార్థులు ఉన్నారు. ఫీజులు చెల్లించలేదని ప్రైవేటు కాలేజీలు హాల్‌టికెట్లు ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా వాట్సప్ లోనే హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పలు సేవలను ప్రభుత్వం అందిస్తోంది. వాట్సప్ నంబరు 9552300009 ద్వారా ఎంతో సింపుల్‌గా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పదో తరగతి విద్యార్థులు సైతం వాట్సప్ లోనే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించాలని విద్యాశాఖ భావిస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన 9552300009 నెంబర్ కి మీ ఫోన్‌లో హాయ్ (హ్రీ) అనే వాట్సప్ లో మెసేజ్ చేయండి. సేవను ఎంచుకోండి అంటూ ఒక లింక్ వస్తుంది. ఆ లింక్ పై క్లిక్ చేస్తే అక్కడ కొన్ని సేవలు కనిపిస్తాయి. అందులో విద్య సేవలు అనే ఆప్షన్ ను సెలక్ట్ చేసుకోండి. అనంతరం ఇంటర్ ఫస్ట్ ఇయర్ లేదా సెకండ్ ఇయర్ హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోండి అనే ఆప్షన్ ఉంటుంది.

ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ అయితే పదో తరగతి హాల్‌టికెట్ నెంబర్ లేదా ఆధార్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీరు ఇంటర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్ అయితే ఫస్ట్ ఇయర్ హాల్‌టికెట్ నంబర్ లేదా ఆధార్ నంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేయాలి.

కొద్ది నిమిషాల్లోనే మీ హాల్‌టికెట్ వాట్సప్ కే వచ్చేస్తుంది. దానిని డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకోవడమే. అంతే ఇలా ఎంతో సింపుల్ గా మీ ఫోన్ లోనే హాల్ టికెట్ ని డౌన్ లోడ్ చేసుకోవచ్చు.



హైదారాబాద్‌లో చేతి ఉత్పత్తులు విక్రయిస్తున్న శ్రీకాకుళం వాసి, ఇన్‌సెట్‌లో చంద్రబాబు

# అతడి కథ ఒక స్ఫూర్తి దాయక జీవిత పాఠం: సిఎం చంద్రబాబు

- హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ పోస్టును షేర్ చేసిన సిఎం

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా(ఎక్స్)లో ఆసక్తికర పోస్టును పంచుకున్నారు. ఓ వ్యక్తి శ్రీకాకుళం జిల్లా నుంచి ఎన్నో ఏళ్ల కిందట హైదరాబాద్ కు వలసవెళ్లి అక్కడే వెదురు బుట్టలు, విసనకర్రలు, కొబ్బరి ఆకులతో పలు ఉత్పత్తులు తయారు చేస్తూ జీవిస్తున్న వైనాన్ని హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ అనే సోషల్ మీడియా హ్యాండిల్ పోస్టు చేసింది. ఈ పోస్టును షేర్ చేసిన ఏపీ సీఎం చంద్రబాబు... ఇది ఒక స్ఫూర్తిదాయక జీవితపాఠం అని కొనియాడారు. అతడి కథను పరిశీలిస్తే కష్టించి పనిచేసే స్వభావం, ఏపీ వాణిజ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. కానీ, అతడు సొంతగడ్డను వదిలి అవకాశాలను వెతుక్కుంటూ వేరే ప్రాంతానికి వెళ్లడం తనను విచారానికి గురిచేసిందని చంద్రబాబు పేర్కొన్నారు.ఏదేమైనా ఆ వ్యక్తి పనితనం, ఆశావహ దృక్పథం బాగా నచ్చాయని. తన కలలను, కళను కలగలిపి వస్తువులుగా మలిచి జీవనం సాగిస్తుండడాన్ని ప్రగాఢంగా అభిమాని స్తున్నానని వివరించారు. "ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి, అవకాశాలను సృష్టించడానికి కృషి చేస్తోంది. ఆ వ్యక్తిలా నైపుణ్యం ఉన్న వారు స్వస్థలంలోనే ఉంటే ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తామన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి - డిఆర్ఎంను కలిసిన ప్రజా ప్రతినిధులు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** గుంతకల్లు పట్టణంలో సుదీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న పలు రైల్వే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ,స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,గుంతకల్లు మున్సిపల్ కమీషనర్ మొహమ్మద్ నయీమ్ అహ్మద్‌లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను కోరారు. శుక్రవారం డిఆర్ఎం గుప్తాను కలిసిన వారు గుంతకల్లు పట్టణంలోని పలు రైల్వే బ్రిడ్జిల నిర్మాణం గురించి చర్చించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా ధర్మవరం గేట్ ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని గత పాలకులు కేవలం రాజకీయ లబ్ది కోసం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు సంపాదించుకునేందుకు టెంకాయలు కొట్టి ధర్మవరం గేట్‌ను అభివృద్ధి పనులు మొదలు పెట్టామని చెప్పుకున్నారని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8నెలల్లోనే పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుల సహకారంతో అభివృద్ధి పనులను మొదలు పెట్టామని తెలిపారు. అలాగే కసాపురం రోడ్డులోని రైల్వే బ్రిడ్జి ఎత్తును (హైట్) 5ఇంచులు పెంచి తొందరలోనే పనులు ప్రారంభించే కార్యక్రమం చేపట్టామని, హానుమాన్ సర్కిల్‌లో కూడా ఫ్లైఓవర్‌కి ప్రతిపాదనలు పంపామని ఖచ్చితంగా వీటన్నింటిని అభివృద్ధి చేసే బాధ్యత తాను,ఎంపి అంబికా లక్ష్మినారాయణ తీసుకుంటామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. మున్సిపాలిటీకి రైల్వే శాఖ చెల్లించవలసిన బకాయిల గురించి వారు డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. వీలైనంత



ప్రజా సమస్యలపై డిఆర్ఎంను కలిసిన ఎంపి అంబిక,ఎంఎల్ఏ జయరాం

మేరకు భూసేకరణకు సంబంధించిన రూ.1.85కోట్లను చెల్లించేందుకు డిఆర్ఎం సూచన ప్రాయంగా అంగీకరించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో తెదేపా నాయకులు నారాయణ స్వామి,మష్టూరు భాస్కర్,క్రిష్ణారెడ్డి,మున్సిపల్,రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై హైకోర్టులో పిల్ దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 21:** విపక్ష నేత, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై హైకోర్టులో పిటిషన్ దాఖ లైంది. ఫార్మర్స్ ఫెడరేషన్‌కు చెందిన విజయ్‌పాల్‌రెడ్డి పిల్ దాఖలు చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకుంటే స్పీకర్ చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. కేటీఆర్ దీనిపై స్పందించి కేసీఆర్ బదులు వేరేవాళ్లను అక్కడ పోటీ చేయించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీలో ప్రజల కోసం పోరాటం చేయాలని కానీ అసెంబ్లీకే రాకుంటే అన ర్హుడిగా ప్రకటించాలని పిటిషన్‌లో తెలిపారు. 2023 డిసెంబరు 16న ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టారని, ఆయన ఇప్పటివరకు అసెం బ్లీకి రాకున్నా స్పీకర్ కానీ, ఆయన కార్యాలయం కానీ ఎలాంటి ప్రొసీడింగ్స్ చేపట్టలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అసెంబ్లీలో వినిపించేందుకు ఎమ్మెల్యేల జీతాలు కూడా పెంచారని, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలను నిర్వహించలేకపోతే ఆయనను ఆ బాధ్యతల నుంచి తొలగిం చాలని కోర్టును కోరారు. శాసన వ్యవస్థ, అధికారులు తీసుకునే రాజకీయ, ఆర్థిక నిర్ణయాలను సమీక్షించే అధికారం న్యాయ వ్యవస్థకు ఉందని చెప్పారు. ప్రతివాదులుగా కేసీఆర్, కేటీఆర్‌లతో పాటు స్పీకర్, స్పీకర్ కార్యాలయాన్ని చేర్చారు. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది.



# 2027 నాటికి దగదర్తి ఎయిర్‌పోర్ట్ పూర్తి

- అథారిటీ అధికారులతో కలిసి భూములను పరిశీలించిన ఎంపీ వేమిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కలెక్టర్ ఆనంద్

**దగదర్తి, (నెల్లూరు,) ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** 2027 నాటికి దగదర్తి ఎయిర్‌ఫోర్ట్ పూర్తవుతుందని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కలుగతాయని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం ఎయిర్‌ఫోర్ట్ అథారిటీ అధికారులతో ఎంపీ వేమిరెడ్డి, రాజ్యసభ్యులు బీద, ఎమ్మెల్యే దగుమాటిలు భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణంలో భూములు కోల్పోతునన్న రైతులకు, యువతకు ఉపాధి అవకాశం కలుగుతుందని అన్నారు. కృష్ణపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు అనుసంధానం చేస్తూ నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణంతో పెగనుందన్నారు. 2019లో దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు భూమి పూజ చేస్తే వైసీపీ పాలనలో అడుగు ముందు పడని పరిస్థితి నెలకొందన్నారు. 1379 ఎకరాల్లో ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణానికి ప్లాన్ చేశారని, 700 ఎకరాల భూసేకరణ పూర్తయిందన్నారు. మిగిలిన భూసేకరణ కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఎయిర్ ఇండియా అధికారులు టెండర్లు డీపీఆర్ మొదలైన పక్రియలను పూర్తి చేయాలని కోరారు. అన్ని పనులు పూర్తయితే త్వరలో కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్‌మోహన్‌నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పనుల శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావుల సహకారంతో త్వరలో కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ రామ్‌మోహన్‌నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, తెలుగు వాడు కావడం ఎయిర్‌ఫోర్ట్ పనులు వేగవంతమయ్యాయి. ఒక్క రోజు వ్యవధిలో అధికారులను ఢిల్లీ నుంచి ఇక్కడికి పంపడం రామ్‌మోహన్‌నాయుడు చొరువ, ఇండోసెల్, బీపీసీఎల్ సహా అనేక కంపెనీలు నెల్లూరు వైపు అడుగులు వేస్తున్నాయి. గ్రామస్తులు ఇబ్బంది పడకుండా పరిశ్రమలు తీసుకురావడమే మా లక్ష్యం, ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణం నెల్లూరు జిల్లా వాసుల చిరకాల కల అని టీడీపీ ఎన్డీఏలో భాగస్వామ్యం కావడం రాష్ట్ర అభివృద్ధికి బలంగా దోహదపడుతుందని, భూములు కోల్పోతున్న ఈ ప్రాంత అభివృద్ధికి రైతులు ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రస్తుతం మన దగ్గర ఉన్న భూములతో ఎయిర్‌ఫోర్టు పనులు ప్రారంభించవచ్చని, ఎయిర్‌ఫోర్ట్ భూముల సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. వీరితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రాజధాని అమరావతిలోని ఎన్ఆర్టీ సొసైటీ ఐకానిక్ టవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కమిటీ

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలోని ఎన్ఆర్టీ సొసైటీ ఐకానిక్ టవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సారధ్యంలో తొమ్మిది మంది అధికారులతో ప్రాజెక్ట్ కమిటీ ఏర్పాటైంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే బాధ్యతలను కమిటీ అప్పగిస్తూ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. పెట్టుబడిదారులు, టెండర్లు, పెండింగ్ కేసుల పరిష్కారం తదితరంశాలను కమిటీ పర్యవేక్షిస్తుంది.



# కురసాలకు అభినందనలు తెలిపిన బెందాళం పద్మావతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన కురసాల కన్న బాబుని వైఎస్‌ఆర్సిపి మహిళా జోనల్ ఇన్చార్జ్ బెందాళం పద్మావతి కాకినాడలో శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని సూచించారు. పద్మావతి మిగతా 8లో

# 100 రోజుల్లో రూ.189 కోట్లపైనే అభివృద్ధి..!



8లో

## విశాఖ ఉక్కు బలోపేతం అయ్యేది ఎప్పుడు?

చుట్టుముట్టిన సమస్యలకు శాశ్వత పరిష్కారం ఏమిటి? -అప్పులకే సరిపోయిన ఆర్థిక సాయం

అరకొర జీతాలు.. వీఆర్‌ఎస్ పేరుతో ఉద్వాసనలు -డోలాయమానంలో కార్మికులు


8లో

## వైభవంగా శ్రీ పార్వతి వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్


8లో

## రాయల్టీ బిల్లుల మాయాజాలం

ఒకే బిల్లు..పది ట్రిప్పులు -ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి -తెర వెనుక మైన్స్ అధికారులు



అనకాపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో మైనింగ్ మాఫియా రాయల్టీ బిల్లుల మాయాజాలం తో కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా రేయింబవళ్ళు క్వారీలలో అక్రమ తవ్వకాలు. ఈ అక్రమ తవ్వకాల ద్వారా వచ్చిన ఖనిజాల రవాణా కు ఎక్కడో ప్రభుత్వ అనుమతులు పొందిన క్వారీల బిల్లులు ఇక్కడ ఛలామణి కావడం విశేషం. రావికమతం, రోలుగుంట, మరుపాక, నర్సీపట్నం ప్రాంతాలలో క్వారీల బిల్లులు అనకాపల్లి మండలంలో అక్రమ మైనింగ్ కు వినియోగిస్తున్నట్లు సమాచారం. అలాగే అధికారికంగా తీసుకున్న ఒక బిల్లుతో సుమారు పది మిగతా 8లో

## పకడ్బందీగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

పాడేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త

రానున్న పదవ తరగతి రెగ్యులర్, ప్రైవేటు, సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలు, ఇంటర్మీడియట్ రెగ్యులర్, సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలను అత్యంత పకడ్బందీగా, ఎటువంటి అవకతవకలకు ఆశ్కారం లేకుండా సమర్ధవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్ట చేసారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, 144 సెక్షన్ అమలు చేస్తామని ఆయన తెలిపారు. 20 సమస్యాత్మక పరీక్షా మిగతా 8లో



పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు -పరీక్ష కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లకు అనుమతి లేదు -పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

# నగరంలో సంచలన హత్యలు..!



వరుస హత్యలతో ఉలిక్కిపడ్డ విశాఖ -సంచలనం రేపిన భీమిలి, పెందుర్తి హత్య సంఘటనలు -నిన్న భీమిలి, నేడు నరవ ప్రాంతంలో మరో హత్య -పెట్రోలు పోసి హతమార్చిన ఘటనలు -పోలీసుల నిరక్ష్యంపై మొదలైన విమర్శలు -సీపీ ఆదేశాలు బేఖాతర్

విశాఖ క్రైం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కొన్ని కేసులలో నేరస్తులు పోలీసులకు సవాల్ విసిరుతున్నారు.వరుస నేరాలు చేస్తూ పోలీసుల నుంచి తప్పించి తిరుగుతున్నారు.ఏదైనా నేరం చేస్తే శిక్ష తప్పదు అని తెలిసినప్పటికీ కూడా ఎటువంటి భయం లేకుండా నేరాలు చేసుకుని వెళ్లిపోతున్నారు.కొన్ని కేసులను పోలీసులు గంటల వ్యవధిలో చేదిస్తూ ఉండగా, మరి కొన్ని కేసులు కొరకరాని కొయ్యగా మారుతున్నాయి.పెండింగ్ కేసులవుతున్నాయి.నగరంలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో చాలావరకు పెండింగ్ కేసులు ఉన్నాయి.పోలీసుల నిరక్ష్యంల్ల కూడా ఇందుకు కారణంగా తెలుస్తుంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనేసకాలంలో స్పందించి పోలీసులు చర్యలు తీసుకుంటే చాలామందికి న్యాయం జరిగి ఉండేది. కొన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు ఇచ్చిన సరే పోలీసులు నిరక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండటం జరుగుతుంది.ఈ కారణంగా నేరస్థులు కూడా రెచ్చిపోయి మరిన్ని నేరాలకు పాల్పడుతున్నారు.పాత నేరస్తులు అలాగే రౌడీషీటర్లపై పోలీసులు నిఘా పెట్టకపోవడం కూడా నేరాలు పెరిగేందుకు కారణమవుతుంది. దీనికి ఉదాహారణేనగరంలో తాజాగా జరిగిన రెండు హత్య కేసులు.వరుస హత్య కేసులు యాదృచ్ఛికంగా ఒకేలా జరగడం విశేషం.అయితే ఇందులో ఒక కేసు చిక్కుముడి వీడింది. మరో కేసు విచారణలో ఉంది.ఈ రెండే కేసు కు సంబంధించి పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.కానీ సరైన క్లు దొరకపోవడం తో అన్వేషణ సాగుతుంది.!! సంచలనం రేపిభీమిలి హత్య కేసు..అనుమానాస్పద మృతి కేసు చివరకు హత్య కేసుగా మారింది. భీమిలిలో ఈ హత్య కేసు సంచనలం రేపింది.పోలీసు విచారణలో ఈ హత్య కేసులో అనేక ట్విస్టులు వెలుగు చూశాయి.ఈ నెల 10న పెందుర్తి, బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తి ఆనందపురం పోలీస్ స్టేషన్‌కు తన తండ్రి అప్పన్న దొర (50) గల్లంతైనట్లు ఫిర్యాదు చేశారు. జ్యోతిష్యంగా జీవనం సాగిస్తూ, పూజల ద్వారా కుటుంబాన్ని పోషించుకుంటున్న అప్పన్న దొర ఈ నెల 9న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని ఈ పిర్యాదు లో పేర్కొన్నారు.కేసు దర్యాప్తులో భాగంగా భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ లేఔట్‌లో గుర్తు తెలియని వ్యక్తి అవశేషాలు లభ్యమయ్యాయి. అనుమానాస్పద వస్తువులు దొరకడంతో మరణాన్ని అనుమానాస్పదంగా నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు.పోలీసుల దర్యాప్తులో అప్పనదొర హత్యకు గురైనట్లు వెల్లడయింది. పోలీసులు నిందితులైన ఊల్లా చిన్నారావు, గుడ్డాల మోనికను అదుపులోకి తీసుకుని విచారించగా హత్యకు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్.వి.పాలెంలో అద్దెకు ఉంటున్న నిందితులు, స్థానికంగా పరిచయమైన యెడ్ల తిరుపతమ్మ టీ షాప్ ద్వారా అప్పన్న దొరతో పరిచయం ఏర్పడింది.నిందితురాలు మోనిక తన సమస్యల పరిష్కారానికి అప్పన్న దొర పూజలు నిర్వహిస్తున్నారని తెలిపింది. అయితే, అతను తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని, బెదిరించాడని తన భర్త ఊల్లా చిన్నారావుకు చెప్పడంతో ఇద్దరూ హత్యకు కుట్ర రచించినట్లు పోలీసుల విచారణలో తేలింది.ఈనెల 9న చిన్నారావు తల్లి అనారోగ్యంగా ఉందని, పూజ కోసం రమ్మని చెప్పి అప్పన్న దొరను మోసపూరితంగా ఉప్పాడ వైపు తీసుకెళ్లారు. భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ లేఔట్ వద్ద అప్పన్న దొరను బటన్ నైఫ్‌తో పొడిచి మిగతా 8లో

## గీతంలో భట్నాగర్ జయంతి



విశాఖపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవాన్త

సమాజహితానికి విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు ఉపయోగపడాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ పేర్కొన్నారు. సర్ శాంతి స్వరూప్ భట్నాగర్ 131వ జయంతి సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లోని భట్నాగర్ ప్రయోగశాలల వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో భట్నాగర్ విగ్రహానికి సైన్స్ డీన్ మిగతా 8లో

## విశాఖ ఎన్.ఐ.ఎ.కోర్టులో కోడి కత్తి కేసు

వచ్చే నెల 21కి కేసు వాయిదా -వైఎస్ జగన్ కోర్టు ధిక్కార నేరానికి పాల్పడుతున్నారు..


8లో

# కురసాలకు అభినందనలు తెలిపిన బెందాళం పద్మావతి

7వ పేజీ తరువాయి..

మాట్లాడుతూ మళ్లీ జగనన్న ను ముఖ్యమంత్రి గా చేసేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు తన వంతు ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యాత కుల అధ్యక్షులు పిల్లి సుజాత, ఉభయగోదావరి జిల్లాల మహిళా జోనల్ ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి, విశాఖ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి, విశాఖ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

7వ పేజీ తరువాయి..

కేంద్రాలలో సిసి కెమెరాతో నిఘా ఏర్పాటు చేఇస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాల ఫరిధిలో ఇంటర్నెట్ కేంద్రాలు, జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను తీసుకు వెళ్లరాదని, ముందుగానే పోలీస్ తనిఖీ చేసి, ఎలక్ట్రానిక్ పరికరాలైన బ్లూ టూత్, స్మార్ట్ ఫోన్, తదితర వస్తువులు డిపాజిట్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎట్టి పరిస్థితులలోను మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజిలకు, ఆశ్కారం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలని, సమయం మించిన పిదప అత్యవసర కారణాలతో 15 నిమిషాల వరకు మాత్రమె అనుమతించడం జరుగుతుందనీ కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైన ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను, ప్రతి కేంద్రానికి ఒక జిల్లా స్థాయి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని వివరించారు. కలెక్టర్ తో పాటు జేసి, సబ్ కలెక్టర్లు, ప్రాజెక్ట్ అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు. సిసి కెమెరాల ద్వారా జిల్లా ప్రధాన కేంద్రం నుండి కూడా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పది పరీక్షల కంట్రోల్ రూమ్ నంబర్ 9490270788 జిల్లాలో వివిధ యాజమాన్యాల ఆధ్వర్యంలో ఉన్న 258 పాటశాలలకు చెందిన 11,766 మంది (బాలురు 5,476 + బాలికలు 6,290) పదవ తరగతి పరీక్షకు హాజరు కానున్నారని అందులో తెలుగు మీడియం కు చెందిన 8,140 మంది, ఆంగ్ల మీడియం కు చెందిన 3,626 మంది ఉన్నారని తెలిపారు.అదేవిధంగా ఓపెన్ స్కూల్ విధానంలో పదవ తరగతి పరీక్షకు మరో 1,297 మంది హాజరు అవుతున్నారని అయన వివరించారు. వీరందరికీ ఒకే సారి మార్చ్ 17 నుండి 31 వరకు ఉదయం 09.30 నుండి మధ్యాహ్నాం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. అందుకు గాను 71 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో 18 కేంద్రాలలో ఓపెన్ స్కూల్ పరీక్షలు జరుగుతాయి.

## ఇంటర్మీడియట్ పరీక్షల కంట్రోల్ రూమ్ నంబర్ 9490811813

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి సమాచార సేకరణకు ఇంటర్మీడియట్ ప్రాంతీయ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని పరీక్షలకు, హాల్ టికట్ల కు సంబంధించిన సమాచారాన్ని 9490811813 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 6,518 మంది ఒకేషనల్ పరీక్షలకు 1,545 మంది, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలకు 5,335 మంది ఒకేషనల్ పరీక్షలకు 1,322 మంది కలిపి మొత్తం 15,055 మంది హాజరు కానున్నారని కలెక్టర్ తెలిపారు. సార్వత్రిక విద్యా విధానంలో (ఓపెన్ స్కూల్) 1,699 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. అయితే ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు మార్చ్ ఒకటవ తేదీ నుండి 20 వ తేదీ వరకు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నాం 12.00 గంటల వరకుజరుగుతాయని, అందుకు జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మాత్రం మార్చ్ మూడవ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగుతాయని, అందుకు గాను ఎనిమిది కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య తరలించే విధంగా చర్యలు తీసుకున్నామని, ముందుగానే ప్రతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి తగు త్రాగు నీటి సదుపాయం, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్లు పరిశీలించడం జరిగిందని, నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ పాత్రికేయ సమావేశంలో డిఇఒ పి.బ్రహ్మాజీ రావు,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. అప్పల రాము, సహాయ కమిషనర్ (పరీక్షలు) శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో భట్నాగర్ జయంతి

7వ పేజీ తరువాయి..

నివాళులర్పించారు. భారత దేశం విజ్ఞాన శాస్త్ర రంగంలో అభివృద్ధి చెందడానికి సర్ శాంతి స్వరూప్ భట్నాగర్ వంటి పరిశోధకుల దూరదృష్టి కారణంఅన్నారు. విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలు సామాన్యులకు చేరాలన్నారు. శాంతి స్వరూప్ భట్నాగర్‌ను సైన్స్ విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ వేదవతి, సైన్స్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొని శాంతి స్వరూప్ భట్నాగర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

# నగరంలో సంచలన హత్యలు..!

7వ పేజీ తరువాయి..

హత్య చేశారు. హత్య జరిగినప్పుడు జరిగిన ప్రతిఘటనలో చిన్నారావుకు కుడిచేయి చూపుడు వేలుకు గాయమైంది.అనంతరం నిందితుడు ఈనెల 10న టిన్నర్, పెట్రోల్ కొనుగోలు చేసి, ఉదయం 6 గంటలకు భార్య మోనికతో కలిసి మృతదేహాన్ని కాల్చివేసి ఆధారాలను నాశనం చేసేందుకు ప్రయత్నిం చారు. అరెస్టు చేసిన నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన బటన్ నైఫ్, రక్తపు మరకలతో ఉన్న నిందితుడి జీన్స్ ప్యాంటు, మృతుడికి చెందిన ఫోన్ పౌచ్,నిందితుల వినియోగించిన పల్సర్ బైక్,కీప్యాడ్ మొబైల్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.!! నగర ప్రాంతంలో మరో హత్య..! తాజాగా పెందుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో భీమిలి తరహాలో మరో హత్య జరిగింది.కాలిపోయిన పురుష మృతదేహం కలకలం రేపింది.శుక్రవారం ఉదయం నరవ లోని లలిత దేవి ఆలయం సమీపంలోని బహిరంగ ప్రదేశంలో పాక్షికంగా కాలిపోయిన పురుష మృతదేహం లభ్యమైనట్టు పెందుర్తి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందింది.వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహం పడివున్న తీరును పరిశీలించారు.కేసు నమోదు చేశారు. మృతుడి వయస్సు 2535 సంవత్సరాల మధ్య ఉంటుం దని అంచనా వేశారు.ఆ వ్యక్తిని ఎక్కడో హత్య చేసి ఇక్కడ ఆ మృతదేహాన్ని కాల్చేందుకు ప్రయత్నం చారని పోలీసులు భావిస్తున్నారు.పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.!! అడుగడుగునా నిర్లక్ష్యం..!?నేరాల నియంత్రణకు పోలీసులు చేపడుతున్న చర్యలు బాగున్నప్పటికీ కొన్ని కేసులలో పోలీసులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.కొన్ని కేసులలో దర్యాప్తు వేగం పుంజుకుంటుంది. మరికొన్ని కేసుల దర్యాప్తులో జాప్యం కొనసాగుతుంటుంది.నేరస్తులపై పోలీసులు పూర్తి స్థాయిలో నిఘా పెట్టకపోవడం వల్లే నేరస్తులు ఎక్కడికక్కడ రెచ్చిపోతూ వరుస నేరాలకు పాల్పడుతున్నారు. జైలుకు వెళ్ళిన వాళ్ళు బెయిల్ పై బయటకు వచ్చి మళ్లీ తమ పాత జీవితాన్ని అవలంబిస్తూ నేరాలకు పాల్పడుతున్నారు.వీరిపై పోలీసులు సరైన చర్యలు చేపట్టకపోవడం వల్ల ఈ పరిస్థితి ఎదురవుతుంది.ఒక ఆనందపురం పోలీసుల నిర్లక్ష్యం తో మిస్సింగ్ కేసు కాస్త హత్య కేసు అవ్వడం ఇప్పుడు పోలీసు పనితీరు పై విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఇప్పటికైనా సిపి తమ పోలీసు స్టేషన్ అధికారుల పనితీరును పరిశీలించాలని కోరుతున్నారు.

# వైభవంగా శ్రీ పార్వతి వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి

ఎలమంచిలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

పట్టణంలోని కొత్తపేట శివాలయంలో శ్రీ పార్వతి వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు బలోపేతం అయ్యేది ఎప్పుడు?

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:


ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన విశాఖ ఉక్కు కర్మాగారం నేడు అనేక సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. దేశంలోనే అత్యుత్తమ స్టీల్ ప్లాంట్ గా ఖ్యాతి గడించిన విశాఖ ఉక్కు కర్మాగారం నేడు ఆర్థిక ఇబ్బందులను, అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నది. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి.. మరోక పక్క వీఆర్ఎస్ ఇచ్చి కార్మికులను ఉద్వాసన పలుకుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ చరిత్రలో ఎన్నడు చవిచూడని ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. ఈ దుస్థితికి కారణాలు ఏమైనా కావచ్చు. కానీ ఈ కర్మాగారం భవిష్యత్తు ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించాలన్న ఆలోచన వచ్చినప్పటి నుంచి స్టీల్ ప్లాంట్ కు దురవస్థలు మొదలయ్యాయి.ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తున్నప్పటికీ, ఆ మొత్తాన్ని అప్పులకే జమ చేయాల్సి వస్తోంది.. తప్ప ప్లాంట్ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వలేకపోతోందని అని కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కార్మికుల పనితీరు ఏ విధంగా ఉన్నప్పటికీ, నేడు ప్లాంట్ ని కాపాడుకునేందుకు వారు తమవంతు పడుతున్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం తెరమీదకు వచ్చినప్పటి నుంచి స్టీల్ ప్లాంట్ కు సుమారు 10 వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చినట్టు కార్మిక నేతలు పేర్కొంటున్నారు. గడచిన రెండు నెలల్లో ప్రభుత్వం 8,423 కోట్ల రూపాయలను అప్పుల రూపంలో బ్యాంకులకు చెల్లించడానికి వచ్చింది. అదే విధంగా ఇదే సమయంలో ప్రభుత్వం ఇతర పారిశ్రామిక సంస్థలకు సంబంధించిన సుమారు 19లక్షల కోట్ల రూపాయలను కేంద్రం మాఫీ చేసినట్టు సమాచారం.ఇది ఇలా ఉండగా విశాఖ స్టీల్ ప్లాంట్ డిసెంబర్ లో 2000 కోట్ల , జనవరిలో రెండున్నర వేల కోట్ల రూపాయల విలువైన స్టీల్ను ఉత్పత్తి చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు ఉండి ఉంటే టన్నుకు ఐదు వేల రూపాయల ఉత్పత్తి వ్యయం తగ్గేది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కావాలంటే ఆక్షన్ లో పాల్గొనాలని నిబంధనను కేంద్రం విధించింది. దీనిని కార్మిక సంఘాలు తప్పు పడుతున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేకపోవడం వలన టన్నుకు 5000 రూపాయలు అదనంగా చెల్లించి ఐరన్ ఓర్ను కొనుగోలు చేయాల్సి వస్తోంది. కాగా ఈ ఏడాది ఆగస్టు నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో పనిచేయించాలని యాజమాన్యం భావిస్తోంది. అప్పటికైనా ఈ ఐరన్ ఓర్ సమస్య పరిష్కారమైతే, నరసమైన ధరకు ఐరన్ ఓర్ లభిస్తే, విశాఖ స్టీల్ ప్లాంట్ మళ్లీ లాభాలు బాట పట్టే అవకాశం ఉంది.ఈ సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్ జే.అయోధ్యరాం మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులను కేటాయించాలని, అలాగే ఈ కర్మాగారాన్ని సెయిల్ లో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది జరిగితే సంవత్సరానికి సుమారు మూడు వేల కోట్ల రూపాయల ఆదాయం లాభాలు సాధిస్తాం, సుమారు తొమ్మిది వేల కోట్ల రూపాయల మేర ప్రభుత్వానికి పనుల రూపంలో చెల్లించడానికి అవకాశం ఉంటుందని, అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున లభిస్తాయని అయోధ్యరాం స్పష్టం చేశారు.

# ఈనెలాఖరకి 21వ జాతీయ పశు గణన కార్యక్రమం పూర్తి



పద్మనాభం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

జిల్లాలలో జరుగుతున్న 21 వ జాతీయ పశు గణన కార్యక్రమం ఈనెలాఖరకి పూర్తవుతుందని జిల్లా పశు సంవర్ధక శాఖ సంచాలకులు డి.రామకృష్ణ చెప్పారు. శుక్రవారం ఆయన పద్మనాభం మండలం రెడ్డిపల్లి పశువైద్యశాలను ఆకస్మికంగా సందర్శించిన సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలలో ఆరు లక్షల 14 వేల 860 ఇళ్లులు ఉండగా పెరిగిన ఎనిమిది వేల ఇళ్లులలో ఉన్న 66 వేల ఆవులు,గేదెలు, 81 వేల గొర్రెలు, మేకలను తమ సిబ్బంది పశుగణన చేసారని ఆయన అన్నారు. అలాగే జిల్లాలలో ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని, దీంతో అపోహలు తొలగించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. అయితే జిల్లాలలో ఉన్న కోళ్ల ఫారాలు,చికెన్ దుకాణాలను పరిశీలన చేయడానికి ఇరవై బృందాలను ఏర్పాటు చేశారని అన్నారు.అలాగే ప్రజలలో బర్డ్ ఫ్లూ వ్యాధిపై అపోహాలను తొలగించడానికి జిల్లా కలెక్టర్ హరీంద్రప్రసాదు ఆదేశాలు మేరకు త్వరలో చికెన్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన వంకాయల మారుతీ ప్రసాద్ శుక్రవారం మద్దిలపాలెం, కృష్ణా కాలేజీ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త )

# 100 రోజుల్లో రూ.189 కోట్లపైనే అభివృద్ధి.!

విశాఖపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



వీఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్‌గా యువనేత ఎం.వి. ప్రణవ్‌గోపాల్ బాద్యతలు స్వీకరించి దాదాపుగా 100 రోజులుపూర్తి కావొచ్చింది. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకమైన విశాఖను ఆర్థిక రాజధానిగా చేయాలని ప్రణాళికలురచించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకంలో, విశాఖను ఐ.టి. హబ్‌గా తీర్చి దిద్దాలన్న ఐ.టి.శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా, పర్యాటకం గా అభివృద్ధిచేయాలన్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆశయాల మేరకు, రాష్ట్ర పురపాలక, పట్టణ శాఖమంత్రి నారాయణ సూచనలతో విశాఖ నగరాన్ని ఇటు పర్యాటకంగా, అటు వాణిజ్యపరంగా అభివృద్ధిచేయాలన్నాలోచనతో పని చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు, అదికారులు ప్రజసహకారంతో 100 రోజుల పాలనలో రూ.189కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ వంద రోజుల పాలలో తీసుకున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పనుల వివరాలు ఇలా ఉన్నాయి...ప్రజల సమస్యలను తీరుస్తూ...వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.వి. ప్రణవ్‌గోపాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఐ.టి.శాఖ మంత్రి నారా లోకేష్‌లను ఆదర్శంగా తీసుకుని వీఎంఆర్డీఏకుచెందిన సంబంధించి పలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇచ్చారు. ఇందులోబాగంగామొదటిసారిగా ప్రజాదర్బార్‌ను ప్రారంభించారు. వీఎంఆర్డీఏకు చెందిన లేఅవుట్‌లు, రహదారువిస్తరణ, పార్కుల అభివృద్ధి, కల్యాణమండపాల నిర్వహణ ఇలా అనేక ప్రాజెక్టులు, ఇతరత్రావాటిలోసామాన్య ప్రజలు ఎదుర్కొనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా ప్రతీసోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు.వీఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్ ఎం.వి. ప్రణవ్‌గోపాల్ స్వయంగా ఇందులో పాల్గొనటంతో పాటువీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జేసీ కె.రమేష్, ఇతర విభాగాల అధిపతులుపాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, సమస్యలను విన్న తర్వాఅక్కడిక్కడే ఆయా విభాగాల అధికారులతో చర్చించి, సమస్యను పరిష్కరించేలా చొరతీసుకుంటున్నారు. వీఎంఆర్డీఏ చరిత్రలో మొదటి సారిగా ప్రజాదర్బార్‌లో ఇలా ఛైర్‌పర్సన్‌స్వయంగా పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించటంతో ప్రజల నుంచి మంచి ఆదరలభించింది.ఇప్పటి వరకు ప్రజా దర్బార్‌కు 77 వినతులు రాగా, సుమారు 50 వరకు పరిష్కరించటం జరిగింది.న్యాయపరమైన అంశాలను మినహా శాఖాపరంగా తీసుకునే వాటిలో అలసత్వం లేకుండా చర్యలుతీసుకుంటూ, ప్రతీ 15 రోజులకు ఒకసారి ప్రజాదర్బా ర్‌కు వచ్చిన వినతులపై సమీక్షించటంజరుగుతోంది.ది డెక్... మల్టీ లెవల్ కార్ పార్కింగ్‌నగరంలో పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉండటంతో సిరిపురం వీఎంఆర్డీఏ కార్యాలయానికిఅభిముఖంగా "ది డెక్‌ఖ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ భవనాన్ని నిర్మించారు. రూ.87కోట్ల వ్యయంతోనొక నమూనాలో నిర్మించారు. 1.90 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం,సుమారు 1.60లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కమర్షియల్ స్థల సదుపాయంతో ఈ భవనంనిర్మించటం జరిగింది. దాదాపుగా భవన నిర్మాణం పూర్తికాగా, త్వరలోనే ప్రారంభించనున్నారు.తీర ప్రాంత కోతను నియంత్రిం చేందుకు...వీఎంఆర్డీఏ పరిధిలోని తీర ప్రాంత కోత నియంత్రించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటేకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం సుమారు 1.50 ఎకరాల విస్తీర్ణంలో 6 రకాలైన గంగ,రావి, కొబ్బరి,బాదం, సరుగుడు వంటి జాతులకు చెందిన 1200 మొక్కలను వీఎంఆర్డీఏ పార్కుదరి తీరంలో నాటారు. దీనిని వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చేపట్టటం జరుగుతోంది.విశాఖ పరిసరాల్లోని తీర ప్రాంతం కోతకు గురి కాకుండా రూ.200 కోట్ల నిధుల వ్యయంతో కేంద్రప్రభుత్వం, వీఎంఆర్డీఏ 90110 నిష్పత్తితో చేపట్టే తీర ప్రాంత కోత నివారణ పథకం త్వరలోఅందుబాటులోకి రానుంది.రుషికొండ , గంభీరం వద్ద వీఎంఆర్డీఏ, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ సంయుక్తంగా యువకోసం ప్రత్యేకంగా వాటర్ స్పోర్ట్స్ ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టనున్నారు.వైద్యసదుపాయాల కల్పనకు హెల్త్ సిటిపరవాడ దరి ఫార్మా సిటిలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ హెల్త్ సిటి లక్ష్యం.15 అత్యంత ప్రాధాన్యత కలిగిన బృహత్తర ప్రణాళిక రహదారులుఉత్తరాంధ్ర లో కీలకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాదిలో అందుబాటులోకి రానుంది. ఈ విమా నాశ్రయానికి రాకపోకలు సెరిగే నేపథ్యంలో విశాఖ నగరంపై ట్రాఫిక్ ఒత్తిడిసెరగకుండా ఉండేలా భోగా పురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తూ మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా 15 అత్యంత ప్రాధా న్యత కలిగిన రహదారుల నిర్మాణానికి ప్రతిపాదించటంజరిగింది. అయా రహదారుల నిర్మాణానికి అవసర మైన చర్యలు తీసుకోవటం జరిగింది.విమానాశ్రయం పూర్తైయ్యే నాటికి ఈ రహదారులు కూడా అందు బాటులోకి రానున్నాయి.అందరిని ఆకర్షించేలా హెలిమ్యూజియంబీచ్‌రోడ్డులో సబ్‌మెరైన్, టియూ 142 మ్యూజియం తరహాలో మరోఆకర్షణీయమైన హెలికాప్టర్‌మ్యూజియంను అందుబాటులోకి తీసుకురానున్నారు.

# రాయల్టీ బిల్లుల మాయాజాలం

7వ పేజీ తరువాయి..

ట్రిప్పులు తిరుగుతున్నట్టు సమాచారం.!! ప్రభుత్వానికి అద్దె చెల్లించి అన్ని అనుమతులు తీసుకుని క్వారీ నిర్వహిస్తే ఆన్లైన్ విధానంలో రాయల్టీ పే చేసే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. బిల్లు తీసిన సమయంతో పాటు లారీ నంబర్, క్వారీ వివరాలతో బిల్ వస్తుంది.!! ఇది బాగానే ఉన్నా మరి అనుమతులు లేని క్వారీలలో మెటల్ తవ్వుకొని వచ్చేస్తుంటే కూడా ఇలానే బిల్లులు అందజేస్తున్నారు. వాటి సంగతి ఎంటి? అలానే ఒక లారీ బిల్లుతో పదుల సంఖ్యలో లారీలలో మెటల్ తరలించడం నిజం కాదంటారా? దొరికితే దొంగ దొరక్కపోతే దొర అన్న చందంగా అనకాపల్లి గనుల శాఖ పరిధిలోని కొండల్లో అక్రమంగా మెటల్ తరలింపు కొనసాగుతోంది. ఇది జగమెరిగిన సత్యం. మరి ఎందుకు మైన్స్ అధికారులు నోరు మెదపడంలేదు? సదరు క్వారీ యాజమానుల నుంచి వాటాలు వీరికి!! అందుతున్నా యని బహిరంగంగా!! విమర్శలు వినిపిస్తున్నాయి. పెరిగిపోతున్న అనధికార క్వారీలు....సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్న చందంగా క్వారీ లీజుదారుడు ఒకరు. తవ్వేసుకొనేది మరొకరు. పోనీ సదరు లీజు ఏమైనా అనుమతులు కలిగి ఉంటే ఎవ్వరు తవ్వుకున్నా సదరు లీజుదారుడు సబ్ లీజు ఇచ్చారు అనుకో వచ్చు. వాస్తవంగా అదికూడా ప్రశ్నార్థకమే? సదరు లీజు టైం ముగిసి డెడ్ అయిన క్వారీలు, పర్యావరణ అనుమతులు లేక నిలిచిపోయిన క్వారీలు ఇపుడు మంచి వ్యాపారం చేసుకుంటుండడం విశేషం.!!ఈ అనధికార క్వారీలు రోజు రోజుకు పెరుగుతుండడం వెనుక అనకాపల్లి మైన్స్ అధికారుల ఉదార స్వభావమా ? లేక పెద్ద ఎత్తున అందుతున్న నజరానాలా ? అన్నది తేలియాల్సి ఉంది. విచ్చలవిడిగా జరుగుతున్న ఈ తవ్వకాలపై సీబీఐ విచారణ జరిపితే ఓబులాపురం గనులకు మించి కుంభకోణాలు బయట పడతాయి. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్న ఇటువంటి మైనింగ్ కుంభకోణాలపై దృష్టి సారించకుంటే కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలకు చేజేతులా ఆయుధం అందించినట్లే.

## విశాఖ ఎన్.ఐ.ఎ.కోర్టులో కోడి కత్తి కేసు

విశాఖ క్రైం :ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

కోడి కత్తి కేసు మార్చి 21 కి వాయిదా పడింది. ఈ వాయిదాకి కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరు కాలేదు.గత 60 వాయిదాలకు ఆయన హాజరు కాకపోవడం పై కోడికత్తి కేసులో ఉన్న జనుపల్లి శ్రీనివాస్ అడ్వకేట్ సలీం స్పందించారు.దళితుడు మీద దాడి చేసిన వైకాపా నాయకుడు వంశీని పరామర్శించడానికి జగన్ కు సమయం ఉంది కానిఒక దళితుడు కోసం కోర్టుకు వచ్చే సమయం లేదా అని అడ్వకేట్ సలీం ప్రశ్నించారు.గ60 వాయిదాలకు కూడా హాజరు కాని వై ఎస్ జగన్ పూర్తిగా కోర్టు ధిక్కార నేరానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రతి ఆదివారం మమ్మిడి వరం పోలీస్ స్టేషన్ లో జనుపల్లి శ్రీనివాస్ సంతకం పెట్టాలనే షరతు ఉందని,జగన్ మోహన్ రెడ్డి కోర్టుకు హాజరు అయ్యి ఉంటే షరతులు ఎత్తి వేసేవారని అన్నారు. కాని జగన్ హాజరు కాకపోవడం వల్ల శ్రీనివాస్ కు షరతులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.జనుపల్లి శ్రీనివాస్ మీద షరతులు ఎత్తి వెయ్యాలని హైకోర్టు లో అడ్వకేట్ సలీం అపిల్ చేశారు.

# పి.జి.ఆర్.ఎస్ పై జీవీఎంసీ అధికారులకు, ఉద్యోగులకు అవగాహన

విశాఖపట్నం ఫిబ్రవరి 21, ప్రభాతవార్త




జీవీఎంసీలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పి.జి.ఆర్.ఎస్)పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిర్ణీత సమయంలో సంబంధిత ప్రజా ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు పి.జి.ఆర్.ఎస్ పై జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులకు అవగాహనా కార్యక్రమం జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సేవల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్‌ను నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు పెట్టుకున్న అర్జీలను / ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు పి.జి.ఆర్.ఎస్ పై ఫిర్యాదుల కొరకు అధికారులు, ఉద్యోగులు నిర్ణీత సమయం కేటాయించి వాటిని పరిష్కరించాలని, చాలామంది ఉద్యోగులు పి.జి.ఆర్.ఎస్ పై ను నిర్లక్ష్యం వహిస్తున్నారని, తద్వారా ప్రజా సమస్యలు నిర్ణీత సమయంలో పరిష్కారం కావడం లేదన్నారు. అశ్రద్ధ వహించిన వారిపై ఇప్పటికే ఛార్జ్ మెమోలు జారీ చేయడం జరిగిందని, ఇకపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పిజిఆర్ఎస్ ను నిర్లక్ష్యం చేసిన ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం గా ఉన్నారని ఇకపై అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పి.జి.ఆర్.ఎస్ కొరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు రాష్ట్రస్థాయిలో పి జి ఆర్ ఎస్ సమస్యల పరిష్కారంపై నిత్యం విచారణ చేపడుతున్నారన్నారు. ప్రజలకు అందించవలసిన సేవలులో భాగంగా వారు పెట్టుకున్న అర్జీలు ఫిర్యాదులపై పి జి ఆర్ ఎస్ వెబ్సైట్ ద్వారా నిత్యం పరిశీలిస్తూ నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు ఉద్యోగులకు అదనపు కమిషనర్ ఆదేశించారు.అనంతరం అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వారంలో మూడుసార్లు సుదీర్ఘంగా నోడల్ అధికారి పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించారని, కాబట్టి ప్రతి అధికారి ఉద్యోగి పి.జి.ఆర్.ఎస్. నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక ప్రాధాన్యతతో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం విధులను నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యలను కూడా ఉద్యోగి సమస్యలుగా భావించి ప్రజలు పెట్టుకున్న అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. తదుపరి జిల్లా కలెక్టర్ ఆఫీసులోని పిజిఆర్ఎస్ సెల్ నుండి వచ్చిన నిపుణులు అశోక్ పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లో వెబ్ లాగిన్ అయ్యే విధానము దాని విధివిధానాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు, ఉద్యోగులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, సిటీ ప్లానరు ధనుంజయ రెడ్డి, జోనల్ కమిషనర్లు, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, ఎ.ఎం.ఓ.హెచ్ లు, డీసీపీలు, ఏసీపీలు, రెవెన్యూ అధికారులు, సూపరింటెంట్లు, మినిస్టీరియల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గెద్దపేటలో విద్యుత్ ట్రాన్సుఫార్మరును ఏర్పాటు చేసిన అధికారులు

పద్మనాభం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

వార్త ప్రభావం



మండలంలో గెద్దపేట గ్రామంలో పని చేయని విద్యుత్ ట్రాన్సుఫార్మరు అనే శీర్షికన వార్తా పత్రికలో వచ్చిన న్యూస్ కి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం నూతన విద్యుత్ ట్రాన్సుఫార్మరును ఏర్పాటు చేసినట్లు పద్మనాభం విద్యుత్ సబస్టేషను అధికారి వెంకటేశ్వరరావు చెప్పారు. ఇకపై గ్రామంలో ఉన్న చింతబందల పొలాల రైతులకు సంబందించి పంట పొలాలకు సాగునీరు ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు. ఈ ట్రాన్సుఫార్మరు ఏర్పాటుపై రైతులు ప్రసాదు, తవుడు, ఎర్రినాయుడు, అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు.

# విజయదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్

ఆరిలోవ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



స్థానిక తొమ్మిదో వార్డ్ హనుమంత వాక విజయదుర్గ కాలనీలో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ అమ్మవారు వార్షికోత్సవ మహోత్సవం కార్యక్రమంలో నగర మేయర్ గొలగని హరి వెంకట కుమారి శుక్రవారం పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విజయదుర్గ అమ్మవారి 28వ వార్షికోత్సవంలో పాల్గొనడంతో పాటు కుంకుమ పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్ ఎస్ ఎన్ రాజు, వి నాగభూషణ్ డివిఎల్ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువతను నాయకులుగా తీర్చిదిద్దుతున్న జాతీయ సేవా పథకం

గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



యువతను నాయకులుగా తీర్చిదిద్ది, ప్రజాస్వామ్య విజయానికి జాతీయ సేవా పథకం ఎంతగానో కృషి చేస్తోం దని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ జాతీయ సేవా పథక కార్యకర్తల అభినందన సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ–సామాజిక సేవ, వ్యక్తిత్వ వికాసం జాతీయ సేవా పథకానికి రెండు కళ్ల వంటివని అన్నారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలోఎన్.ఎస్.ఎస్. పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేస్లిన్,జూనియర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, అధ్యాపకులు, జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులు వై. అనసూయా దేవి,నదియా, సంధ్యారాణి,అంజలీదేవి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి ..

ఆరిలోవ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ద్వారకా క్రైమ్ సబ్ డివిజన్ సిఐ వి. చక్రధర్ రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం తొమ్మిదో వార్డ్ విశాలాక్షి నగర్ బివికే స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ముఖ్యంగా సెల్ ఫోన్స్ వాడవద్దని, మంచి వారితో స్నేహం చేసి మంచి మార్గంలో విద్యార్థులు నడవాలని తెలిపారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని కోరారు. ఆరిలోవ ఎస్.ఐఏ హరికృష్ణతో పాటు క్రైమ్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జైళ్లకు యాత్ర చేసే జగన్‌కు కోర్టుకు వచ్చే తీరిక లేదా?

జగదాంబ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



జైల్లో నేరస్తుడు వల్లభ నేని వంశి ని పరామర్శించ డానికి విజయ వాడ జైలుకు వందల మందితో యాత్ర చేసిన జగన్ మోహన్ రెడ్డికి కోర్టుకు వచ్చే తీరిక లేక పోవడం విడ్డూరంగా ఉందని విదసం నేత డాక్టర్ బూసి వెంకట రావు ఆక్షేపించారు. మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిపై ఎయిర్ పోర్టులో కోడి కత్తి తో దాడి జరిగిన కేసు ఈ రోజు ఎన్ఐ ఎ కోర్టులో విచారణకు వచ్చింది .. నిందితుడు జనపల్లి శ్రీనివాస రావు కోర్టుకు హాజరు కాగా బాధితుడు జగన్ మోహన్ రెడ్డి హాజరు కాకపోవడం తో కేసు మళ్ళీ మార్చి 21 వ తేదీకి వాయిదా పడింది. కోర్టు బయట విదసం నేతలు వెంకట్రావు , ఓంకార్ , ఆర్పిఐ రాష్ట్ర కార్యదర్శి పిట్టా వర ప్రసాద్ మీడియాతో మాట్లాడారు.ఆరేళ్లుగా పెండింగ్లో ఉన్న కోడి కత్తి కేసులో ఇంకా రాజకీయ లబ్దికోసం జగన్ ఆరాట పడటం వల్ల ఆరేళ్లుగా కేసు ముందుకు కదలడం లేదన్నారు. నిన్న విశాఖ లోనే ఉన్న జగన్ ఈ రోజు కోర్టుకు రాకపోవడం అంటే జగనకు చట్టాలు, కోర్టులు అంటే కనీస గౌరవం లేదన్నారు.పిట్టా వర ప్రసాద్ మాట్లాడుతూ జగన్ వచ్చే నెల కోర్టు వాయి దాకు రాకపోతే తాడేపల్లి పేలస్ ముట్టడించి కోర్టుకు రప్పిస్తాం. గత ఎన్నికల్లో ఈ కేసును అడ్డంపెట్టు కుని 150 సీట్లు పొందిన జగన్ ఈ రోజు మళ్ళీ అదే ఎత్తుగడలో ఉన్నాడని ఈ కేసును వచ్చే ఎన్నికల వరకూ సాగదీయడానికి బాదితుడే హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు వెళ్ళడం విచిత్రంగా ఉందన్నారు.

# గురుకులం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన పూర్వ విద్యార్థులు



చోడవరం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

చీడికాడ మండలం కోనాం గురుకుల పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ చదువుతున్న విద్యార్థులకు గతంలో 2007వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన అప్పటి పూర్వ విద్యార్థినిలు సహాయ సహకారాలతో పబ్లిక్ పరీక్షలకు వెళుతున్న 160 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు స్కేలు, రబ్బరు, తదితర పరీక్ష సామాగ్రిని పూర్వ విద్యార్థులు సంఘం స్వేరోస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అందజేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.హిమాచలా, వైస్ ప్రిన్సిపాల్ విఆర్ బ్లెస్సి, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ఉన్నత విద్యపై అవగాహనాన్ని మోటివేషన్ ద్వారా తెలియజేస్తూ చెడు ఆలోచనలకు బయట జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలకి ఆడపిల్లలపై జరుగుతున్న మోసాలపై మొబైల్ ద్వారా ఆడపిల్లలపై జరుగుతున్న ఫోటో మార్ఫింగ్ ద్వారా ఆడపిల్లలు ప్రాణాలు తీసుకుంటు న్నారని తెలియజేస్తూ మొబైల్స్‌కి చెడు ఆలోచనకి దూరంగా ఉండాలని, ఉన్న సమయాన్ని వినియోగిం చుకుంటూ పరీక్ష లకు సిద్ధపడాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణులు సాధించాలని పూర్వ విద్యార్థుల సంఘం(స్వేరోస్) కనకరాజు స్వేరో సూచించారు. అనంతరం పరీక్ష సామాగ్రినీ అందించిన పూర్వ విద్యార్థినులు సంతోషి, భవాని, ముర్త శ్రీనివాస్ స్వేరో మోటివేషన్ తరగతులు నిర్వహించారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమానికి గణేష్ స్వేరో, వై ఏసుబాబు, పినపల్లి బ్రహ్మానందం, సంధ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ

## అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలి : పిడి పూర్ణిమాదేవి





నక్కపల్లి ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

నక్కపల్లి క్లస్టర్ పరిధిలో ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు ఈ శిక్షణ కార్యక్రమానికి శుక్రవారం పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్. రాయవరం, ఎలమంచిలి, రాంబిల్లి, అచుత్యాపురం మండలాలకు చెందిన ఉపాధి పథకం సిబ్బందితో ప్రగతి, ప్రణాళికలపై శిక్షణ ఇచ్చారు. ఎలమంచిలి క్లస్టర్ పరిధిలో జరిగే ఈ శిక్షణకు ఉపాధి హామీ పథకం పీడీ ఆర్.పూర్ణిమాదేవి పాల్గొని పలు మెలకువలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా ఒక్కో పంచాయతీలో రైతుల తోటల్లో 25 చొప్పున చెరువు పనులు చేయించాలని సూచించారు. ఇళ్ల వద్ద ఇంకుడుగుంతల నిర్మాణం జరగాలని, గ్రామానికి 2 చేపలు పెంపకం చెరువులు వుండాలని చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ భూముల్లో అంకుడు మొక్కలను నాటాలన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ300 వేతనం వచ్చేలా పనులు చేయాలని సూచించారు. పర్యావరణ, పరిరక్షణ కోసం పంట కాలువ గట్లపై మొక్కలు, నాటాలన్నారు.ఏపీవోలు భాగ్యలక్ష్మి, నాని బాబు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, క్లస్టర్ పరిధిలోని ఫీల్డ్ అసిసెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీలు,ఏపీవోలు, ఏపీడీ ఎరకయ్య పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం..

ఎలమంచిలి, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



మండలంలోని జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శాస్త్రి మాతృ భాషల ఆము సత్యాన్ని వివరించారు. మాతృభాష పట్ల ప్రతి ఒక్కరూ అభిమానాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ సంద ర్భంగా మాతృభాష పట్ల అభిమానాన్ని పెంచే స్కిట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా పండితులు పి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమణ, అప్పలనాయుడు, కృష్ణారావు సుధాకర్, వెంకట శివ, సత్యనారాయణ, చిట్టి రాజు, షబ్బీర్, సుబ్బారావు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటి 28 లక్షల పని దినాలు చేయడమే మా లక్ష్యం: పీడీ ఆర్.పూర్ణిమా దేవి

నక్కపల్లి ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



వచ్చే సంవత్సరం చివరి నాటికి కోటి 28 లక్షల పని దినాలను జిల్లా వ్యాప్తంగా పూర్తి చేయాలని ప్రధాన లక్ష్యంతో పనిచేస్తున్నామని పీడీ పూర్ణిమాదేవి చెప్పారు. నక్కపల్లి వచ్చిన ఆమె స్థానిక విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ గత ఏడాది కోటి 20 లక్షల పని దినాలకు ఇంతవరకు కోటీ 9 లక్షల పనిదినాల చేపట్టి దాదాపు 315 కోట్లు ఖర్చు చేసామన్నారు. వీటితోపాటు 160 కోట్లతో 1657 పనులు చేయ గా ఇందులో 1544 సిసి రోడ్లు, 26 తారు రోడ్లు ఉన్నాయని 742 గోకులం షెడ్లకు గాను 588 పూర్తి చేయడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది కోటి 28 లక్షల పని దినాలు పూర్తి చేసేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రతి పంచాయతీలో అమృత సరోవర్ చెరువు, 2 ఫిష్ పాంట్స్, 25 ఫారం పాంట్స్ నిర్మించాలని లక్ష్యంతో పని చేస్తున్నా మన్నారు. జిల్లాలో 20వేల ఎకరాలకు ట్రెంచులు ప్రవహిస్తామని చెప్పారు. ప్రతి పంచాయతీలో ఐదు గోకులం షెడ్‌లో నిర్మించాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. వ్యవసాయ అనుబంధ పనులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఎలమంచిలి, నర్సీపట్నం క్లస్టర్లలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అంకుడు మొక్కల పెంపకానికి అటవీశాఖ, రెవెన్యూ అధికారులతో కలిసి చర్య తీసుకున్నామని పిడి 25 వేల చెట్లు పెంచేటట్లు ప్రయత్నం చేస్తున్నామని దీనివలన ఏటికొప్పాక లక్క బొమ్మల తయారీ కోసం ఉపయోగపడుతున్న ఉద్దేశంతో ఈ ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

# కసింకోట మండల వైసీపీ అధ్యక్షునిగా మలసాల కిషోర్ నియామకం



కసింకోట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కసింకోట మండలం వైసిపి అధ్యక్షునిగా మరసాల కిషోర్ నియామకం అయ్యారు. ఈ మేరకు అనకాపల్లి నియోజకవర్గ వైసిపి మలసాల భరత్ ప్రతిపాదన మేరకు నియమించినట్లు కిషోర్ తెలిపారు. ఈ నియమాక పత్రం గురువారం రాత్రి అందినట్లు కిషోర్ చెప్పారు. కసింకోట మండలం ఏఎస్ పేట గ్రామానికి చెందిన మలసల కిషోర్ రాజకీయ నేపథ్యం గల కుటుంబం. ఈయన గతంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, కాంగ్రెస్ పార్టీ కసింకోట అధ్యక్షునిగా రెండు పర్యాయలు, 2007 నుండి 2013 వరకు రెండుసార్లు అనకాపల్లి మార్కట్ కమిటీ చైర్మన్ గాను పనిచేశారు. అప్పటి మాజీ మంత్రి, ఇప్పటి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు ప్రధాన అనుచరుడుగా ఉండేవారు. కొంతలతో పాటు వైసీపీలో చేరారు. తర్వాత వైసిపి మండల శాఖ అధ్యక్షునిగా పనిచేశారు. మరల ఎప్పుడు వైసిపి మండల శాఖ అధ్యక్షునిగా రెండవసారి నియమింపబడ్డారు. తన పదవి రావడానికి కారకులైన వైసిపి అనకాపల్లి ఇన్చార్జ్ మసల భరత్ కుమార్‌కు, అనకాపల్లి పార్లమెంటరీ నియోజవర్గ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీకి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కిషోర్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు, పార్టీ కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు. కిషోర్ ను ఎంపీపీ కలగల లక్ష్మీ గున్నయ నాయుడు, జడ్పిటిసి దంతులు శ్రీధర్రాజు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమునాయుడు, ఓమ్మి గంగునాయుడు, చిన్ని వల్లభ నారాయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు అభినందనలు తెలిపారు.

# ఏఎల్ పురంలో అల్లూరి వాసవి క్లబ్ ఏర్పాటు

గొలుగొండ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ఏ ఎల్ పురంలో అల్లూరి సీతారామరాజు వాసవి క్లోబ్ ను ఏర్పాటు చేశారు. 45 మంది ఆర్యవైశ్యలు సభ్యులుగా కలిసి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ పూర్ణిమ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు వాసవి క్లబ్‌గా ప్రకటించారు. ఈ క్లబ్ ప్రెసిడెంట్‌గా చెక్క వెంకట సంతోష్ బాలాజీ, జనరల్ సెక్రటరీ యక్కల నాగేశ్వరరావు, కోశాధికారి కుసుమంచి నానాజీ మెంబర్లుగా బొలిశెట్టి పాపారావు, నూతి గట్టు అప్పలరాజు, షేగు బ్రహ్మాజీ, తదితరులు ఏకగ్రీవంగా సభ్యులంతా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ కె పూర్ణిమ మరియు ఏఎల్ పురం పురం ఆర్యవైశ్యలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి అల్లూరి సీతారామరాజు వాసవి క్లబ్ ప్రారంభించారు.

# డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

నర్సీపట్నం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త




శుక్రవారం నర్సీపట్నంలో అల్లూరి సీతారామ రాజు డిగ్రీ కళాశాల నందు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రాజు ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలు యువతి యువకులకు నిర్వహించడం జరిగింది. వాలీబాల్, షటిల్, రన్నింగ్, షార్ట్ పుట్, బాక్సింగ్ తదితర క్రీడా నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు నెహ్రూ యువ కేంద్ర వారిచే గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు ట్రోఫీలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉ ద్దేశించి నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ జి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఉన్న యువతి యువకులకు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు ప్రస్తుతం క్రీడారంగంలో రాణిస్తున్న క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగంతో పాటు అవార్డులు రివార్డులు కూడా ఇస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మా కళాశాలలో నిర్వహించిన నెహ్రూ యువ కేంద్ర వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ఇలాంటి కార్యక్రమం మా కళాశాలలో నిర్వహించడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేమ ఎన్జీవో ఆర్గనైజింగ్ సెక్రటరీ బోళెం శివ, లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ సిహెచ్విఎస్ఆర్.ప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త వెలగ నారాయణరావు, మిరాకిల్ ఎన్జీవో సెక్రటరీ ఎం.అప్పలరాజు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణ, కళాశాల పిఈటి రెడ్డి శ్రీను, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ అబ్బు, బాక్సింగ్ కోచ్ శేఖర్, హెల్ప్ ఎన్జీవో సెక్రెటరీ జి.శ్రీనుబాబు పాల్గొన్నారు.

# అమ్మభాషను మరచిపోకూడదు

నర్సీపట్నం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



అవసరానికి అన్ని భాషలను నేర్చుకోవాలి, కానీ అమ్మ భాషను మరచిపోకూడదని నర్సీపట్నం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. రాజు అన్నారు. అంతర్జాతీయమాతృ భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాతృభాషలో విద్య నేర్చుకోవడం ద్వారా విద్యార్థులలో మానసిక పరిపక్వత, తెలివితేటలు, ఆలోచనలు పరిపూర్ణంగా వికసిస్తాయన్నారు. అనంతరం తెలుగు అధ్యాపకులు డాక్టర్ యు.ధర్మారావు తెలుగులో ఉన్న అనేక సాహితీ ప్రక్రియలో తెలుగు భాషలో కృషి చేసినా రచయితల గురించి తెలియజేశారు. తెలుగు పద్యపఠనం, వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కొండలరావు, ప్రసాద్, త్రినాథ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ నుంచి రూ.3,41,47,156 ఆస్తిపన్ను వసూళ్లు

గాజువాక,ఫిబ్రవరి21,ప్రభాతవార్త



జీవీఎంసీ జోన్ -6 రెవెన్యూ అధికారులు స్టీల్ ప్లాంట్ నుంచి రూ. 3,41,47,156 ఆస్తిపన్ను వసూళ్లు చేసారు. 2024-2025 ఆర్థిక సం నకు సంబందించిన ఆస్తి పన్నులో భాగంగా చెక్కు రూపంలో వసూళ్లు చేసిన ఈ మొత్తాన్ని శుక్రవారం జోనల్ కమీషనర్ బిఆర్ఎస్ శేషాద్రి, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌కి అసిస్టెంట్ కమీషనర్ రామనారాయణ, ఆర్ఓ శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివ అందజేశారు. వీరిని జోనల్ కమిషనర్ శేషాద్రి అభినందించారు.

# గాం మల్లుదొర వారసులను కూడా గుర్తించాలి..!

## నిరసన ప్రదర్శన నిర్వహించిన మల్లుదొర కుటుంబసభ్యులు

కొయ్యూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రధాన అనుచరుల్లో ఒకరైన గాం మల్లుదొర వారసులను కూడా ప్రభుత్వం గుర్తించాలని గాం మల్లుదొర కుటుంబీకులు కోరుతున్నారు. శుక్రవారం మండలంలోని కాకరపాడు జంక్షన్‌లో మల్లుదొర కుటుంబీకులైన కొప్పుల చంద్రావతి, పొత్తూరు లక్ష్మిలతోపాటు వారి వారసులు కొప్పుల రాజ బాబు, కొప్పుల బాలమ్మ, కొప్పుల లక్ష్మి, పొత్తూరు నాగమణి, పొత్తూరు కుమారి, పొత్తురు విజయ, పొత్తూరు కల్పన తమను గుర్తించాలంటూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇప్పటికే తాము జిల్లా కలెక్టర్‌ను, అలాగే క్షత్రియ సంఘాన్ని కలిసి విన్నవించినట్టు వివరించారు. గాం గంటం దొర కుటుంబీ కులను గుర్తించి, క్షత్రియ సంఘం వారికి ఉచిత ప్లాట్లు ఇవ్వడం హర్షనీయమన్నారు. అలాగే ఆర్థికంగా వెనకబడి ఉన్న మల్లుదొర వారసులను తగు రీతిలో గుర్తించాలని వారు కోరారు. అల్లూరి యువజన సంఘ సభ్యురాలు శ్యామల వరలక్ష్మి పాల్గొని మల్లు దొర వారసులకు మద్దతు ప్రకటించారు.

# అమ్మవారి ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం

పాడేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త



విశాఖపట్నం గండిగుండం వాస్తవ్యులు గండి రెడ్డి సోమ నాయుడు ఆర్థిక సహాయంతో పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉమా నీలకంఠేశ్వర ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు మాజీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ చేతుల మీదగా ప్రారంభించారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఆలయ కమిటీ సభ్యులు దన్నేటి పలాసి రాము, కిల్లు చంద్రమోహన్, బోనంగి వెంకట రమణ, కొణతాల సతీష్, లకే రత్నబాయి, కొమ్మోజి వెంకటరమణ, పలాసి రమణమ్మ, కారు రాము అమ్మవారి సేవకులు కిల్లు రత్నకుమారి, కిల్లు వరలక్ష్మి, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా రజితోత్సవాలు

పాడేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ మాతృభాషా రజితోత్సవాలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల అధ్యక్షులైన డా.వి.చిట్టబ్బాయి ఆధ్వర్యంలో భాష విభాగాల అధ్యాపకులు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్, తెలుగు శాఖ అధిపతి డా.టి.ఎన్.రసూల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భాష ఉద్భవం, మాతృభాష పరిరక్షణ గురించి ఆయన వివరించారు. అర్థశాస్త్ర శాఖాధిపతి ఏ.మురళీధర్ రావు అంతరించిపోతున్న గిరిజన భాషలు, వాటి పరిరక్షణ గురించి విద్యార్దులకు వివరించారు. రాజనీతి శాస్త్ర అధిపతి డా.వి.రమేష్‌బాబు పరాయి భాష మన మనుగడకు, అభివృద్ధికి ఉపయోగపడు తుందనీ అలాగే మాతృభాష వ్యక్తీకరణ నైపుణ్యాలకు తోడ్పడుతుందన్నారు.ఐ.క్యు. ఏ.సి.కో-ఆర్డినేటర్, ఆంగ్ల శాఖ అధిపతి పి.కోటేశ్వరరావు మాతృభాష మాట్లాడడంలో ఉన్న మాధుర్యాన్ని వివరించారు. ఆంగ్ల భాష అధ్యాపకురాలు కె.నిర్మలా దేవి వందన సమర్పణతో ఈ కార్యక్రమాన్ని ముగించారు. తెలుగుశాఖ అధ్యాపకులు ఎం.రాధాకుమారి, గోవిందరాజులు, హిందీ శాఖ అధ్యాపకురాలు యు.వారిజ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్సు, ఆర్ట్స్, కామర్స్, సబ్జెక్టులు అధ్యాపకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

# ఐదో షెడ్యూల్డ్ గురించి తెలుసా?

## మాజీ ఎమ్మెల్యే ఈశ్వరిపై ఆదివాసీ జెఏసీ ఫైర్



కొయ్యూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

రాజ్యాంగంలో 5వ షెడ్యూల్డ్ గురించి తెలుసా? అని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని ఉద్దేశించి ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు సూటిగా ప్రశ్నించారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని,ఆరోజే రాజ్యాంగంలో 5వ షెడ్యూల్డ్ కూడా అమలులోకి వచ్చిందన్నారు. 5వ షెడ్యూల్డ్ భూభాగం ఆనాడే ఏర్పాటు చేసారని, 5వ షెడ్యూల్డ్‌లో గిరిజనేతరుల గురించి ప్రస్తావనే లేదన్నారు. 1979సం.లో నర్సీపట్నం తాలుకాలో ఉన్న ఆడాకుల, ఆర్.కొత్తూరు, బాలారం, కంఠారం గ్రామాలు చింతపల్లి తాలుకా, పాడేరు డివిజన్‌లో కలిపారని,ఆయా గ్రామాలలో ఉన్న గిరిజనేతరులకు పట్టాలివ్వాలని 2018 డిసెంబర్ 25న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శికి ఎమ్మెల్యేగా ఈశ్వరి లేఖ రాశారన్నారు. అప్పటి చింతపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా 1972లో ఇంగువ రామన్నపడాల్, 1978లో దేపూరి కొండలరావు, 1983లో కోరాబు వెంకటరత్నం, 1985లో మొట్టడం వీర వెంకట సత్యనారాయణ, 1989లో పసుపులేటి బాలరాజు, 1994లో గొడ్డేటి దేవుడు, 1999లో మొట్టడం వీర వెంకట సత్యనారాయణ, 2004లో గొడ్డేటి దేవుడు ఎమ్మెల్యేలు అయ్యారు. నియోజక వర్గాల పునర్విభజన తర్వాత పాడేరు ఎమ్మెల్యేగా 2009లో పసుపులేటి బాలరాజు అయ్యారు. వీరందరూ అధికార పార్టీ ఎమ్మెల్యేలే. వీరి కాలంలో ఏనాడు ఈ ప్రస్తావన రాలేదని, ఈశ్వరి 2014లో ఎమ్మెల్యే అయిన తర్వాత మండలంలోని ఆడాకుల, ఆర్.కొత్తూరు, 11 గ్రామాలకు చెందిన గిరిజనేతర రైతులకు పట్టాలు ఇవ్వాల ని 2018 డిసెంబర్ 25న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ శాఖ వారికి లెటర్ వ్రాయడ మంటే ఎంత దారుణమన్నారు. ఆదివాసీలకు ఏజెన్సీలో భూబదాలయింపు నిషేధచట్టం 1917లోనే బ్రిటీషు ప్రభుత్వం తీసుకొచ్చి అమలు చేసారన్నారు. భారత స్వాతంత్ర్యం అనంతరం 1959లో, 1970 లో 1/59,1/70 భూబదాలయింపు నిషేధ చట్టాలను భారత ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఆదివాసీగా 5వ షెడ్యూల్డ్‌ని కాపాడుతారని ఉద్దేశంతో ఆదివాసీలు ఓట్లు వేస్తే ఆదివాసేతరులతో కుమ్మక్కు అవుతారా? అని ప్రశ్నించారు. హక్కులు, చట్టాలను కాపాడుకోలేని చరిత్ర హీనులుగా, జాతి ద్రోహులు గా మారకండని గిడ్డి ఈశ్వరికి ఆయన హితవు పలికారు.

# దివ్యాంగ(వికలాంగ)విభాగ అధ్యక్షులుగా గంగబాబు



మాకవరపాలెం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గం వైఎస్ఆర్సీపి దివ్యాంగ విభాగం అధ్యక్షులుగా కన్నూరు గంగబాబును నియమిస్తూ ఉత్తర్వులు అందాయి. మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం గ్రామానికి చెందిన కన్నూరి గంగబాబు వైసిపిపార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా పార్టీ పిలుపుమేరకు జరిపే కార్యక్రమాలలో స్థానిక నాయకత్వంతో కలిసి తన వంతు పాత్ర వహించేవారు. నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు సన్నిహితంగా మెలుగుతూ తనదైన ముద్ర వేసుకున్న గంగబాబుకు నియోజకవర్గం స్థాయిలో దివ్యాంధ(వికలాంగ)విభాగ అధ్యక్షుడిగా నియమించబడటం పట్ల వైసీపీ సీనియర్ నాయకులు కన్నూరి నాయుడు(బంకునాయుడు) మాజీ సర్పంచ్ పాతల వెంకినాయుడు హర్షం వ్యక్తపరిచారు. నాయుడు మాట్లాడుతూ నియోజవర్గ దివ్యాంగ విభాగం అధ్యక్షుడిగా నియమించబడిన గంగబాబు వైసీపీ పార్టీకి ఎనలేని కృషి చేశారన్నారు. అంతేకాకుండా పార్టీలకు,వర్గాలకు అతీతంగా దివ్యాంగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో గంగబాబు ముందుండేవారని కొనియాడారు. నియోజవర్గ స్థాయి దివ్యాంగ విభాగం అధ్యక్షుడిగా నియమించబడిన కన్నూరి గంగబాబు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆశీస్సులతో జిల్లా పార్టీ నాయకత్వం నాకు ఈఅవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైయస్సార్సీపి ఆవిర్భావం నుంచి క్రమశిక్షణతో పార్టీ కోసం పని చేశానని పార్టీలో పని చేసిన తనకు మాజీ ఎమ్మెల్యే తో పాటు మండల స్థాయి నాయకులు తనకు మంచి గుర్తింపు దక్కేలా చేశారన్నారు. మాకవరపాలెం మండలం తోపాటు నర్సీపట్నం నియోజవర్గంలో పార్టీ పిలుపునిచ్చే ఏకార్యక్రమానికైనా శక్తి వంచన లేకుండా పనిచేస్తారని గంగబాబు తెలియజేశారు.




# బ్యాంకు ఉద్యోగుల నిరసన

అనకాపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

స్థానిక మెయిన్ రోడ్ యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు బ్యాంకు ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. బ్యాంకులలో నియామకాలు జరగాలని తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వారంలో ఐదు రోజుల పని దినాలు కల్పించాలని, ఔట్సోర్సింగ్ నియమాకాలు ఆపాలని ఇతర డిమాండ్లు సాధనకై శుక్రవారం బ్యాంకు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కాంద్రేగుల హరికృష్ణ మాట్లాడు తూ మార్చి 24 25 తేదీలలో బ్యాంకు ఉద్యోగులు రెండు రోజులపాటు దేశ వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె ను విజయవంతం చేయాలని కోరారు. స్థానిక యూనియన్ బ్యాంక్ దగ్గర కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. యూనియన్ బ్యాంక్ తో ఆఫీసర్స్ అసోసియేషన్, అవార్డు స్టాఫ్ యూనియన్‌లు కలిసి 20 అంశాల మీద జరిపిన చర్చలు ఫెయిల్ కావడం వలన ఈ యూనియన్ లతో కలిసి మార్చి 24 25 తారీఖున రెండు రోజులు సమ్మె చేయడంతో పాటు రోజువారి నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందని హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శ్రీదేవి, శిరీష, రోజా శ్రీ, ఏవీజె రాజు, ఆదారి రాము, మాలతి, బ్రాంచ్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda 117

బ్యాంక్ ఆఫ్ బరోడా

మహారాణిపేట బ్రాంచ్, డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530002. ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ ఎమ్. సురేష్ కుమార్ (చీఫ్ మేనేజర్), ఫోన్ : 70751 76273

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

| రుణగ్రహీత(లు) & హామీదారు(లు) & తనఖాదారు(లు) పేర్లు మరియు చిరునామా | స్థిరాస్తుల వివరములు | మొత్తము బకాయి | ఇ-వేలం తేదీ మరియు సమయం | రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల |
| --- | --- | --- | --- | --- |
| 1) మెసర్స్ పూజిత పవర్‌టెక్ ఇండస్ట్రీ ... 2) శ్రీమతి తురుపల్లి దేవుడమ్మ ... | ఆస్తి నెం.1 : విజయనగరం, కొత్తవలస మండలం, కంటకాపల్లి గ్రామం ... | తేది.10.02.2024 నాటికి రూ.66,98,352.08 | 25-03-2025 మ 02.00 గం.ల నుండి సా 06.00 గం.ల వరకు | ఆస్తి నెం.1 రిజర్వు ధర : రూ.1,00,36,000/- ధరావతు : రూ.10,03,600/- బిడ్ పెంపుదల : రూ.50,000/- |
| | ఆస్తి నెం.2 : విజయనగరం, కొత్తవలస మండలం, కంటకాపల్లి గ్రామం ... | రూ.99,506.73, రూ.1,02,625.70, తేది. 11.02.2024 | | ఆస్తి నెం.2 రిజర్వు ధర : రూ.78,03,000/- ధరావతు : రూ.7,80,300/- బిడ్ పెంపుదల : రూ.50,000/- |

ఆస్తిని తేది.25-02-2025 నుండి 24-03-2025 ఉ. 11.00 గం.ల నుండి సా. 6.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు

https://www.bankofbaroda.in/e-auction.htm Baanknet.com 0891-2706218, 70751 76273

తేది : 21.02.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## 10 పాఠశాలల్లో విద్యార్థులను ఆశ్రమ పాఠశాలకు చేర్చడంపై సమావేశం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలో గల 10 మండల పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న 3,4, 5 తరగతుల విద్యార్థులను సమీప గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో రాబోయే విద్యాసంవత్సరంలో చేర్చడానికి జిల్లాకలెక్టర్ ఆదేశాలు ప్రకారం శుక్రవారం మండల విద్యాధికారి వారి కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంఈఓ యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక విద్య దశ నుండే విద్యార్థులకు భోజన వసతితో విద్యాబోధన జరుగుతుందనే విషయాన్ని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులు, సిఆర్పీలకు సూచించారు. మండలంలో ఓకుర్తి, బోర్నగూడెం, జడ్డంగి, గింజర్తి, ఎర్రంపాడు, మెల్లిమెట్ట, నెల్లిమెట్ల, కొండపల్లి, ముర్లవానిపాలెం, బోయపాడు పాఠశాలల్లో చదివే 66 మంది విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించే ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో యం.పి.డి.ఓ. లోకేలు యాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓ లు కె.వి.వి. సత్యనారాయణ దొర, టి.సూర్యప్రభ్రెడ్డి, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగ రాజు, ఆదినారాయణరెడ్డి, 10 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జడ్డంగిలో కంటి వైద్యశిబిరం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



జడ్డంగి పి.హెచ్.సిలో శుక్రవారం కంటి వైద్య శిబిరం డా.యామిని ప్రియ ఆధ్వర్యంలో ప్రభుత్వ అప్తాలమిక్ అసిస్టెంట్ ఎల్.వి.రమణ 25 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. ఐదుగురిని కంటి ఆపరేషన్ నిమిత్తం తరలించారు. ఇప్పటి వరకూ జడ్డంగి పి.హెచ్.సిలో పనిచేసిన కంటి వైద్యులు ఏప్రిల్ వరకూ వేరొక ప్రాంతానికి విధులకు వెళ్లడం వల్ల అప్పటి వరకూ వారానికి ఒక రోజు పి.హెచ్.సి కంటి వైద్యశిబిరం కొనసాగుతుందని డా.యామిని ప్రియ తెలిపారు. డా.యామిని ప్రియ, డా.నాగార్జున, ఎల్.వి.రమణ, హెచ్.వి.చిన్నయ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, స్టాఫ్ నర్స్ శిరీష, పాప, దుర్గ, రమణమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## 28 తేదీ లోపు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.. ఏ.డి.సావిత్రి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఈ నెల 28 తేదీలోపు ప్రతీ పట్టా భూమి కలిగిన రైతు రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అద్దతీగల వ్యవసాయ శాఖ ఏ.డి. సావిత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ, రెవెన్యూ శాఖల అనుబంధంతో రైతులు రిజిస్ట్రేషన్ జరుగుతుంది. శుక్రవారం రాజవొమ్మంగి తహసీల్దారు కార్యాలయంలో ఉద్యానవన, వీఆర్వోలు, సచివాలయ వ్యవసాయ సహాయకులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఏ.డి.ఏ సావిత్రి మాట్లాడుతూ పట్టా కలిగిన ప్రతీ రైతు రిజిస్ట్రేషన్ చేయించు కోవడం వల్ల రైతుకు ఒక కోడ్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దేనివల్ల రైతుకు ప్రభుత్వ రాయితీలు, పంటల బీమా సౌకర్యం పొందవచ్చునని, ఈవిషయాన్ని రైతులకు తెలిపి, రిజిస్ట్రేషన్ చేయించుకొనేలా చూడాలని సమావేశానికి హాజరయిన వారికి తెలిపారు. ప్రతీ రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ జరుగుతుందన్నారు. డిప్యూటీ తహసీల్దారు కరీ ముల్లా, ఆర్.ఐ. చెల్లయ్యమ్మ, ఏ.డి.సావిత్రి, వీఆర్వోలు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను తనిఖీలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



తంటికొండ, లబ్బర్తి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏ.పి.ఓ రెడ్డిబాబు తనిఖీలు చేసారు. పనుల వద్ద హాజరును పరిశీలించారు. కనీస దినసరి వేతన పనిని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు సూచించారు. ఇంకుడు గుంటలు లక్ష్యం పూర్తి కావాల న్నారు. 100 రోజులు పనిని అందరూ పూర్తి చేసుకోవాలన్నారు. ఏ.పి.ఓ రెడ్డిబాబు, టి.ఏలు రామలక్ష్మి, లోవకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్స్ సత్యనారాయణ, మంగరాజు, వేతనదారులు పాల్గొన్నారు.

## 30 వేల 005,654 కిలో గ్రాములు గంజాయి

### 35.26 కిలోగ్రాముల గంజాయి హషిష్ ఆయిల్ ధ్వంసం -రూ.12.32 కోట్లు విలువగల -91.2 కిలోగ్రాముల హషీష్ ఆయిల్ స్వాధీనం : అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి

పాడేరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాల ప్రకారం ,2022 డిసెంబర్ 23న ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్లో పేర్కొన్న విధంగా, అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసులు గంజాయి ధ్వంస కార్యక్రమాన్ని అనకపల్లి జిల్లా, పరవాడ మండలం, కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ వద్ద శుక్రవారం దహనం చేయడం జరిగిందని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు.శుక్రవారం ఎస్పీ స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. 255 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 30 వేల 005,654 కిలో గ్రాములు గంజాయిని అలాగే గంజాయి హషిష్ ఆయిల్ 35.26 కిలోగ్రాములను ధ్వంసం చేయడం జరిగిందని అలాగే ఈ కేసుల్లో 254 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వేయి కిలోగ్రాముల కంటే ఎక్కువ ఉన్న గంజాయి కేసులు 6 ఉన్నాయన్నారు. వేయి కిలోగ్రాముల కంటే తక్కువ ఉన్న కేసులు 245 కేసులు ఉన్నాయన్నారు. 4 కేసులుహషీష్ ఆయిల్ కేసులు ఉన్నాయన్నారు. 2024 సంవత్సరంలో 316 గంజాయి కేసులు నమోదు కాగా ఇందులో 943 మంది నిందితులు అరెస్టు చేసామని ఎస్పీ తెలిపారు.ఈ కేసుల్లో 23, 366.25 కిలోగ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోగా 315 వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. 91.2 కిలోగ్రాముల హషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకోగా వాటి విలువ సుమారు రూ.12.32 కోట్లుగా మార్కెట్‌లో అంచనా ఉంటుందన్నారు. అలాగే గత ఎన్‌డిపిఎస్ కేసుల్లో పరారీలో ఉన్న 343 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. గంజాయి నిర్మూలనపై పటిష్టమైన గస్తీ జిల్లాలో అమలు చర్యలు తీసుకున్నామన్నారు. అంతే కాకుండా గంజాయి నిరోధానికి ప్రస్తుతం ఉన్న నాలుగు చెక్ పోస్టులను 9కి పెంచడం జరిగిందనీ ఎస్పీ తెలిపారు.ఇవి కాకుండా 24/7 సిసిటివి పర్యవేక్షణలో పని చేస్తున్నామన్నారు. అలాగే డైనమిక్ వాహన తనిఖీ చెక్పాయింట్లు 126 నుంచి 233కి విస్తరించబడ్డాయన్నారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన కుక్కల డాగ్ స్క్వాడ్లు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను గుర్తించేందుకు సరిహద్దు ప్రాంతాలలో నిరంతరం నియమించబడ్డాయనీ అయన తెలిపారు. అలాగే 18 ప్రత్యేక యాంటీ-డ్రగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసామన్నారు. 01 జిల్లా స్థాయి, 4 ఉపవిభాగ స్థాయి, 13 సర్కిల్ స్థాయి స్క్వాడ్లు ఉన్నాయన్నారు. ఒడిశా రాష్ట్రం (కొరాపుట్, మల్కాన్గిరి) పోలీసులతో పోలీసులతో గంజాయి సాగు, అక్రమ రవాణా సమాచారం కోసం సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ అంతర్-జిల్లా సమన్వయం ద్వారా పరారీలో ఉన్న నిందితులను గుర్తించడం. జిల్లా కలెక్టర్, ఏస్పీ నేతృత్వంలో ప్రతి నెల ఎన్‌సిఓ అర్ డీ సమావేశాలు నిర్వహిఇస్తున్నామన్నారు. గంజాయి నిరోధానికి డ్రోన్ల సైతం వినియోగిస్తూ గంజాయి సాగును అరికట్టేందుకు డ్రోన్లు, ఉపగ్రహ చిత్రాలు, టైమ్- లాప్స్ విశ్లేషణ ప్రధాన భూమిక పోషించాయన్నారు. డ్రోన్లు, ప్రైవేట్ సంస్థ (డ్రోన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) డ్రోన్ సహాయంతో 274 గ్రామాలు గంజాయి, 16,870 ఎకరాల గంజాయి సాగు ప్రాంతాలను పరిశీలించామన్నారు. 1,220 ఫ్లైట్ గంటలు గంజాయి సాగును గుర్తించేందుకు వినియోగించామన్నారు. 34 గ్రామాల్లో 127 ప్రదేశాలలో 82.35 ఎకరాల గంజాయి సాగు గుర్తించామన్నారు. ఏపిఆర్ఎసి ఉపగ్రహ సమాచారం ద్వారా 83 ప్రదేశాలలో గంజాయి సాగు ఆధారాలు లభించాయని ఎస్పీ వెల్లడించారు. వాటిలో 31 ప్రదేశాల్లో 10.66 ఎకరాల గంజాయి నాటినట్లు కనుగొన్నామన్నారు. టైమ్- లాప్స్ విశ్లేషణ ద్వారా గంజాయి సాగు మార్గాలను గుర్తించి భవిష్యత్తులో ఎక్కడ సాగు జరిగే అవకాశం ఉందో అంచనా వేయగలిగామన్నారు. 158 ప్రదేశాల్లో 93.01 ఎకరాల గంజాయి తగలబెట్టి.. ధ్వంసం చేశామన్నారు.

### గంజాయి అక్రమ రవాణాపై దాడులు

336 మంది నిందితులపై అనుమానిత షీట్లు తెరిచామని,పీ డీ చట్టం 41 మంది నేరస్తులపై అమలు చేస్తున్నామన్నారు. అవకాశమున్న నేరస్తులను గంజాయి రవాణా నుంచి నిరోధించేందుకు సరిహద్దు ప్రాంతాల్లో వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి నిర్మూలనకు క్రమం తప్పకుండా సంకల్పం పేరుతో అల్లూరి జిల్లాలో 173 పాఠశాలలు మరియు కళాశాలల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాట్సప్ యాప్ 'హెల్ప్ లైన్ నంబర్ (9381123100) అందుబాటులో ఉంచి, గంజాయి వినియోగం, అక్రమ రవాణా గురించి సమాచారాన్ని అందించమని కోరుతున్నామన్నారు. యువత శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే 683 గిరిజన యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రేరణతో సుస్థిర ఉపాధి అవకాశాల కోసం గిరిజన యువతకు నైపుణ్యాలు అందించడం ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, గంజాయి సాగును అరికట్టేందుకు రైతులను చట్టబద్ధమైన, లాభదాయకమైన పంటలు సాగు చేయాలని ప్రోత్సహించామన్నారు. రాజ్మా, సిల్వర్ ఓక్, మామిడి, అవకాడో, నారింజ, పసుపు, కాఫీ, మిరియాలు, జీడి పప్పు వంటి పంటలను ప్రోత్సహించడం, 10,837.25 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలు విస్తరించబడ్డాయన్నారు. దాంతో 10,308 మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. 4,496 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలు 35,618 మంది రైతులకు పంపిణీ చేసామని ఎస్పీ అమిత్ బర్దర్ వివరించారు. విశాఖ రేంజ్ డి.ఐ.జి, గోపినాథ్ జెట్టి,అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా, ఎడిషనల్ ఎస్.పి, ధీరజ్ కూనిబిల్లి, జిల్లాల అధికారులు ఈగల్ టీం నుండి కల్యాణి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం..



పాడేరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త

చింతపల్లి మండలానికి చెందిన పివి రమణ మూర్తి అనే వ్యక్తి గత కొంత కాలంగా అనా రోగ్యంతో భాధపడుతూ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్‌ను శుక్రవారం కలెక్టర్ చాంబర్లో కలసి తన భాధలు చెప్పుకున్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి అతని ఆరోగ్యం మెరుగుకు అవసరమైన మందులు, పౌష్టికాహారం తీసుకోవాలని సూచిస్తూ కొంత నగదును ఆర్థిక సాయంగా అందించి కలెక్టర్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కలెక్టర్ దాతృత్వానికి రమణ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

## చీకటి చాటున మత్స్య సంపద మైదాన ప్రాంతానికి తరలింపు

దేవీపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో గోదావరి నది చేపల వేటలో రెచ్చిపోతున్న కేటుగాళ్ళు. 30 కేజీల చేప దగ్గర నుండి, చిన్న కన్నుల చేప వరకు దేన్ని వదలటం లేదు రాత్రివేళ ఐదు, ఆరు వాహనాల్లో చేపలు బొలెరో వాహనాలలో సరుకు తరలించకపో వడం జరుగుతుంది. వీరవరం పోచమ్మ గండి పూడిపల్లి. నది దగ్గర నుండి తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో వాహనాలు మైదాన ప్రాంతాలకు పోచమ్మ గండి పురుషోత్తపట్నం మీదుగా దండంగి ఇందుకూరుపేట మీదగా తరలి వెళ్తున్నాయి. మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ ప్రాంతానికి వచ్చి పోచమ్మ గండి నుండి కొండ మొదలు వరకు భారీగా మత్స్య సంపద దోచుకుంటున్నారంటే వీళ్ళు ఏ అధికారులు అండదండలు చూసుకుని రెచ్చిపోతున్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోయిన గిరిజనులకి మత్స్య సంపద కూడా కోల్పోవడమేనా?

## పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంచి సదుపాయాలతో ప్రారంభం..

పాడేరు,ఫిబ్రవరి21, ప్రభాతవార్త




పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రస్తుతం అరవై సీట్లతో ప్రారంభం అయిందని వచ్చే ఏడాది 100 సీట్లతో ప్రారంభించడానికి కృషి చేస్తామని రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.డీఎస్వీఎల్ నరసింహం పేర్కొన్నారు. పాడేరు మెడికల్ కాలేజీలో మొదటి సారిగా ఫ్రెషర్స్ డే నిర్వహిస్తున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.డీఎస్వీఎల్ నరసింహం హాజరయ్యారు. స్థానిక విలేకరులతో రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం, ఇంజనీరింగ్ అధికారులు సహకారంతో మంచి సదుపాయాలతో మెడికల్ కాలేజీనీ ప్రారంభించామని అరవై సీట్లతో ప్రారంభించిన కాలేజీని వచ్చే నాటికి వంద సీట్లతో తరగతులు ప్రారంభించడానికి కృషి చేస్తామన్నారు. అలాగే త్వరలో పారా మెడికల్ కోర్సు ప్రారంభించడానికి కృషి చేస్తామన్నారు.సెకండ్ ఇయర్‌లో పీజి కోర్సుకు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. రెండు మూడు సంవత్సరాలకు పాడేరు మెడికల్ కాలేజీ పూర్తి స్థాయిలో అందు బాటులోకి రానుందని దీంతో ఈ ప్రాంత ప్రజలకు మెడికల్ కాలేజీతో మంచి భవిష్యత్ ఉంటుందని డైరెక్టర్ డా.నరసింహం అన్నారు. మెడికల్ కాలేజీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వాస్తే పాడేరులో అన్ని అత్యవసర వివిధ విభాగాల వైద్య పరీక్షలు అందుబాటులోకి రానున్నాయని అయన అన్నారు.వంద కిలోమీటర్లు దూరంలో ఉన్న కేజీహెచ్, ఇతర ఆస్పత్రులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని ఆయన అన్నారు.అంతేకాకుండా మెడికల్ కాలేజీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తె నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు అవకాశం ఉందని భవిష్యత్ లో పాడేరు మెడికల్ కాలేజీ లో 150 సీట్లుతో తరగతులు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.డీఎస్వీఎల్ నరసింహం స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.హేమలత దేవి, పాడేరు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.విశ్వామిత్ర, డిప్యూటీ సూపరైండెంట్ డా.తమర్భ నరసింగరావు వైద్య అధికారులు పాల్గొన్నారు.

## మహిళల శిక్షణ కోసం కోరమాండల్ మహిళా భవన్ నిర్మాణంనకు శంకుస్థాపన

గాజువాక,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధి 58వ వార్డ్ ములగాడ గ్రామంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సౌజన్యముతో మహిళలకు స్వయం ఉపాధిలో భాగముగా వారికి చేతి వృత్తులు, శిక్షణ తరగతులు నిర్వహించు కోవడం కోసం వారికి కోరమాండల్ మహిళా భవన్ నిర్మాణం నకు శుక్రవారం శంకుస్థాపన చేసారు. సుమారు రూ.19లక్షలు నిధులతోగతములో వున్న సామాజిక భవనము పైన మొదటి అంతస్తు ను వేయనున్నారు. అలాగే పిలకవాణిపాలెం గ్రామంలో 34 లక్షలు రూపాయలు తో సామాజిక భవనం మొదటి అంతస్తుకు శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన నకు ముఖ్య అతిధిగా కోరమాండల్ సంస్థ డీజీఎం -హెచ్ఆర్ రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు పాల్గొని శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ నుంచి శేషవు వెంకటరమణ,58 ములగాడ గ్రామ అధ్యక్షులు ధర్మాల వేణు గోపాల రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో రూ.30 లక్షల విలువ చేసే 600 కేజీల గంజాయి పట్టివేత

### 8 మంది నిందితులు అరెస్ట్, ఓస్విఫ్ట్ డిజైర్ కారు, 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం -జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ నుంచి తమిళనాడు కి గంజాయి తరలిస్తున్న ముఠాను పాయకరావుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నర్సీపట్నం డిఎస్పీ పోతురెడ్డి శ్రీనివాసరావు పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. పాయకరావు పేట పోలీస్టేషన్ పరిధి గోపాలపట్నం సమీపంలోని సూది కొండ అటవీ ప్రాంతంలో గంజాయి నిల్వ చేసి ఉందన్న సమాచారంతో పాయకరావుపేట పోలీసులు దాడి చేసి 5గురు నిందితులను అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుండి 600 కేజీల గంజాయితోపాటు స్విఫ్ట్ డిజైర్ కారు, 2 మోటార్ సైకిళ్ళు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా వారు తెలిపిన సమాచారంతో పాయక రావుపేట సమీపంలోని పి.ఎల్.పురం జంక్షన్ వద్దనున్న హొటల్లో మరో ముగ్గురు నిందితులను అదుపు లోనికి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వీరిలో ప్రధాన నిందితుడు పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామానికి చెందిన పాత నేరస్తునిగా పోలీసులు నిర్ధారించారు. ఇతనిపై గతంలో 6 గంజాయి కేసులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో 8 మందినిందితులను అరెస్ట్ చేశామని, పరారీలో వున్న మరో ఇద్దరి నిందితులు, గంజాయి తరలించిన బొలెరో వాహనం కొరకు పోలీసులు గాలిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. స్వాధీనం చేసుకున్న 600 కేజిల గంజాయి విలువ మార్కెట్లో సుమారు 30 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. అనంతరం ఈ కేసులో కీలకపాత్ర పోషించిన నర్సీపట్నం డిఎస్పీ శ్రీనివాసరావు, పాయకరావు పేట ఇన్స్పెక్టర్ అప్పన్న, ఎస్సై పురుషోత్తంతో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## చిన్న,మధ్య తరగతి పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి వినతిపత్రం

విశాఖపట్నం, ఫిబ్రవరి21 ప్రభాతవార్త



సుదీర్ఘకాలంగా విశాఖజిల్లాలో చిన్న,మధ్యతరహా పత్రికల యాజమాన్యాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసేందుకు వినతిపత్రం పత్రికా యూనియన్లు డిమాండ్ చేశాయి. శుక్రవారం ఈ మేరకు కలెక్టర్కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి తెలియచేయడానికి ఈ వినతి పత్రంను సమర్పిస్తు న్నాము అని చెప్పారు .ముఖ్యంగా అర్హత కలిగి పత్రికలు ఎంప్యానెల్మెంట్ కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఆ ప్రక్రియ పూర్తిచేయాలని విన్నవించుకుంటున్నాము అని అన్నారు. ఎంప్యానెల్మెంట్ ప్రక్రియను సరళీకృతం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాము.పెద్ద పత్రికలతో సమానంగా చిన్న,మధ్య తరగతి పత్రికలకు కూడా ప్రభుత్వ ప్రకటనలు విడుదల చెయ్యాలని అభ్యర్థిస్తున్నాము అని పేర్కొన్నారు.అక్రిడిటేషన్ విధానాన్ని కూడా సరళీకృతం చేసి అర్హత కలిగిన వారందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలనుకోరారు .మాస/పక్ష/వార పత్రికలకు రెండు లేదా మూడు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చెయ్యాలని కోరారు.సుదీర్ఘకాలంగా ఇల్లు/ఇళ్ల స్థలాలకోసం ఎదురుచూస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు వాటిని కేటా యించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము అని చెప్పారు. అర్హత కలిగిన పత్రికలకు ఎంప్యానెల్మెంట్ ప్రక్రియ పూర్తి చెయ్యాలి. ఎంప్యానెల్మెంట్‌తో సంబంధం లేకుండా అర్హత కలిగిన పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చెయ్యాలి. పెద్ద పత్రికలతో సమానంగా చిన్న,మధ్య తరగతి పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు విడుదల చెయ్యాలి. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ళు/ఇళ్లస్థలాలు మంజూరు చెయ్యాలి అని పేర్కొన్నారు.

## ప్రజలకు సకాలంలో ధృవపత్రాలు అందించండి..

పాడేరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ప్రజలకు సకాలంలో ధృవపత్రాలు జారీ చేయాలని, ధృవపత్రాల వినియోగం, ఉపయోగాలు, ధృవపత్రాలు పొందే విధానాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎపి సేవా సర్వీసెస్ ద్వారా 574 రకాల సేవలు అందించడం జరుగుతోందని, సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకుని అవసరమైన ధృవపత్రాలు పొందవచ్చున్నారు. ప్రజలు సచివాలయం సందర్శన సమయంలో డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉండాలని దరఖాస్తు నమోదు చేసుకుని వారికి అవసరమైన ధృవపత్రాలు సకాలంలో జారీ చేయాలని ఆదేశించారు. డిజిటల్ సహాయకులు సెలవులో వెళ్ళే సందర్భంలో సంబంధిత ఎంపిడిఓలు దరఖాస్తు దారులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కేస్ట్, ఇన్కమ్, జనన, మరణ ధృవపత్రాల జారీలో నిర్లక్ష్యం, ఆలస్యం లేకుండా నాణ్యవంతంగా సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజలను పదే పదే తిప్పించవద్దన్నారు. జిల్లాలో అత్యధిక శాతం గిరిజనులే ఉండడం, నిరక్షరాస్యులుగా ఉండడం వల్ల వారికి వారంలో ఒకరోజు సచివాలయ ఫరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా మ్యుటేషన్లను పరిశీలించి వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. రిజిస్ట్రేషన్లు లేకపోవడం వలన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున రిజిస్ట్రేషన్ల అవసరాన్ని గుర్తించాలని సూచించారు. వివాహ రిజిస్ట్రేషన్లపై కూడా అవగాహన కల్పించి వివాహ రిజిస్ట్రేషన్లను ప్రోత్సహించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన ఫిర్యాదులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని నెలలో పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా న్యాయ సేవా ప్రాదికారిక సంస్థ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి. స్వర్ణ మాట్లాడుతూ జనన, మరణ, ఇన్కమ్, కేస్ట్ ధృవపత్రాల జారీ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఆలస్యంగా జారీ చేయడం వల్ల ప్రభుత్వం నుండి అందవలసిన లబ్ధిని కోల్పోయే అవకాశం ఉన్నందున ధృవపత్రాల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధృవపత్రాల జారీలో ఆలస్యం వల్ల కొన్ని సమయాలలో డిఎల్ ఎస్ఎ కు కేసులు పెరగడం కూడా గమనించామన్నారు. సకాలంలో ధృవపత్రాల జారీకి అన్ని చర్యలు తీసుకోవాలని, ఒకటికి రెండు సార్లు పరిశీలించి ఫేక్ ధృవపత్రాలు జారీకాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కే.పద్మలత, డిపిఓ ల రాజు, డివిజినల్ పిఒ పిఎస్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు నాగరాజు, పాడేరు డివిజన్‌లోని 11 మండలాల ఎంపిడిఓలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో పేసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి..

చింతపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త




గ్రామ స్థాయిలో పేసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని స్థానిక ఎంపీడీవో యూఎస్వీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పేసా శిక్షణ తరగతులు ముగి శాయి. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పేసా చట్టం 1996లో అమలులోకి వచ్చింద న్నారు. గిరిజన ప్రజల సాధికారత కోసం ఏర్పాటు చేయబడిన కీలకమైన చట్టం అన్నారు. ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఈచట్టం వర్తింప జేస్తుంద న్నారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామ సభ పాలనను అమలు చేయడంతోపాటూ గిరిజన అభివృద్ధి కోసం ఈచట్టం తీసుకొనిరావడం జరిగిందన్నారు. షెడ్యూల్డ్ తెగల ప్రజలకు స్వయం పాలన అవకాశాలు క ల్పించడం జరిగిందన్నారు. ఈచట్టంపై ప్రతి ఒకరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పేసా గ్రామ సభకు విశిష్ట అధికారాలు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు పాల్గొ న్నారు.

## మద్దిగ్రామంలో నూతన సంత నిర్వాహణకి ఏర్పాట్లు పూర్తి..

పద్మనాభం, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త




మండలంలో మద్ది గ్రామంలో అయ్యప్ప సేవా పీఠం,సాగర దుర్గ అమ్మవారి ఆలయం సమీపంలో ఈనెల 22 వ తేదీన ప్రారంభం కానున్న నూతన పశువుల సంత నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు ఇదే గ్రామానికి చెందిన బుగత అప్పలనాయుడు చెప్పారు. సుమారు నాలుగు ఎకరాల జిరాయితీ భూమిలో ఈ సంతను నిర్వహించనున్నట్లు చెప్పారు.అలాగే పశువుల సంతే కాకుండా కూరగాయలు, కోళ్లు, మేకలు, గొర్రెలు సంత కూడా అన్ని ప్రభుత్వ నియమ నిబందనలు, అనుమతులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పద్మనాభం, భీమునిపట్నం, ఆనందపురం మండలాలలో పశువుల సంత లేక రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్ట్యా ఈ సంతను ఏర్పాటు చేశారని అన్నారు. అయితే ప్రతి శనివారం ఉదయం నుండి ఈ సంత జరుగుతుందని అన్నారు. వ్యాపారస్తులకు,దుకాణం దారులకు, పశువులకు అవసరమైన పందిర్లు, తాగునీరు, నీళ్లకుండీలు తదితర సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. అయితే పశువులకు ఎవ్వరకైనా ఎటువంటి రుసుం వసూలు చేయమని చెప్పారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా

ఆశీలమెట్ట బ్రాంచ్, ప్లాట్ నెం.103, డి.నెం.47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, డైమండ్ పార్క్ దగ్గర, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం-530016, ఆం.ప్ర. ఫోన్ : 0891-2754240 & 2703643
ఇ-మెయిల్ : asilme@bankofbaroda.com

**ముందస్తు అమ్మకం ప్రకటన**

ఋణగ్రహీత : శ్రీ వాసుపల్లి యల్లాజీ రావు, నివాస డి.నెం.14-15-93, భీమునిపట్నం, విశాఖపట్నం-531163, ఆంధ్రప్రదేశ్. సహ-ఋణగ్రహీత : శ్రీ వాసుపల్లి ధర్మ తేజ, తండ్రి. యల్లాజీ రావు, డి.నెం.14-15-93, భీమునిపట్నం, విశాఖపట్నం-531163

అయ్యా !

విషయం : సర్ఫేసి యాక్టు 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) క్రింద జారీచేసిన 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన

నేను బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీల్‌మెట్ట బ్రాంచ్ వారి తరుపున మీకు తెలియజేయునది ఏమనగా ఆశీల్‌మెట్ట బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా ఈ దిగువ చెప్పిన తేదీల నందు ఈ దిగువ చెప్పిన సంబంధిత ఋణము యొక్క ఖాతాల ఋణగ్రహీత / తనఖాదారు మరియు హామీదారులను దిగువ చెప్పబడిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా మిమ్ములను కోరుతూ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు జారీచేసినారని మీకు తెలియును.

తదుపరి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి తరుపున ప్రాతినిధ్యం వహిస్తూ ఆశీల్‌మెట్ట బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా తమకు చెల్లించవలసిన బకాయిలు కొరకు సదరు యాక్టులోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసికొన్నారు మరియు సంబంధిత తేదీలలో సర్ఫేసి యాక్టు ప్రకారం తెలిపిన తేదీలలో స్వాధీనత ప్రకటనను వార్త (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో ప్రచురించినారు.

అందుచే సదరు యాక్టు నిబంధనల ప్రకారం 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన నోటీసును, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 8(6) ప్రకారం అమ్మకంనకు ముందస్తు నోటీసును దిగువ తెలిపిన తేదీలలో చెల్లించవలసిన బకాయి మొత్తమును చెల్లించ వలసినదిగా కోరుతూ జారీచేయుచున్నాము.

ఇందుమూలముగా మీ అందరికి ఆఖరి సారిగా దిగువ తెలిపిన బకాయి సొమ్ము మొత్తం మరియు బకాయి మొత్తములు పూర్తిగా వసూలు అగునంతవరకు ఛార్జీలు, ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించుటకు మరియు ఆస్తులను బ్యాంకు నుండి విడిపించుకొనుటకు అవకాశము ఇచ్చినాము. అట్లు చేయుటలో విఫలమైనచో దిగువ ఏదైనా పద్ధతిలో ఆస్తులు అమ్మకం చేయబడును.

ఎ) ఇదేవిధమైన ఆస్తులతో వ్యవహరించు వారు లేదా ఆస్తులను కొనుగోలు చేయుటయందు ఆసక్తిగల వారి నుండి కొటేషన్‌లు ఆహ్వానించుట; లేదా బి) ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట; లేదా సి) ఇ-పద్ధతితో సహా బహిరంగ వేలం నిర్వహించుట; లేదా డి) ప్రైవేట్ ట్రీటీ

సదరు యాక్టు / లేదా ఏదైనా అమలులో ఉన్న చట్టం ప్రకారం బ్యాంకు వారికి గల హక్కులకు భంగం లేకుండా ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది.

| సౌకర్యం వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత నోటీసు తేది | స్వాధీనత ప్రకటన ప్రచురించబడిన తేది |
|---|---|---|---|
| ఓడి బరోడా మార్ట్‌గేజ్ లోన్ 12700400000316 | 07.11.2024 | 24.01.2025 | 29.01.2025 |

ముందస్తు అమ్మకం ప్రకటన తేది : 03.02.2025

తేది.31.10.2024 నాటికి చెల్లించవలసిన మొత్తం

తేది.31.10.2024 నాటికి రూ.48,63,316.26 పై ప్లస్ వసూలు చేయని వడ్డీ రూ.1,92,924.80 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.2,01,041.05 పై ప్లస్ తేది.01.11.2024 నుండి వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం ఎస్ఆర్ఓ, భీమునిపట్నం తాలూక మరియు మున్సిపాలిటీ, సంగివలస రెవెన్యూ గ్రామం, మామిడిపాలెం రోడ్డు, ఎమ్ ఇ స్కూల్ దగ్గర, వార్డు నెం.15, బ్లాక్ నెం.39, దగ్గరలో గల డోర్ నెం.10-39-1, అసెస్‌మెంట్ నెం.1089008241, జిరాయితీ మెట్ట ఖాళీ భూమి పట్టా నెం.27, సర్వే నెం.125/13 ప్రకారం విస్తీర్ణం 0.35 సెంట్లు లేదా 1694 చ॥గ॥లు లేదా 1422.96 చ॥మీ॥లులోని మొత్తం షెడ్యూల్డ్ ఖాళీ నివాసయోగ్యమైన స్థలం. మొత్తం స్థలం హద్దులు : తూర్పు : ఉడికల రఘు బాబు గారికి చెందిన ఆస్తి యొక్క భాగం మరియు గెడ్డ యొక్క భాగం, దక్షిణం : సీటీ గెడ్డ, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : ఉడికల గురువులు గారికి చెందిన ఖాళీ జిరాయితీ మెట్టు. అమ్మకం డీడ్ దస్తావేజు నెం.1545/2014, తేది.16.04.2014 ప్రకారం శ్రీ వాసుపల్లి ధర్మతేజ, తండ్రి. వాసుపల్లి యెల్లాజీరావు గారి పేరున కలదు.

తేది : 21.02.2025
స్థలం : విశాఖపట్నం

సం/- ఎజిఎమ్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## సులభతరంగా పదవీ విరమణ

**టెక్కలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

నేషనల్ పెన్షన్ (ఎన్‌పీఎస్), అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) కోసం భారతదేశంలో అతిపెద్ద సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (సిఆర్‌ఏ) అయిన ప్రోటీన్ ఈ గావ్ టెక్నాలజీస్ తమ పెన్షన్ నిర్వహణ యాప్ (ఎన్‌పీఎస్ ప్రోటీన్)ను విస్తరించింది. నేటి డిజిటల్ అవగాహన ఉన్న తరం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అనేక కొత్త ఫీచర్లతో ఎన్‌పీఎస్ బై ప్రోటీన్‌ను అప్‌డేట్ చేసిందని ఈగోవ్ టెక్నాలజీస్ హెడ్ సురేష్ సేథి తెలిపారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సాంకేతిక మార్గదర్శకులు ఇప్పటికే ఎన్‌పీఎస్ పెట్టుబడిదారు అయినా లేదా పదవీ విరమణ ప్రణాళిక ప్రయాణాన్ని ప్రారంభించినా, ఈ యాప్ ఏకీకృత పరిష్కారంగా నిలుస్తుందన్నారు.

## ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రారంభం

**గార, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

సామ్‌సంగ్ ఆర్‌అండ్ డి ఇన్‌స్టిట్యూట్ బెంగుళూరు ఆధ్వర్యంలో కర్ణాటకలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల, గీతా శిశు శిక్షణ సంఘ (జీఎస్ఎస్ఎస్) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, మైసూర్‌లో శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ గ్లోబల్ సిటిజన్ షిప్ ప్రోగ్రామ్, శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ (ఎస్ఐసీ)ను ప్రారంభించింది. ఈ చొరవ స్టెంలో లింగ సమానత్వాని పెంపొందించడానికి, సాంకేతిక పరిజ్ఞానంలో కొత్తతరం మహిళా నాయకులను ప్రోత్సహించడానికి శామ్‌సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది.

## తెలుగు గొప్పతనాన్ని చాటండి

**కవిటి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కవిటి కళ్యాణి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు తల్లి వేషధారణలో విద్యార్థిని ఏర్పాటు చేసి అనంతరం తెలుగు టీచర్ బిందు మాధవి విద్యార్థులకు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని తెలియపరిచారు. అలాగే తెలుగులో ఉన్న గుణింతాలు, వాటి ప్రాముఖ్యత గూర్చి తెలియజేశారు. చిన్నప్పటి నుంచి స్పష్టంగా తెలుగు నేర్చుకోవడం వల్ల ఇతర భాషలలో కూడాను ప్రావీణ్యం సంపాదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాణి, సంతోష్, సంధ్య, శ్రావణి, శ్రావ్య, శ్రీదేవితో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ల ఉత్సవాల్లో కళింగ కోమటి కోలాటం

**కంచిలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



మందసలో గల వాసుదేవ పెరుమాళ్ల స్వామి బ్రహ్మోత్సవాల్లో కంచిలి పట్టణ కళింగ కోమటి మహిళా కోలాటం కమిటీ నృత్యం చేసి పలువురిని ఆకట్టుకున్నారు. ప్రతి ఏటా జరుగుతున్న ఉత్సవాల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కమిటీ సభ్యులు జరుపుతున్నారు. వారి కోరిక మేరకు కంచిలి కళింగ కోమటి మహిళా సభ్యులు కోలాటం చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు.

## కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన నేతలు



**కంచిలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

కంచిలి మండలం జె.బెల్లుపడ పంచాయతీ గ్రామనికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత ఓబినింటి కృష్ణమూర్తి (68) ఇటీవల కిడ్నీ వ్యాధితో ఆకస్మిక మృతి చెందారు. బాధిత కుటుంబానికి కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ ఎఎంసి చైర్మన్ లడ్డుకేశవ పాత్రో, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుగ్గాశి ధర్మారావు, స్థానిక సర్పంచ్ అయిధం జయరాం, ఎంపీటీసీ ప్రతినిధి మెండా ప్రకాశరావు, కొరికాన వెంకట్, ఇప్పిలి నీలయ్య తదితర గ్రామ పెద్దలు, యువకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సీతయ్య ఫౌండేషన్‌ను సందర్శించిన జిల్లా వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి కవిత

**కంచిలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండపల్లి సమీపంలో గల సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంను జిల్లా వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శ్శాఖ అధికారిణి కె.కవిత శుక్రవారం సందర్శించి అక్కడ ఆశ్రయం పొందుతున్న వయోవృద్ధులకు, అనాధలకు అందుతున్న సేవలు, మౌళిక వసతులు కల్పన పరిశీలించారు. వయోవృద్ధులతో నేరుగా మాట్లాడి యోగక్షేమాలను మరియు వారి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. రోజువారి పౌష్టిక ఆహారం, వైద్యులు సందర్శన, త్రాగునీరు, పరిశుభ్రత, ఇతర వసతులను పరిశీలించారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు రఘువర్మకి వేసి గెలిపించాలని క్యాంపెయిన్

**నరసన్నపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ ఓటు పాకలపాటి రఘువర్మకి మద్ధతుగా ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఇచ్చి అఖండ మెజార్టీతో గెలిపించవల్సిందిగా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఏపీటిఎఫ్ ప్రతినిధులు, శ్రీకాకుళం జిల్లా అప్స టీం ఆధ్వర్యంలో జిల్లాలో గల అన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల డైరెక్టర్లు ప్రిన్సిపాళ్లు పలు విద్యాసంస్థల్లో క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలాకి మండలం ఏపీటీఎఫ్ అధ్యక్షులు చింతాడ ధర్మారావు, పి.నరసింహమూర్తి, బొంతల సింహాచలం జిల్లా అప్స సభ్యులు మెట్ట జనార్ధనరావు, ఇలపండ గణపతి, మామిడి సత్యనారాయణ, ఈగల వేణుగోపాలరావు, వెలమల భాస్కరరావు, బైరి రామదాసు, ఇప్పిలి రవికుమార్, బాడాన అసిరినాయుడు పాల్గొన్నారు.

## 'పేదరిక నిర్మూలన'లో విజేతలు వీరే

**వీరఘట్టం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



పేదరిక నిర్మూలన అనే అంశంపై శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన వివిధ పోటీల్లో మండల స్థాయిలో విజేతలుగా నిలిచి జిల్లాస్థాయికు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరునాయుడు, ఆర్.ఆనందరావులు విలేకర్లకు తెలిపారు. ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. పెయింటింగ్ విభాగంలో జూనియర్లకు సంబంధించి సిహెచ్.ఆరాధ్య (నడిమికెల్ల), సీనియర్లకు సంబంధించి జి.అశ్రిత (నర్సిపురం గోర) వ్యాసరచన పోటీల్లో జూనియర్లకు సంబంధించి జి.మోహన్‌నాయుడు (కిమ్మి), సీనియర్లకు సంబంధించి కె.సుశ్మిత (నర్సిపురం గోర) డిబేట్ విభాగంలో జూనియర్లకు సంబంధించి వి.మేధా ప్రజ్వల (కంబరవలస) సీనియర్లకు సంబంధించి ఎం.చారుశ్రీ (నడిమికెల్ల) విద్యార్థులు విజేతలుగా నిలిచారని వీరందరూ శనివారం జిల్లా కేంద్రం పార్వతీపురంలో జరుగు జిల్లాస్థాయి పోటీలకు హాజరు కావల్సిందిగా ఎంఈఓలు కోరారు.

## ప్రభుత్వ పెన్షన్‌దారుల అధ్యక్షులుగా సుబ్బారావు

**సీతంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



పార్వతీపురం మన్యం జిల్లా ప్రభుత్వ పెన్షన్‌దారుల అధ్యక్షులుగా కె.సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని జిల్లా ఎన్‌జీఓ అధ్యక్షులు రంగాచార్యులు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ పెన్షన్‌దారుల అధ్యక్షులుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల అభినందించారు. పెన్షన్‌దారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తన సేవలను అందజేయడం జరుగుతుందన్నారు. ఏ.మన్మధరావు, అప్పారావు, కాంతారావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు



**కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం, ఫేర్వెల్‌కు ప్రిన్సిపాల్ వి.జగదీష్‌కుమార్, జెడ్పీహెచ్ స్కూల్ హెచ్‌ఎం సీత రామినాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు. గత సంవత్సరం కళాశాలలో మంచి ప్రతిభ కనబర్చిన సిరివెన్నెల, సరిత, మీనాక్షిలకు ప్రైజ్ మనీ ఇచ్చారు. (ప్రభాతవార్త-కంచిలి )**

## తొగరాం డిగ్రీ కళాశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం



**ఆముదాలవలస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అంటే శ్రీకృష్ణదేవరాయులు లాంటి గొప్ప కవి చెప్పారన్నారు. తెలుగు ప్రాచీనమైన భాష అని చెప్పారు. ఆముక్త మాల్యద సంస్కృతి కావ్యాన్ని తెలుగులో రచించారన్నారు. తెలుగు భాషకు లిపిని కనుగొన్నది గిడుగు రామ్మూర్తి పంతులని ఆయన కూడా శ్రీకాకుళం జిల్లాకు చెందినవారేనన్నారు. దేశంలో హిందీ తర్వాత తెలుగు భాషను మాట్లాడేవారు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. అన్ని భాషలను గౌరవించాలని, తల్లి భాష అయిన తెలుగు భాషను మాత్రం ప్రేమించాలన్నారు. తెలుగు వెలుగుతనం గొప్పదన్నారు. తెలుగు భాషను విస్మరిస్తే తల్లిని విస్మరించినట్లేనని అన్నారు. తెలుగు అధ్యాపకులు వావిలపల్లి అచ్యుతరావు మాట్లాడుతూ 11వ శతాబ్దంలో రాజరాజ నరేంద్రుడు ఆధ్వర్యంలో నన్నయ, తిక్కన, ఎర్రన సంస్కృతంలో ఉన్న ఇతిహాసాలను తెలుగులో అనువదించారన్నారు. బమ్మెరపోతన భగవతాన్ని తెలుగులో అనువదించారన్నారు. ముఖ్య అతిథి విశ్రాంతి సాంస్కృతిక అధ్యాపకులు నక్క దామోదరరావు మాట్లాడుతూ మారుతన్న పరిస్థితుల్లో తెలుగు కనుమరుగు అవుతుందని అటువంటి తెలుగును కాపాడుకోవల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. శ్రీశ్రీ, జాషువ, గురజాడ అప్పారావు లాంటి మహాకవులు తెలుగు భాషకు పునాదులు అన్నారు. జిల్లాకు చెందిన ఆచార్య రోణంకి అప్పలస్వామి బహుభాషా కోవిదుడని చెప్పారు. నేడు ఆధునిక పోకడలు పేరిట తెలుగు భాష అడుగంటుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన సమాజానికి విద్యార్థులు పురోహితులని చెప్పారు. నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమల్లోకి వచ్చిందని విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు దృష్టి సారించాలన్నారు. సాంకేతికతను మంచికి వినియోగించాలని చెడుకు వినియోగించరాదన్నారు. దురాచారాలకు దూరంగా ఉండి వీరేశలింగం పంతులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. తల్లిదండ్రులను గౌరవించాలని సంస్కృతి సంప్రదాయాలు ఎక్కడైతే అడుగంటుతాయో అటువంటి సమాజం భ్రష్టు పడుతుందన్నారు. తెలుగు నుడికారం అమ్మ మమకారం లాంటిది అన్నారు. వివేకానంద స్ఫూర్తితో విద్యార్థుల్లో చైతన్యం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.పైడితల్లి, అధ్యాపకులు పి.రామారావు, వి.అచ్యుతరావు, పి.సీతారాం, బి.శ్రీనివాసరావు, వై.రమణమూర్తి, బి.రవిబాబు, పి.శ్రీనివాసరావు, ఆర్.చంద్రశేఖర్, టి.హారిక,టి.శ్రీనివాసరావు, కాశీరత్నం, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు కనబడాలి... తెలుగు వినబడాలి

**కొత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



తెలుగు రాష్ట్రాల్లో తెలుగు కనబడాలని, తెలుగు వినబడాలని పాత పొన్నుటూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం గుర్రాల కృష్ణారావు అన్నారు. ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాత పొన్నుటూరు ఎంపియుపి పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఇతర భాషలను గౌరవిస్తూనే మన మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని కృష్ణారావు అన్నారు. ఈ మేరకు పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులగా పని చేస్తున్న బొమ్మాళి నాగేశ్వరరావును ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులంతా ఘనంగా సన్మానించారు. అనంతరం తెలుగు అంశాలపై నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఏడవ తరగతి విద్యార్థిని లంక చాందినికి జ్ఞాపికను బహుకరించి సత్కరించారు. తన రచనలను ప్రచురించియున్న హంసవాహిని అనే సంకలనాలను కుదమ తిరుమలరావు ఉపాధ్యా యులందరికీ బహుకరించారు. తదుపరి మిఠాయిలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుర్రాల కృష్ణారావు, ఉపాధ్యాయులు అందవరపు రాజేష్, బూడిద సంతోష్‌కుమార్, పైసక్కి చంద్రశేఖరం, ఇసై సౌజన్యవతి, బొమ్మాళి నాగేశ్వరరావు, కుదుమ తిరుమలరావులు పాల్గొని వీరంతా ప్రసంగించారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**




అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాంతినికేతన్ స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు పద్మజ మహాపాత్రోను సన్మానించారు. మేనేజర్ కేసీ పూరి, సురేఖ, సునీత, శంకర్, శాంతి, శ్రీధర్, శ్రీకర్, హార్షవర్ధన్‌రెడ్డి, జ్యోత్స్న పాల్గొన్నారు.కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవ వేడుకలు జరిగాయి. హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు వేషధారణలో అలరించారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ శివ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పట్నాయక్, మోహరావు, సంతోష్, లోకేష్, బృందావన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో ఓపెన్ ఇంటర్ పరీక్ష కేంద్రం మంజూరు




**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

స్థానిక మున్సిపల్ బాలికోన్నత పాఠశాలకు ఓపెన్ ఇంటర్ పరీక్ష కేంద్రం మంజూరైంది. ఈ మేరకు డీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 3 నుంచి 15 వరకు పరీక్షలు జరుగుతాయి. ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికార సమితి చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను కలిసి ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్ పరీక్ష కేంద్రాలు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కృషి మేరకు పరీక్ష కేంద్రం మంజూరు కావడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెండు ఎక్సైజ్ కేసులు నమోదు

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు నమోదైనట్లు సీఐ దుర్గాప్రసాద్ చెప్పారు. బోర్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ జీవీ రమణ ఆధ్వర్యంలో దాడులు జరిపి రెండు నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసులు నమోదు చేశారు. 25 టిన్‌బీర్లు, రెండు ఒడిశా విస్కీ బాటిళ్లను స్వాధీనపర్చుకున్నట్లు చెప్పారు. అలాగే ఈదుపురంలో ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో దాడులు జరిపి పది మద్యం సీసాలతో కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## జీఎస్టీలో 'పొదిలాపు'కు ఉత్తమ అవార్డు

**వీరఘట్టం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



మండలంలోని కంబర గ్రామానికి చెందిన పొదిలాపు రవికుమార్ ఒరిస్సా రాష్ట్రంలోని రాయగడలో జీఎస్టీని ప్రభుత్వానికి సక్రమంగా చెల్లింపులు జరిపినందుకు గాను జాతీయస్థాయిలో బెస్ట్ అవార్డును కేంద్ర సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట టాక్సెస్ మరియు కస్టమ్స్ స్పెషల్ సెక్రటరీ, చైర్మన్ సంజయ్‌కుమార్ అగర్వాల్ ప్రకటించారు. రవికుమార్ ఒరిస్సా రాష్ట్రంలోని రాయగడలో బాలాజీ కాటన్ కార్పోరేషన్‌కు ప్రొప్రైటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఒరిస్సా రాష్ట్రంలో సక్రమంగా జిఎస్టీని నిజాయితీగా చెల్లిస్తున్నందుకు ఈయనకు అవార్డును ప్రకటించింది. జీఎస్టీని చెల్లించకుండా ఎలా తప్పించుకోవాలో, ప్రభుత్వానికి ఎలా గండి కొట్టాలో చూస్తున్న ఈ రోజుల్లో నిజాయితీగా ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో సొమ్ములు చెల్లించడం పట్ల ఉన్నతాధికారులు గుర్తించి రవికుమార్‌కు అవార్డు ప్రకటించింది. ఈయనకు అవార్డు రావడం పట్ల మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ పొదిలాపు విజయరమణి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కె.లలిత కుమారి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## సాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలి

**పాలకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**




సాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని, బడ్జెట్‌లో పదివేల కోట్లు కేటాయించి మండల అభివృద్ధికి తోడ్పడే విధంగా నిధులు సమకూర్చాలని శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కమిటీ నాయకులు దవల రమణారావు మాట్లాడుతూ, జంజావతి ఆడారిగడ్డ, పెద్దగడ్డ వెంగళరాయి, తోటపల్లి గుమ్మడిగడ్డ పాలగడ్డ, జంపర్‌కోట తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. సాలూరు పాలకొండ కురుపాంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. డివిజన్ కేంద్రానికి తాగునీరు లేదని నగర పంచాయతీలో జనాభా పెరిగిన నీటి సరఫరా పెరగలేదని అన్నారు. రైతుబజార్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.రాము, లక్ష్మణరావు, రమేష్, హారిక, భానుచంద్ర, చంప తదితరులు ఉన్నారు.



# శ్రీకాకుళం వార్త

## ఈ రహదారికి లేదా మోక్షం!

### గుంతలతో నిండిన సంతబొమ్మాళి-కోటబొమ్మాళి రహదారి -మంత్రి అచ్చెన్నాయుడు చొరవ చూపాలని స్థానికులు విజ్ఞప్తి

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



గత పాలకులు నిర్లక్ష్యానికి సంతబొమ్మాళి మండలంలోని పలు గ్రామీణ రహదారి చూసిన గుంటలు, గోతులే దర్శనం ఇస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి మరమ్మతులకు నోచుకోని పలు రహదారులు పాదచారులకు సైతం దడ పుట్టిస్తూ దారుణంగా తయారయ్యాయి. నిత్యమూ రద్దీగా ఉండే సంతబొమ్మాళి–కోటబొమ్మాళి, రహదారి పూర్తిగా పాడయ్యింది. కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం వరకు రహదారిలో గుంటలను తప్పించబోయి వాహన చోదకులు నిత్యము ప్రమాదాలకు గురవుతున్నారు. సంతబొమ్మాళి నుంచి పాలేశ్వర స్వామి ఆలయం మధ్యలో పాదచారులు కూడా నడవలేని దుస్థితి నెలకొంది. అలాగే చిన్న ఖానాల వద్ద, పెద్దగోతులు ఏర్పడ్డాయి. ఈ రహదారి వెంబడి మూలపోర్టుకు గ్రావెల్, ఇసుక, రాళ్ల లోడ్లుతో భారీ వాహనాలు తిరగడంతో మరింత దారుణంగా తయారయ్యాయి. గత ప్రభుత్వం హయాంలో స్థానిక నాయకులు పోర్టు పనులు కోసం ఈ రహదారి వెంబడి భారీ వాహనాలు నడిపి సొమ్ము చేసుకున్నారే తప్ప పాడైన రోడ్డును బాగు చేయలేదని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ఈ రహదారి ఇంత దారుణంగా ఉన్నా ఆర్‌అండ్‌బి అధికారులు కనీసం గోతులు కప్పే ప్రయత్నం చేయలేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. కాగా ఈ రహదారిపై సీతన్నపేట వద్ద మురికినీరు రహదారిపైకి వస్తుండడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోటబొమ్మాళి మేజర్ పంచాయతీలోని సీతన్నపేటలో ప్రధాన రహదారి సిమెంట్ రోడ్డు వేసినప్పటికీ మురికి కాలువలు లేకపోవడంతో మురికినీరు మెయిన్‌రోడ్డుపైకి వచ్చి నిత్యం బురదగుంటను తలపిస్తుంది. పంచాయతీ అధికారులు రోడ్డుపైకి వస్తున్న మురుగునీటిని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పలుమార్లు పత్రికలు ఈ రోడ్డు దుస్థితిని వెలుగులోకి తెచ్చిన సంబంధిత శాఖ అధికారులతో కనీస చలనం కూడా లేదు. అతి దారుణంగా తయారైన ఈ రోడ్డు కోసం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవ చూపి స్పందించి గోతులు పడ్డ చోట కనీసం మరమ్మతులు జరిపించాలని రెండు మండలాల ప్రజలు, పలువురు వాహన చోదకులు, ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎంపీడీఓ

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



మండలంలో నౌపడ గ్రామంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఎంపీడీఓ జయంత్‌ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు మురికి కాలువల్లో పూడికతీత పనులు ఎప్పటికి కప్పుడు నిర్వహించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పాడ ఉమాపతి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## రుద్రపేట రహదారికి చర్యలు చేపట్టండి

**పాలకొండ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



పాలకొండ మండల వెలగవాడ గ్రామం నుంచి రుద్రపేట రహదారి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అభ్యుదయ రైతు కండపు ప్రసాదరావు పాలకొండ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం కోరారు. రుద్రపేట రహదారి గోతులమయంగా తయారైందని అన్నారు. 25 సంవత్సరాలుగా రహదారి అధ్వాన్నంగా ఉండడంతో అవస్థలు పడుతున్నామని తెలిపారు. ఈ రోడ్డు అభివృద్ధికి 45 లక్షల రూపాయలు మంజూరు చేశారు. నేటికీ పనులు చేపట్టకపోవడం రుద్రిపేట ప్రజలకు నిరాశ ఎదురైందన్నారు. వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలు ఆశలు నెరవేర్చాలని కోరారు. అలాగే 1200 ఎకరాలకు సాగునీరు అందించే నరసింహా చెరువు పూడికతతో నిండి ఉండడం వల్ల రైతులకు సాగునీరు అందక రైతులు నష్టపోతున్నారని చెరువు లోతు చేసి రైతులకు సాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కండపు ప్రకాష్, కండపు చైతన్య కుమార్ ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘువర్మను గెలిపించండి

**పాలకొండ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల పరిశీలకులు గురవాన నారాయణరావు కోరారు. శుక్రవారం పాలకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన పాలకొండలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీడీపీ తరపున ఎన్నికల పరిశీలకులుగా గురవాన నారాయణరావు పాల్గొని మాట్లాడుతూ జాతీయ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 27వ తేదీన జరగబోవు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పాకలపాటి రఘువర్మని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. రఘువర్మ ఉపాధ్యాయ సమస్యలపై స్పందించి పోరాడే యెధుడు, ఉపాధ్యాయ సమస్యలపై స్పందించి పోరాడే యోధుడు, ఉపాధ్యాయ సమస్యలపై చట్ట సభలో గళం వినిపించి పరిష్కారం కోసం పని చేసే నిత్య శ్రామికుడని అన్నారు. పెద్దకాపు వీధి హైస్కూల్‌లో ప్రచారం చేశారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ఖండాపు వెంకటరమణమూర్తి, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు వారాడ సుమంత్‌నాయుడు, మాజీ పాలకొండ టీడీపీ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ సీనియర్ టీడీపీ నాయకులు డాక్టర్ సిఎల్ నాయుడు, మాజీ ఎంపీపీ సవర కుంపి, నగర పంచాయతీ కౌన్సిలర్ ప్రతినిధి, చైర్మన్ అభ్యర్థి ఆకుల కుమార్, సర్పంచ్‌లు వావిలపల్లి రమణలు పాల్గొన్నారు.

## రాబోవు మెగా డీఎస్సీ 2024లో ప్రాధాన్యత మార్కులు కేటాయించాలి

**జలుమూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



శ్రీకాకుళం జిల్లా సమగ్ర శిక్షలో వివిధ విభాగాల కింద సిఆర్‌ఎంటి, ఎంఐఎస్, డిటీపీ, ఐఈఆర్‌టి, అకౌంటెంట్, పిఆర్‌టి, మెసెంజర్‌లుగా గత 13 సంవత్సరాల నుంచి పని చేస్తున్నాం. అయితే గత ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకపోగా హెచ్‌ఆర్ పాలసీ, ఎంటిఎస్ వంటి ఉద్యోగ భద్రత అంశాలు అమలు చేయకపోగా పని ఎక్కువ జీతం తక్కువ అన్న ధోరణితో ఉద్యోగస్తులతో పని చేయించుకుంటుంది. రాబోవు మెగా డీఎస్సీ 2024 నందు ప్రాధాన్యత మార్కులు సంవత్సరానికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైంది. ఈ కార్యక్రమంలో సిఆర్‌ఎంటి వైకుంఠరావు మాట్లాడుతూ గతంలో డిఎస్సీ 2012, 2014, 2018 గ్రామ సచివాలయ ఉద్యోగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ అన్ని అర్హతలు ఉన్నా సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎలాంటి వెయిటేజ్ మార్కులను కేటాయించలేదు. కావున మా మీద దయ ఉంచి రాబోవు మెగా డీఎస్సీ నందు వెయిటేజ్ మార్కులు కేటాయించాలని కోరడమైంది. నేటి ప్రభుత్వం మా విజ్ఞప్తులు విస్మరిస్తే కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్తు అంధకారం అవుతుంది. ఎలాంటి ఆర్థిక పురోగతి లేదు. ఎలాంటి మెడికల్ బెనిఫిట్స్ లేవు. ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు. కావున తప్పనిసరిగా వెయిటేజ్ కావాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేయడమైంది. ఈ కార్యక్రమంలో సిఆర్‌ఎంటిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, ఐఆర్‌టి టీచర్లు, మెసెంజర్స్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**సీతంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకరరావు మాట్లాడుతూ మాతృభాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు విజయలక్ష్మి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## రైలు కింద పడి గుర్తు తెలియని వృద్ధుడు మృతి

చీపురుపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



చీపురుపల్లి రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని రైల్వే పోలీసులు కనుగొన్నారు. రైల్వే ఎస్.ఐ మధుసూదనరావు కథనం మేరకు మృతునికి సుమారు (62) పైబడి ఉంటుందని, అతని షర్టు కాలర్ పైన ఆర్.ఆర్.ఆరాధన టైలర్స్ ఎస్.పురం అనే విరుసామా ఉందని ఎస్.ఐ వివరించారు. శ్రీకాకుళం నుంచి సికింద్రాబాద్ ప్రయాణం చేసేందుకు గురువారం మధ్యాహ్నం జనరల్ టిక్కెట్ చీపురుపల్లిలోని తీసుకున్నట్లు మృతుని వద్ద లభించిందన్నారు. స్థానికుల కథనం మేరకు రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లోనే మృతుడు మద్యం సేవించి తిరిగేవాడని, ప్రమాదవశాత్తూ జారిపడగా, రైలు నుంచి జారి మృత్యువు పాలయ్యాడా అన్నది విచారణ జరుపుతున్నామన్నారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతునికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి రెండు రోజులు పాటు మృతదేహాన్ని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్రీజర్‌లో ఉంచనున్నామని ఈ సందర్భంగా ఎస్.ఐ వివరించారు.

## మామిడి జీడి పంటలపై మంచు ప్రభావం : ఆందోళనలో రైతులు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఈ ఏడాది మామిడి, జీడి పంటలపై మంచు ప్రభావం తీవ్రంగానే ఉంది. పగటిపూట ఉష్ణోగ్రత ఎక్కువగానే ఉన్నా తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతం నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు దట్టంగా మంచు కురుస్తుంది. గత డిసెంబర్ నెల నుంచి ఇప్పటి వరకు రెండు నెలలుగా తీవ్రస్థాయిలో మంచు కురుస్తుండటంతో మామిడి, జీడి పంటలపై ప్రభావం పడటంతో దిగుబడిపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క మంచు ప్రభావం నుంచి మామిడి, జీడి పూతలను సంరక్షించుకునేందుకు సంబంధిత ఉద్యానవనశాఖాధికారులు నుంచి సూచనలు తీసుకుని అన్ని చర్యలు చేపడుతున్నా మామిడి పూత మాడిపోతుంది, రాలడం జరుగుతుందని అయితే జీడి పంటపై అంతగా మంచు ప్రభావం ఉండదని మామిడి పంటపై ఎక్కువగా మంచు ప్రభావం ఉంటుందని అధికారుల నుంచి సమాచారం ముఖ్యంగా మండలంలోని బొడ్డవర ప్రాంతంలో ఎక్కువ మంచు ప్రభావం కనిపిస్తుంది. ఎందుకంటే బొడ్డవర ప్రాంత అరుకు ఏజెన్సీ ప్రాంతానికి సమీపంలో ఉండటంతో మంచు ఎఫెక్ట్ ఉంటుందని తెలుస్తుంది. ఇదే విషయాన్ని ఉద్యానవనశాఖాధికారిణి అనిత దృష్టికి తీసుకెళ్లగా మామిడి పంటపై మంచు ప్రభావం ప్రభావం ఉన్నప్పటికీ రైతులు పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని లేకపోతే మరింత దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. ముందుగా రైతులు ఫ్రూట్ కవర్ల కోసం సూచనలు కోసం ఉద్యానవనశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఉద్యానవనశాఖాధికారి అనిత తెలిపారు. ఏదిఏమైన ప్రస్తుతం మంచు ప్రభావంతో పంట దిగుబిపై మామిడి రైతుల్లో అప్పుడే ఆశలు సన్నగిల్లుతున్నాయి.

## తరగతులు విలీనంతో విద్య వ్యవస్థ కుంటిపడుతుంది

కురుపాం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



3,4,5 తరగతులు గల ప్రాథమిక పాఠశాల నుంచి ప్రైమరీ పాఠశాలలకు ఆ తరగతుల విద్యార్థులను విలీనం చేయడం వలన తీవ్రమైన విద్యా వ్యవస్థ కుంటి పడుతుందని ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంటికుప్పల రామకృష్ణా రావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 3,4,5 తరగతులు విలీనం చేయడం వల్ల చాలా ఇబ్బందులకు గురై విద్యకు దూరమవు తారన్నారు. 1,2 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్కూల్ వెళ్లలేక, చదవలేక పిల్లలు డ్రాపౌట్స్‌గా మిగిలిపోతారన్నారు. పక్క ఊరు వెళ్లాలంటే పిల్లలకు చాలా కష్టంగా ఉంటుంది అలాగైతేనే డ్రాపౌట్ ఎక్కువగా అవుతారని వారు ఈ విద్యా వ్యవస్థపైన ఇటువంటి కార్యచరణ ఆపలంటిస్తే పూర్తిగా విద్య వ్యవస్థ అనేది కుంటుపడుతుందని చదువుకోవాలని తపన ఉన్న విద్యార్థులకు విద్య దూరమవ్వు తుందన్నారు. మండలంలో వలంటీర్ల నుంచి లంకజోడు గ్రామానికి వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్కూల్‌కి వెళ్లాలంటే పిల్లలకు ఇబ్బందిగా ఉంటుందని అలాగే చప్పగొత్తిలి నుంచి పెద్ద గొత్తిలి వెళ్ళాలంటే చాలా కష్టంగా ఉంటుంది. కాబట్టి విలీనం చేయవద్దని గిరిజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పిల్లల తల్లిదండ్రులతో పాటు, గిరిజన సంఘాల ద్వారా పెద్దఎత్తున ఎంఈఓ ఆఫీస్ కలెక్టర్ ఆఫీస్, ఐటిడిఎ పివో ఆఫీసుల్లో వద్ద ధర్నా ప్రభుత్వానికి నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.సీతారాం, రొబ్బ లోవరాజు, ఆరిక చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉపాధ్యాయుడు కన్నుమూత

గరివిడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని కొండదాడి ప్రాథమికోన్నత పాఠశాలలో విధి నిర్వహణలో ఉన్న ఎంటిఎస్ టీచర్ గొరజాన రమణారావు శుక్రవారం ఉదయం కన్నుమూశారు. పాఠశాలలో ప్రార్థన గీతం అనంతరం ఆయన బాత్‌రూమ్‌కి వెళ్లిన కొద్ది క్షణాల్లో గుండెపోటుతో ఆకుపులు బాసారు. 1998 డిఎస్సీ బ్యాక్ కి చెందిన రమణరావు 2023లో కొండదాడి ప్రాథమికోన్నత పాఠశాలలో మినిమం టైం స్కేల్ టీచర్‌గా నియామకమయ్యారు. అంతకుముందు గరివిడి భవిత కేంద్రంలో ఐఈఆర్‌టీగా విధులు నిర్వహించేవారు. గొరజాన మృతితో ఆయన స్వగ్రామమైన శేరీపేటలో విషాదం అలుముకుంది. రమణారావు ఆకస్మిక మృతి పట్ల యుటిఎఫ్, ఎపిటిఎఫ్, పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్ర దిగ్భ్రాంతికి గురై ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. మృతి చెందిన ఎంటిఎస్ ఉపాధ్యాయుడు గొరజాన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే ఆర్థికసాయం అందివ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎ.ఎస్.శ్రీనివాస్ ఉపాధ్యాయ సంఘాలు తరపున ప్రభుత్వానికి కోరారు. రమణారావు మృతిపట్ల మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, పలువురు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు.

## టిబి నిర్మూలనకు వంద రోజులు ప్రణాళిక



రామభద్రపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలో ఆరికతోట గ్రామంలో పిహెచ్‌సిని సచివాలయానపిన వరల్డ్ కన్సల్టెన్టెవ్ డాక్టర్ ప్రియదర్శిని సందర్శించారు. క్షయవ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం వంద రోజులు ప్రణాళిక మంచి ఫలితాలు ఇస్తుందని ఈ వ్యాధిపై అవగాహన ప్రజలలో పెంపొందించుకోవడానికి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. వ్యాధి లక్షణాలు గుర్తించడం దానికి అందుబాటులో ఉన్న పరీక్షలు నిర్వహించడం ద్వారా టీబీ వ్యాధి నిర్మూలనపై విస్తృతంగా ప్రసారం చేస్తున్నామన్నారు. రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రల పరిధిలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో జనబాగి దారి సదస్సులు నిర్వహించి 413 పైగా వాల్లరాబుల్ పాపులేషన్ స్కానింగ్ చేసి పరీక్షలు చేయడం 220 మందికి టడు నాట్ ద్వారా పరీక్షలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వచ్చే నెల 17న విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే క్షయవ్యాధిపై ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. మెడికల్ అధికారి డా.దీపక్ పాల్గొన్నారు.

## జిల్లా కమిటీ సెక్రటరీగా గోవింద్ ఎంపిక

దత్తిరాజేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



వైఎస్సార్ సిపి పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో వైసిపి పార్టీని బలోపేతం చేసేందుకు అదిస్టానం జిల్లా కమిటీలను నియమించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లా కమిటీలో సెక్రటరీ యాక్టివిటీగా ఎంపిక చేశారు. జిల్లా పెద్దలు బొత్స సత్యనారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, గజపతినగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఆశీస్సులతో నన్ను ఎంపిక చేశారు. నా మీద నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తి బాద్యత తీసుకుని పార్టీకి కష్టపడి పని చేస్తానన్నారు. నాకు ఈ పదవి ఇచ్చిన మా ఎమ్మెల్యే అప్పలనర్సయ్యకి అభినందనలు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపిడిఓ పరిశీలన



మక్కువ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని శంబర మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాల, హెచ్.ఎస్ పాఠశాలను ఎంపిడివో స్వరూపారాణి సందర్శించారు. పాఠశాల విద్యార్థులకు వండిన మద్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం విద్యార్థులు పఠాన సామర్థ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. సిబిల్లి పెద్దవలస గ్రామ పంచాయతీలో వివిధ రకాల సర్వేలను, సూర్యఘర్ యోజన సర్వేను వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ను పరిశీలించారు.

### నేడు సర్వసభ్య సమావేశం

స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో నేడు సాదారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు డిడి స్వరూపా రాణి తెలిపారు. ఉదయం 10.30 గంటల సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు.

## ప్రజాసంక్షేమం, పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యం

విజయనగరం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి

కోరుకొండ పాలెం గ్రామం నుంచి కుప్ప రాంబబు నేతృత్వంలో 80 కుటుంబాలకు చెందిన వాళ్లు జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో సోమవారం వైకాపా నుంచి జనసేన పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, నిజాయితీ, ప్రజాస్వామ్యంపా గౌరవం ఉన్నటువంటి పవన్ కల్యాణ్ లాంటి నాయకులు ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో చాలా అరుదన్నారు. ఆయన నాయకత్వంలో పని చేయడం అదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వ పాలన చాలా బాగుందన్నారు. అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నూతన ఆలోచనలతో గత పదేళ్లలో ఎన్నో దారుణాలు చూసిన ప్రజలు నేడు కూటమి ప్రభుత్వ పాలనలో స్వేచ్ఛగా తమ సమస్యలను చెప్పమని పరిష్కరించుకోగలుతున్నారని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయని వెల్లడించారు. ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్‌శాఖ పని చేస్తోందని, అంతేకాకుండా రాష్ట్రంలో అవినీతి లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వ్యాఖ్యానించారు. రూపాయి లంచం లేకుండా, సిఫారుసలు లేకుండా బదిలీలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ప్రజారోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలి

పార్వతీపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త




ప్రజారోగ్యమే ధ్యేయంగా ఆరోగ్య కార్యక్రమాలు పక్కాగా అమలు చేస్తూ, మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యఆరోగ్యశ్శాఖ అధికారి డాక్టర్ ఎస్.బాస్కరరావు పేర్కొన్నారు. ఆరోగ్య పర్యవేక్షకులకు శుక్రవారం ఎన్జీఓ భవనంలో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ బాస్కరరావు పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. అసాంక్రమిక, దీర్ఘకాలిక వ్యాధులు గుర్తించేందుకు చేపడుతున్న ఎన్సీడి 3.0 సర్వే పారదర్శకంగా నిర్వహించి రక్తపోటు, మధుమేహం, హృద్రోగ సమస్యలు, క్యాన్సర్ తదతర వ్యాధి లక్షణాలు గుర్తించడంపైఔ దృష్టి సారించాలన్నారు. వ్యాధి గ్రస్తులకు సకాలంలో తగు చికిత్స అందించాలని అందకు గల కారనాలపై విశ్లేషించి ఆహారపు అలవాట్లు, జీవనశైలిపై అవగాహన కల్పించడం ద్వారా ఏ మేరకు వారి ఆరోగ్య మెరుగు పడుతుందో పర్యవేక్షణ చేయాలన్నారు. ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ తప్పనిసరి అని పేర్కొన్నారు. సిబ్బంది సమన్వయం లోపం లేకుండా పని చేస్తూ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశలంలో డిఐఓ డాక్టర్ ఎం.నారాయణరావు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి.జగన్మోహనరావు, డాక్టర్ ఎం.వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం : ఎమ్మెల్యే

గరుగుబిల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



టమాట పంట పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం టమాటా పంటకు గిట్టుబాటు ధర లేని కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం టమాటా పంటను కొనుగోలు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి టమాటా పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతు బజార్ల ద్వారా విక్రయించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని తెలిపారు. టమాటా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల టీడీపీ కన్వీనర్ అక్కినేని మధుసూధనరావు, తెలుగుదేశంపార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమనాయుడు, మరడాన తవిటినాయుడు, ద్వారపురెడ్డి సత్యనారాయణ, కోట భరత్‌కుమార్, మరడాన సింహచలంనాయుడు, బొత్స జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలపై పోలీసులు దాడి ముగ్గురు అరెస్టు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని సంతపేట గ్రామంలో దుర్గమ్మ తల్లి తీర్థం దగ్గరలోని కళ్లాల్లో కోడి పందాలు ఆడుతున్న వారిపై ఎల్.కోట ఎస్.ఐ నవీన్ పడాల్ సిబ్బందితో దాడి చేసి ముగ్గురు వ్యక్తులను నాలుగు కోడి పుంజులను 3,500 నగదును స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిపై పెట్టి కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధంవాలని ఎమ్మెల్యే పిలుపు

బొబ్బిలి:పి ప్రబవరి 21ప్రభాతవార్త:



జరగబొవు ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) పార్టీవేణులకు పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం బలపరిచిన ఉత్తరాంద్రా ఎమ్మెల్సీ అబ్యర్ధి పాకలపాటి రఘువర్మబలపరిచి గెలిపించేవిధంగా చర్యలు తీసుకోవాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు అవగాహన కల్పించారు. కూటమిపార్టీ బలపరిచిన అబ్యర్ధిని మీరంతా కష్టపడి పని చేసి అత్యదిక మెజార్టీతో గెలిపించేవిదంగా చర్యలతీసుకోవాలని అన్నారు.

## సంగీత, నృత్య కళాశాలను సందర్శించిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విజయనగరం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి :



రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ చైర్పర్సన్ పి.తేజస్వి, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు శుక్రవారం విజయనగరంలోని సంగీత, నృత్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ ఈ కళాశాల పట్ల గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిరక్ష్య వైఖరి అవలంబించిందని, గత ఐదేళ్ల ఎటువంటి సహాయం అందించలేదని విమర్శించారు. అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ సంగీత కళాశాలలో విద్యార్థులకు సింహాచలం చౌల్ట్రీలో భోజనాలు పెట్టేవారని, వైసిపి ప్రభుత్వం సుమారు ఏడాదిన్నరపాటు ఆ విద్యార్థులకు భోజనం కూడా లేకుండా చేసారని, కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంగీత కళాశాల సందర్శనకు తేజస్వి రావడం ఈ కళాశాల అభివృద్ధి పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.

## జగన్ లాంటి విష వృక్షాన్ని జనం నిలువరించాలి: ఎమ్మెల్యే

చీపురుపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



జగన్‌లాంటి విషవృక్షాన్ని జనాల మధ్య తిరగనివ్వకుండా ప్రజలే నిలువరించాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శుక్రవారం చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని మట్టుపెట్టి రాక్షస పాలన కొనసాగించిన జగన్మోహన్‌రెడ్డికి చట్టాల కోసం మాట్లాడే అర్హత లేదన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉండగా మార్చియార్డ్‌లో పర్యటించి చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తికి చట్టాలు ఎలా రక్షణ కల్పిస్తాయని కళా ప్రశ్నించారు. బ్రిటీష్ పాలనలో బ్రిటీష్ దొరల సైతం చట్టాన్ని గౌరవించినప్పటికీ జగన్ దొర మాత్రం చట్టాలను ఉల్లంఘిస్తున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. 78 ఏళ్ల బీహార్ చరిత్ర కూడా తిరగబడే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన కొనసాగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు రౌతు కామునాయుడు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధులు సబ్బిబ సోనియా, హారతి సాహూ, చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మక్కువ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



సిజిఆర్‌ఎఫ్, ఏపి ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 నుంచి మద్యాహ్నం ఒంటి గంటన్నర వరకు సాలూరు సబ్‌డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కారం వేదికను నిర్వహించనున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాగాన గోపాలరావు నాయుడు వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను ఈ పరిష్కార వేదికలో తెలియపరచాల్సిన తెలియపరిచిన విద్యుత్ సమస్యలను పరిష్కరమయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కార కార్యక్రమంలో జిజిఆర్‌ఎఫ్ చైర్మణ బి.సత్యనారాయణ సంస్థ సాంకేతిక భ్యులు బి.సులేఖ, ఆర్థిక సభ్యులు షేక్ బాబర్, డిఈఈ రంగారావు తదతరులు పాల్గొన్నారు.

## నేటి కళాకారులకు బ్రహ్మానందం మాస్టారు ఆదర్శం

### టిడిపి, జనసేన నేతలు రవిశేఖర్, చనమల్లు.. జరజాపుపేటలో రాష్ట్ర స్థాయి నాటక పోటీలు ప్రారంభం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ప్రముఖ నాటక రంగ కళాకారుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారు నేటి కళాకారులకు ఆదర్శమని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో బ్రహ్మానందం స్మారక నాటక పరిషత్ పేరిట రెండు రాష్ట్రాల స్థాయి నాటక పోటీలు గురువారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ప్రారంబించగా, మాస్టారి చిత్ర పటానికి చనమల్లు వెంకటరమణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవిశేఖర్, చనమల్లు మాట్లాడుతూ మరణించిన మాస్టారి పేరిట నాటక పోటీలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సాంప్రదాయం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. నాటక పోటీలు సమాజ తీరు తెన్నులను ప్రతిబింబిస్తాయని అన్నారు. మాస్టారు తన నటనా నైపుణ్యంతో జరజాపుపేటతో పాటు ఈ ప్రాంతానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్మ్మ నారాయణమూర్తి, ఏపిటిఎఫ్ నాయకులు వై.సత్యం, ఎ.సదాశివరావు, డి.ఈశ్వరరావు, రాచర్ల చిన్నికృష్ణ, ఉం ద్రు శ్రీనివాసరావు, కార్యక్రమం నిర్వాహకులు ఈపు విజయ్‌కుమార్, ఆరిపాక శ్రీనివాసరావు, ఆరిపాక రాము తదితరులు పాల్గొన్నారు. తొలి రోజు గురువారం రాత్రి హైదరాబాద్ కళాంజలి కళాకారులు 'రైతే రాజు' నాటికను, కాకినాడ శ్రీ సాయి కార్తీక్ క్రియేషన్స్ కళాకారులు 'ఎడారిలో వాన చినుకు' నాటికను ప్రదర్శించారు. ఈ నాటికల్లో కళాకారుల నటన అందర్ని ఆకట్టుకున్నాయి.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



నెల్లిమర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో మండలంలోని గుషిణి పంచాయితీ చనమల్లుపేటకు చెందిన రైతు చనమల్లు అబద్దం ఆత్మహత్య యత్నం చేశాడు. తన భూమి వివరాలను ఆన్‌లైన్ చేయాలని కోరితే రెవెన్యూ సిబ్బంది లక్షల్లో లంచం అడుగుతున్నారని ఆరోపిస్తూ కార్యాలయం ఎదుటే పురుగు మందు తాగేందుకు ప్రయతి్నంచాడు. అక్కడే ఉన్న కుటుంబీకులు విషయం తెలుసుకుని అతన్ని అడ్డుకుని పురుగు మందు తాగకుండా అటకాయించి మందు డబ్బాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన రెవెన్యూ కార్యాలయంతో పాటు మండలంలో తీవ్ర అలజడి సృష్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుషిని పంచాయితీ చనమల్లుపేటకు చెందిన చనమల్లు అబద్దం అదే గ్రామంలో 1.60 ఎకరాల సాగు భూమి ఉంది. ఈ వివరాలకు సంబంధించి తన వద్ద పాస్ బుక్ ఉందని, అయితే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరగా రెవెన్యూ సిబ్బంది, అధికారులు స్పందించడం లేదని బాధితుడు, వారి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులు తీరు పట్ల అబద్దం ఆత్మహత్యా ప్రయత్నం చేయడం పట్ల అబద్దం కుమారుడు, కుమార్తె, సోదరుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ నమోదు కోసం నెలల తరబడి తిరుగుతున్నా అధికారులు తనను పట్టించుకోవడం లేదని, 3 లక్షల రూపాయిలు లంచంగా ఇస్తేనే నీ పని అవుతుందని విఆర్‌ఓ చెబుతున్నారని బాధితుడు విలేకర్లకు వివరించాడు. అనంతరం కుటుంబీకులు కార్యాలయంలోనికి వెళ్లి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. లంచం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఆ సమయంలో తహసీల్దార్ కార్యాలయంలోనే ఉన్నా బయటకు రాలేదని వారు ఆరోపించారు. ఇందుకు సంబంధించి విఆర్‌ఓ గోవింద్‌ను వివరణ కోరగా తాను లంచం అడిగాననడం అవాస్తవమని కొట్టిపారేశారు. రెండు నెలల క్రితమే తాను ఆ గ్రామానికి విఆర్‌ఓగా వెళ్లానని తెలిపారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి పాకలపాటికే టిడిపి మద్దతు

### పార్టీ పరిశీలకుడు నజీర్ వెల్లడి

నెల్లిమర్ల, పిబ్రవరి 21 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో పాకలపాటి రఘువర్మకు టిడిపి మద్దతు నిస్తూ పార్టీ అధినేతలు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారని ఎంఎల్‌సి ఎన్నికల నియోజక వర్గ ఇన్‌చార్జ నజీర్ వెల్లడించారు. నెల్లిమర్లలోని పార్టీ కార్యాలయంలో ఇందుకు సంబంధించి నియోజక వర్గ స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నజీర్ మాట్లాడుతూ రఘువర్మ గెలుపునకు టిడిపి నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని అన్నారు. ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను స్థానికంగా కలిసి రఘువర్మకు ప్రధమ ప్రాధాన్యత ఓటు పడేలా కృషి చేయాలని సూచించారు., ఈ కార్యక్రమంలో రవిశేఖర్‌తో పాటు ఎన్నికల పరిశీలకుడు పాండ్రంకి జయరాజ్, పార్టీ మండల కమిటి అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు. జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నాయకులు ఆకిరి ప్రసాదరావు, బొంతు వెంకటరమణ, మజ్జి ఆదినారాయణ, కింతాడ కళావతి తదితరులు పాల్గొన్నారు.

# 'ఓ భామ అయ్యో రామ' హరీష్ శంకర్ గెస్ట్ రోల్

వైవిధ్యమైన చిత్రాలలో ప్రేక్షకులను అలరిస్తున్న యువ కథానాయకుడు సుహాస్, మరో అందమైన ప్రేమకథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమ్‌లో ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తూ అందరిని అలరించడానికి సిద్ధమయ్యాడు హీరో సుహాస్. ఓ భామ అయ్యో రామ అనే ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ కథానాయికగా పరిచయమవుతోంది. ఈ సినిమాను



రామ్‌గోధల తన తొలి ప్రయత్నంగా దర్శకత్వం చేస్తున్నారు. వి ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. కాగా ఈ చిత్రంలో ప్రముఖ మాస్ దర్శకుడు హరీష్ శంకర్ ఓ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. సినిమాలో ఆయన గెస్ట్ రోల్ అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ పాత్ర ఆయన చేస్తేనే బాగుంటుందని భావించిన మేకర్స్ హరీష్ శంకర్‌ను ఒప్పించి ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ఇటీవల పూర్తిచేశారు. నిర్మాత మాట్లాడుతూ, సుహాస్ కెరీర్‌కు మైలురాయిగా నిలిచే చిత్రంగా ఇది ఉంటుంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఓ బెస్ట్ క్వాలిటీ సినిమాను అందించబోతున్నాం. ఈ చిత్రంలో సున్నితమైన ప్రేమ భావోద్వేగాలతో పాటు అంతకు మించిన ఫన్ ఉంటుంది. ఈ చిత్రంలోని వినోదం ఆడియన్స్‌ను ఎంతో ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం వుంది. హరీష్ శంకర్ గారు అడ్గగానే మా చిత్రంలో అతిథి పాత్రను చేసినందుకు ఆయన కృతజ్ఞతలు. ఈ వేసవిలో ఓ భామ అయ్యో రామ బెస్ట్ ఎంటర్ టైనర్ చిత్రంగా నిలుస్తుందనే నమ్మకం ఉందిఖ అన్నారు.

అంతేకాకుండా, కథలో మరిన్ని అంశాలను అందించేందుకు సీనియర్ నటి అనితా హాసనందిని మరియు ప్రముఖ నటుడు అలి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక బృందం పనిచేస్తోంది - మనికందన్ సినిమాటోగ్రఫీ చేయగా, రధన్ సంగీతాన్ని అందిస్తున్నారు. భవిన్ షా ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టగా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్‌ను సమకూరుస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం 2025 వేసవి లో ప్రేక్షకుల ముందుకు రానుంది. నటీనటులు: సుహాస్, మాళవిక మనోజ్, అనితా హాసనందిని, అలి, బబ్లూ పృథ్వీ రాజ్, రవీందర్ విజయ్, మొయిన్, సాంకేతిక నిపుణులు:

రచయిత, దర్శకుడు: రామ్ గోధల, నిర్మాత: హరీష్ నల్ల
బ్యానర్: వి ఆర్ట్స్, సంగీతం: రధన్
సినిమాటోగ్రఫీ: మనికందన్ ఎస్
ఎడిటింగ్: భవిన్ షా
ప్రొడక్షన్ డిజైన్: బ్రహ్మ కడలి
కాస్ట్యూమ్స్: అశ్వంత్ అండ్ ప్రతిభ
పిఆర్ఒ: ఏలూరు శ్రీను మడూరి మధు

# 'నాగబంధం' కోసం డ్యాన్స్ సాంగ్ షూట్

విరాట్ కర్ణ హీరోగా, అభిషేక్ నామా దర్శకత్వంలో, కిషోర్ అన్నపురెడ్డి నిర్మాతగా ఎన్ఐకె స్టూడియోస్, ఇన్ అసోసియేషన్ విత్ అభిషేక్ పిక్చర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం' సినిమా నిర్మాణం భారీ సెట్‌లో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నటేష్, ఐశ్వర్యమీనన్‌పై గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో అదిరిపోయే డ్యాన్స్ సాంగ్ షూటింగ్ జరుగుతోంది. యంగ్ హీరో విరాట్ కర్ణ హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ 'నాగబంధం'. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నానక్ రామ్ గూడ రామానాయుడు స్టూడియోలో జరుగుతోంది. హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నటేష్, ఐశ్వర్య మీనన్‌పై ఓ గ్రాండ్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. ఈ సాంగ్ కోసం ఓ భారీ సెట్ నిర్మించారు. మ్యూజిక్ డైరెక్టర్ అభే ఓ బ్లాక్ బస్టర్ నెంబర్‌ను కంపోజ్ చేశారు. కాలభైరవ, అనురాగ్ కులకర్ణి, మంగ్లీ తమ ఎనర్జిటిక్ వోకల్స్ ఆలపించిన ఈ సాంగ్‌కి కాసర్ల శ్యామ్ అద్భుతమైన లిరిక్స్‌ని రాశారు. కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ఇందులో స్పెషల్ ఎట్రాక్షన్‌గా వుండబోతున్నాయి. మెస్మరైజింగ్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఈ సాంగ్ అలరించబోతోంది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్‌ను తీసుకు వస్తున్నారు. ఎన్ఐకె స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా గర్వంగా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరో, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్స్, జగపతి బాబు, రిషభ్ సహానీ, జయప్రకాష్, జాన్ విజయ్, మురళీ శర్మ, అనసూయ, శరణ్య, ఈశ్వరిరావు, జాన్ కొక్కిన్, అంకిత్ కొయ్య, సోనియా సింగ్, మాథ్యూ వర్గీస్, జాసన్ షా, బి.ఎస్.అవినాష్, బేబి కియరా కీలక పాత్రల్లో నటించారు. పాన్ ఇండియన్ ఫిల్మ్ నాగబంధం ఒక పురాణ ఇతిహాసాల నుంచి తీసుకున్న కథాంశాన్ని మిళితం చేస్తూ పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుంచి ప్రేరణ పొంది, ఆధ్యాత్మిక సాహసోపేతమైన ఇతివృత్తాలతో వుంటుంది. ఈ పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టి సారించి, భారతదేశంలోని విష్ణు దేవాలయల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధంలో అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రం అసాధారణమైన నిర్మాణ విలువలు, అత్యాధునిక విఎఫ్ఎక్స్ హై - ఆక్టేన్ అడ్వెంచర్‌కి ప్రామిస్ చేస్తోంది. ఈ చిత్రానికి సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పనిచేస్తున్నారు. అభే సంగీత దర్శకుడు. కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్ రాయగా, ఆర్‌సీ ప్రణవ్ ఎడిటర్, అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైనర్, స్ర్కిప్ట్ డెవలప్‌మెంట్ శ్రా1, రాజీవ్ ఎన్ కృష్ణ. నాగబంధం 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా లెవల్‌లో విడుదల కానుంది. తారాగణం: విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతి బాబు, రిషభ్ సహానీ, జయప్రకాష్, జాన్ విజయ్, మురళీ శర్మ, అనసూయ, శరణ్య, ఈశ్వరిరావు, జాన్ కొక్కిన్, అంకిత్ కొయ్య, సోనియా సింగ్, మాథ్యూ వర్గీస్, జాసన్ షా, బి.ఎస్.అవినాష్, బేబి కియరా, కళ్యాణి, కేశవ్ దీపక్ తదితరులు. సాంకేతిక సిబ్బంది:

బ్యానర్: ఎన్ఐకె స్టూడియోస్ అండ్ అభిషేక్ పిక్చర్స్, సమర్పణ: లక్ష్మీ ఐరా అండ్ దేవాన్ష్
కథ, స్క్రీన్‌ప్లే అండ్ దర్శకత్వం: అభిషేక్ నామా, నిర్మాత: కిషోర్ అన్నపురెడ్డి
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: సౌందర్ రాజన్ ఎస్
సంగీతం: అభే, సీఈవో: వాసు పోతిని
ప్రొడక్షన్ డిజైనర్: అశోక్ కుమార్.



# అందరికి నచ్చే మూవీ 'బాపు'

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ డ్రామా బాపు. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫెబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బాపు జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?** డైరెక్టర్ దయ రెండేళ్ళ క్రితం కథ చెప్పారు. పాయింట్ చాలా కొత్తగా వుంది. క్యారెక్టర్ కూడా డిఫరెంట్‌గా వుంది. ఒరిజినల్‌గా కనిపించే అవకాశం ఇచ్చే స్క్రిప్ట్. అయితే దీనికి బడ్జెట్ లేదు. ఎలా చేద్దామని అనే చర్చ జరుగుతున్నప్పుడు నాకు రెమ్యునరేషన్ వద్దు. లాభాలు వస్తే కొంత మనీ ఇమ్మని చెప్పి అలా స్టార్ట్ చేశాం. తర్వాత అందరూ తగ్గించి చేయడం, లొకేషన్‌లో కార్వాన్ లేకుండా అదే ఊర్లో ఉంటూ అక్కడే సర్దుకుపోవడంతో ఇది చేయగలిగాం. కథపై ఇష్టం నమ్మకంతోనే ఇది సాధ్యపడింది.

**కథలో నచ్చిన ఎలిమెంట్ ఏమిటి?** చాలా యూనిక్ కాన్సెప్ట్. రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. అలా నా క్యారెక్టర్ సూసైడ్ కి ట్రై చేసినప్పుడు ఏమోతుందనేది సినిమాలో చూడాలి.

**ఆమని క్యారెక్టర్ గురించి?** ఆమని చాలా నేచురల్ యాక్టర్. చాలా మంచి సినిమాలు చేసిన మంచి ఆర్టిస్ట్. ఆమెతో కలసి వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్. ఇందులో ఆమని క్యారెక్టర్ స్ట్రాంగ్‌గా వుంటుంది.

**ఫైనల్ కాపీ చుసినప్పుడు ఏమనిపించింది?** సినిమా చాలా బావుంది. ఇప్పుడు చిన్న సినిమాలకి ఓటీటీ అవ్వడం లేదు. మా అదృష్టం. ఈ సినిమాని హాట్ స్టార్ వాళ్ళు తీసుకున్నారు. థియేటర్ ఆడియన్స్ ఖచ్చితంగా కనెక్ట్ అవుతారు.


బ్రహ్మాజీ

**బలగం సుధాకర్ రెడ్డి క్యారెక్టర్ గురించి?** ఆయనదే టైటిల్ రోల్. కథలో ఆయనే మెయిన్. ఆ క్యారెక్టర్‌తో ఆడియన్స్ చాలా కనెక్ట్ అవుతారు.

**ఈ సినిమాకి అవార్డులు ఆశిస్తున్నారా?** అవార్డులు గురించి ఆలోచన లేదు. మంచి సినిమా చేయాలనేది మా ప్రయత్నం. అవార్డ్స్ వస్తే హ్యాపీ.

**సినిమాకి ఇండస్ట్రీ నుంచి ఎలాంటి సపోర్ట్ వుంది?** ఈ సినిమాకి ఇండస్ట్రీలో వున్నవారంతా హెల్ప్ చేశారు. రానా ఫస్ట్ లుక్ రిలీజ్. ట్రైలర్ లాంచ్‌కి అప్పటికప్పుడు పిలిచినా వచ్చారు. ఆయన ఇలాంటి చిన్న సినిమాలకి చాలా సపోర్ట్ ఇస్తారు. రష్మిక టీజర్ రిలీజ్ చేసింది. మొన్న ఈవెంట్‌కి అందరూ పిలవగానే వచ్చారు. అందరి సహకారంతో ఈ సినిమా జనాల్లోకి వెళ్ళగలుగుతుంది.

**బాపు మ్యూజిక్ గురించి?** ఈ సినిమాకి సాంగ్స్ చాలా హెల్ప్ అయ్యాయి. రెండు పాటలు బాగా పాపులర్ అయ్యాయి. చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**డైరెక్టర్ దయ గరించి?** దయ చాలా మొండి డైరెక్టర్. విన్నట్లు నటిస్తాడు కానీ వినడు. ఆయనకి అనిపించింది చేస్తాడు.(నవ్వుతూ) తనలో చాలా క్లారిటీ వుంది. డైరెక్షన్ మీద పట్టుంది. చాలా నాలెడ్జ్ వున్న పర్సన్.

**బాపు సినిమాకి వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్?** ఇప్పటివరకూ సినిమా చూసి ప్రతిఒక్కరూ చాలా బావుందని ఫోన్ లు చేస్తున్నారు. జనరల్ ఆడియన్స్ చాలా బాగా కనెక్ట్ అవుతున్నారు. డైరెక్టర్ చంద్రశేఖర్ యేలేటికి సినిమా చూపించాను. ఆయనకి చాలా నచ్చింది.

**ఈ సినిమాని చాలా మంది బలగంతో పోల్చుతున్నారు?** అది మంచిదే కదా. అందులోనూ బలగం సుధాకర్ గారు వుండటంతో ఆ పోలిక మరింతగా వస్తోంది. అయితే బలగం సినిమాకి దీనికి ఏ మాత్రం పోలిక లేదు. ఆ కథ వేరు.. ఈ కథ వేరు.

**మీకు డ్రీమ్ రోల్ ఉందా?** సూపర్ డీలక్స్‌లో విజయ్ సేతుపతి చేసిన క్యారెక్టర్ చాలా ఇష్టం. ఆలాంటి క్యారెక్టర్స్ వస్తే చేయాలని వుంది.

మీ సినిమాల ఎంపిక ఎలా వుంటుంది కథ బావుండాలి. అందులో నా పాత్ర బావుండాలి. ప్రతి సినిమాతో ఏదో కొత్తదనం వుండాలి.

# 24న 'హిట్: ది థర్డ్ కేస్' టీజర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ హిట్: ది థర్డ్ కేస్ ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్ సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఈ చిత్ర టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. ఈ చిత్రం ఇంటెన్స్ టీజర్‌ను ఫిబ్రవరి 24న నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నారు. ఈ చిత్ర ప్రధాన కథాంశం, నాని పోషిస్తున్న ఫెరోషియస్ అర్జున్ సర్కార్ క్యారెక్టర్ తో పాటు మిగతా పాత్రల గురించి కీలక వివరాలను ఆవిష్కరించడానికి టీం సిద్ధంగా ఉంది. టీజర్ పోస్టర్‌లో నాని చేతిలో గొడ్డలి పట్టుకొని, తన పాదాల దగ్గర పడిపోయిన మనుషులతో కమాండింగ్ పోజిషన్ లో కనిపిస్తున్నారు. ఈ బోల్డ్ ఇమేజ్ అతని పాత్ర యొక్క ఫెరోషియస్ అండ్ ఇంటెన్స్ నేచర్‌ని తెలియజేస్తోంది. ఈ చిత్రంలో నానికి జోడిడా శ్రీనిధి శెట్టి కథానాయిక పాత్రలో నటించింది. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్. హిట్ 3 మే 1, 2025న థియేటర్లలోకి రానుంది.



తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ డీవోపీ: సాను జాన్ వర్గీస్ సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్) సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు, ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం, డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలరిస్ట్: ఎస్. రఘునాథ్ వర్మ, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 28న 'బందీ'

వాతావరణ పరిరక్షణపై సామాజిక సందేశాన్ని ఇస్తూ ఆదిత్య ఓం చేసిన చిత్రం 'బందీ'. రఘు తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పలు అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించారు. ప్రతిష్టాత్మక చలన చిత్రోత్సవాలలో బంధీ చిత్రానికి అనేక ప్రశంసలు దక్కాయి. భారత దేశపు మొట్టమొదటి పర్యావరణ నేపథ్యంతో కూడిన థ్రిల్లర్‌గా బందీ రికార్డు క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో ఆదిత్య ఓం పాత్ర ఎదుర్కొనే పరిస్థితులు, వాతావరణ సమస్యలపై పోరాడే తీరు ఇతర విదేశాల్లోని అనేక అటవీ ప్రాంతంలో రియల్ లొకేషన్స్ మధ్య బందీ చిత్రాన్ని తెరకెక్కించారు. అద్భుతమైన విజువల్స్‌ను ఈ చిత్రంలో చూడబోతున్నాం. పర్యావరణ ప్రేమికులందరినీ కదిలించేలా ఈ చిత్రం ఉండనుంది. ఎంతో డెడికేటెడ్ యాక్టర్ అయిన ఆదిత్య ఓం బందీ చిత్రంలో ఎన్నో రియల్ స్టంట్స్ చేశారు. అటవీ ప్రాంతంలో అనేక ఛాలెంజ్‌లు ఎదుర్కొంటూ అద్భుతంగా నటించారు.

ఫిబ్రవరి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నట్లుగా ప్రకటించారు. ఈ మూవీ కోసం మేకర్లు ఓ వ్యూహాన్ని రచించారు. ముందుగా ఈ చిత్రాన్ని కొన్ని పరిమిత స్క్రీన్లలో రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. నిర్మాతలు వెంకటేశ్వర్ రావు దగ్గు, రఘు తిరుమల ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం ఎన్జిఒలు, సామాజిక సంస్థలతో కలిసి ప్రమోషన్స్ చేస్తున్నారు.



టీజర్, విడుదలపై మరింత ఉత్కంఠ నెలకొంది. బందీ చిత్రాన్ని ఫిబ్రవరి 28న గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్లు సిద్ధంగా ఉన్నారు.

# ఏప్రిల్‌లో 'ఎర్రచీర- ది బిగినింగ్'

బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. "ఎర్రచీర ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. శివరాత్రి కానుకగా "ఎర్రచీర ది బిగినింగ్" గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కావలసి ఉంది. అయితే టెక్నికల్ కారణాలతో సినిమా రిలీజ్ వాయిదా వేశారు. వేసవి కానుకగా ఈ సినిమాని ఏప్రిల్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సుమన్ బాబు మాట్లాడుతూ సినిమా చూసిన వారందరూ అద్భుతంగా ఉందని కొనియాడారని అన్నారు. సినిమా ఆలస్యం కావచ్చు కానీ కంటెంట్ మాత్రం కంటెంట్ ఖతర్నాక్‌గా ఉందని చూసినవారు అందరూ అంటున్నారు అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నటీనటులు.. బేబి సాయి తేజస్విని, సుమన్ బాబు, శ్రీరామ్, కమల్ కామరాజు, కారుణ్య చౌదరి, అయ్యప్ప పి శర్మ, సురేష్ కొండేటి, రఘుబాబు, తదితరులు.



# 'రారాజు' నుంచి రిలీజ్ డేట్ పోస్టర్

శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. అసలు మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ ట్రైలర్‌ను తమ్మారెడ్డి భరద్వాజ్ వీక్షించి అభినందించారు. అనంతరం రిలీజ్ డేట్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ, 'రా రాజా మూవీ టైటిల్‌ను గమనిస్తే ఏదో ప్రేమ కథలా అనిపిస్తుంది. కానీ ఈ చిత్రంలో ఓ మొహం కూడా కనిపించదు. అసలు మొహాలు చూపించకుండా సినిమా తీసి దర్శకుడు శివ ప్రసాద్ ధైర్యం చేశాడు. డ్యూయెల్ అని స్పీల్ బర్గ్ తీసిన చిత్రంలోనూ మొహం కనిపించదు. అలానే ఈ చిత్రంలోనూ మొహాలు కనిపించవని అంటున్నారు. ఇది చాలా పెద్ద ప్రయోగం. ఇది కనుక సక్సెస్ అయితే ఇండస్ట్రీ మొత్తం మారిపోతుంది. అసలు హీరోలు, స్టార్లతో పని లేకుండా అద్భుతమైన చిత్రాలు, ప్రయోగాలు చేయొచ్చని అంతా ముందుకు వస్తారు. హీరో హీరోయిన్ల కోసం సినిమాలకు వస్తుంటారు. కానీ ఇందులో మొహాలు కూడా కనిపించవు. కథే ముందుకు వెళ్తుంటుంది. ఇది అద్భుతమైన ఐడియా. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. శేఖర్ చంద్ర మ్యూజిక్ బాగుంది. మార్చి 7న ఈ చిత్రం రాబోతోంది. ఈ మూవీని అందరూ చూసి సపోర్ట్ చేయండ'ని అన్నారు. దర్శకుడు శివ ప్రసాద్ మాట్లాడుతూ, 'మా ట్రైలర్‌ను చూసి, రిలీజ్ డేట్ పోస్టర్‌ను రిలీజ్ చేసి, అభినందించిన తమ్మారెడ్డి భరద్వాజ్ గారికి థాంక్స్. మా చిత్రంలో ఆర్టిసుల మొహాలు కనిపించవు. కథ, కథనమే ముఖ్యం అని మేం ఈ మూవీని తీశాం.





# ఛాంపియన్స్ ట్రోఫీలో.. ఎవరి బలం ఎంత?




**న్యూఢిల్లీ:** మినీ వరల్డ్ కప్‌గా భావించే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఎడిషన్‌కు సంబంధించిన సమరం నాలుగో రోజులోకి ప్రవేశించింది. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొంటున్నాయి. వీటిలో ప్రధాన జట్ల మధ్యే హోరాహోరీ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో ఏజట్టు బలం ఎంతెంత అనేదానిపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. అయితే ఇది వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ 8 టీమ్స్ పాల్గొనే టోర్నీ, కాబట్టి ఏ జట్టునూ తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేదు. ఇప్పటికే న్యూజిలాండ్ చేతిలో ఆతిథ్య పాకిస్తాన్, టీమిండియా చేతిలో బంగ్లాదేశ్ ఓటమి చవి చూసింది. ఇక ఎప్పటిలాగే టీమ్‌ఇండియా టైటిల్ ఫేవరెట్లలో ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. స్వదేశంలో రీసెంట్‌గా ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన టీమ్‌ఇండియా ఊపు మీదుంది. ఈ సిరీస్ తోనే సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫామ్ అందుకోవడంతో రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. గిల్, అయ్యర్, రాహుల్ నిలకడైన ప్రదర్శన కలిసొచ్చే అంశం. అయితే బుమ్రా లేడనే ఆందోళన తప్పా, టమిండియా అన్ని రంగాల్లో బలంగానే కనిపిస్తోంది. ఇక 2023లో వన్డే వరల్డ్ కప్ చేజారడంతో ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీనైనా దక్కించుకోవాలని రోహిత్ సేన ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో జరిగిన తన తొలి మ్యాచ్‌లో భారత్ విజయంతో బోణీ కొట్టింది.

## వీటి మధ్యే హోరాహోరీ

ఇక ఉప ఖండేతర జట్లలో భారీ అంచనాలున్నది న్యూజిలాండ్ జట్టుపైనే. ఐసిసి టోర్నీల్లో కివీస్ ఎప్పుడూ నిలకడగా ఆడుతుంది. ఇటీవల ఆతిథ్య పాకిస్థాన్‌ను రెండుసార్లు ఓడించి ట్రై సిరీస్ గెలవడం ఆ జట్టు విశ్వాసాన్ని పెంచేదే. బ్యాటింగ్‌లో విలియమ్సన్, కాన్వే, ఫిలిప్స్, మిచెల్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. బౌలింగ్‌లో శాంట్నర్, బ్రాస్‌వెల్, హెన్రీ, ఒరూర్కే నిలకడగా రాణిస్తున్నారు. ఇప్పుడున్నఊపులో ఫైనల్‌చేరగలదనే ధీమ కివీస్‌లో కన్పిస్తోంది. అలాగే ఆస్ట్రేలియా ఎల్లప్పుడూ ఐసిసి టోర్నీల్లో ఫేవరెట్ల లిస్ట్‌లో కచ్చితంగా ఉంటుంది. కానీ, ఈసారి మాత్రం కంగారూలపై పెద్దగా అంచనాలు లేవు. కెప్టెన్ కమిన్స్‌తో పాటు హేజిల్‌వుడ్, మిచెల్ మార్ష్, స్టార్క్, స్టొయినిస్ అందుబాటులో లేక ఆసీస్ బలహీన పడింది. తాత్కాలిక కెప్టెన్ స్టీవ్ స్మిత్‌కు తోడు లబుషేన్, మ్యాక్స్‌వెల్, షార్ట్, ఇంగ్లిస్, అబాట్, స్పెన్సర్ జాన్సన్, ఎలిస్ లాంటి ప్రతిభావంతులతో కూడిన కంగారూ జట్టు టోర్నీలో ఎక్కడిదాకా వెళ్తుందో చూడాలి. అలాగే ఫార్మాట్ ఏదైనా ఇంగ్లాండ్ ప్రస్తుతం ప్రపంచ మేటి జట్లలో ఒకటి. అయితే భారత పర్యటనలో టీ20, వన్డే సిరీస్‌లు కోల్పోవడం ఇంగ్లాండ్ ఆత్మవిశ్వాసాన్ని కొంత దెబ్బ తీసేదే. అయినా సరే, సాల్ట్, డకెట్, బట్లర్, బ్రూక్, రూట్, లివింగ్‌స్టన్‌తో ఇంగ్లాండ్ బ్యాటింగ్ పటిష్ఠంగా కనిపిస్తుంది. రషీద్ రూపంలో మేటి స్పిన్నర్ అందుబాటులో ఉన్నా అతడికి సహకరించే స్పిన్నర్లు లేరు.

ఆర్చర్, సకిబ్ మహమూద్, వుడ్‌లతో కూడిన పేస్ విభాగం కూడా సరైన ఫామ్‌లో లేదు. ఇక దురదృష్టాన్ని వెంటబెట్టుకుని ఐసిసి టోర్నీలకు వస్తుందని పేరున్న సౌతాఫ్రికా ఈసారి కథ మార్చాలనుకుంటోంది. ఇటీవలే అరంగేట్రం చేసిన బ్రీట్జ్‌కే ఫామ్‌లో ఉన్నాడు. మార్‌క్రమ్, వాండర్ డసెన్, క్లాసెన్, మిల్లర్ లాంటి సీనియర్లు బ్యాటింగ్‌లో ఆ జట్టుకు పెద్ద అండ. పేస్‌లో రబాడ మీదే జట్టు ఎక్కువ ఆశలు పెట్టుకుంది. ఎంగిడి ఫామ్‌లో లేడు. స్పిన్నర్లు కేశవ్ మహారాజ్, షంసి రాణించడం ఎంతో కీలకం.



## పింక్ లేడీస్ కప్‌లో.. భారత్ మహిళల జట్టు శుభారంభం

### జోర్డాన్‌పై 2-0తో విజయం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక పింక్ లేడీస్ కప్-2025లో భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు శుభారంభం చేసింది. షార్జాలో జరిగిన తమ తొలి పోరులో స్వీటీ దేవీ సారథ్యంలోని భారత జట్టు 2-0 గోల్స్ తేడాతో జోర్డాన్స్‌పై విజయం సాధించింది. భారత్ తరఫున ప్రియాంక దేవి (23వ నిమిషంలో), మనీషా (54వ నిమిషంలో) చెరో గోల్ చేశారు. మ్యాచ్ ఆరంభం నుంచే భారత మహిళల జట్టు దూకుడు కనబర్చింది. తొలి అర్ధభాగంలో వచ్చిన అవకాశాన్ని ప్రియాంక దేవి సద్వినియోగ పర్చుకుంటూ జోర్డాన్ గోల్ కీపర్‌ను బోల్తా కొట్టించి భారత్ ఖాతా తెరిచింది. కాసేపటికే స్కోరు పెంచే అవకాశం వచ్చినా దాన్ని మనీషా సరిగ్గా వినియోగించుకోలేక పోయింది. ద్వితీయార్థంలో ఎలాంటి పొరపాటుకు తావివ్వకుండా మనీషా గోల్ కొట్టి జట్టుకు విజయం ఖాయం చేసింది. క్రిస్పిన్ ఛెత్రి భారత మహిళల కోచ్ ఎంపికైన అనంతరం భారత్ జట్టుకు ఇదే తొలివిజయం కావడంవిశేషం.

జోర్డాన్ పదేపదే ప్రతి దాడులకు ప్రయ త్నించినా, స్వీటీ దేవి, పూర్ణిమ కస్తూరితో కూడిన రక్షణ శ్రేణి వాటిని సమర్థవంతంగా అడ్డుకుంది. తెలం గాణ అమ్మాయి గుగులోతు సౌమ్య ఆకట్టుకుంది. ఈ మ్యాచ్ ద్వారా భారత యంగ్ ప్లేయర్ లిషమ్ బబీనాదేవి అంతర్జాతీయ అరంగేట్రంచేసింది. తదుపరిపోరులో ఈనెల 23న రష్యాతో భారత్ తలపడుతుంది.



## ఖతర్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో.. సెమీస్‌కు భారత్ స్టార్ బాంబ్రీ జంట

**న్యూఢిల్లీ:** ఖతర్ ఓపెన్ ఎటిపి-500 టెన్నిస్ టోర్నీలో భారత డబుల్స్ స్టార్స్ యూకీ బాంబ్రీ, రోహన్ బోపన్నలకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. దోహాలో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో యూకీ బాంబ్రీ (భారత్)-ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా) జోడీ ఏకంగా ప్రపంచ నంబర్‌వన్, టాప్‌సీడ్ జంటను బోల్తా కొట్టించి సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లగా, రోహన్ బోపన్న (భారత్)- నునో బోరెజెస్ (పోర్చుగల్) ద్వయం క్వార్టర్ ఫైనల్లో ఇంటిదారి పట్టింది. ప్రపంచ నంబర్వన్ జంట మార్సెలో అరెవాలో (ఎల్ సాల్వడార్)-మాట్ పావిక్ (క్రొయేషియా)లతో జరిగిన క్వార్టర్ ఫైనల్లో యూకీ-డోడిగ్ 2-6, 6-3, 10-8తో విజయం సాధించింది. 74 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-డోడిగ్ ఆరు డబుల్ ఫాల్ట్లు చేసింది. అయితే సూపర్ టైబ్రేక్‌లో యూకీ-డోడిగ్ ద్వయం పైచేయి సాధించింది. జూలియన్ క్యాష్-లాయిడ్ గ్లాస్పూల్ (బ్రిటన్)లతో జరిగిన క్వార్టర్ ఫైనల్లో బోపన్న-బోర్జెస్ 4-6, 7-6 (7/5), 7-10తో సూపర్ టైబ్రేక్స్‌లో ఓటమి పాలయ్యారు.

## రంజీ ట్రోఫీలో.. ప్రతీకారం తీర్చుకున్న విదర్భ

### ముంబైపై గెలిచి ఫైనల్లోకి ఎంట్రీ



**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ-2024-25 చివరి అంకానికి చేరింది. ఈ సీజన్లో తొలి ఫైనల్ బెర్త్ అధికారికంగా ఖరారైంది. రెండో సెమీ ఫైనల్లో ముంబైని ఓడించి విదర్భ వరుసగా రెండో సీజన్‌లో ఫైనల్‌కు చేరింది. గత సీజన్ ఫైనల్లో ముంబై చేతిలో ఎదురైన పరాభవానికి విదర్భ ఈ సీజన్ సెమీస్‌లో ప్రతీప్రకారం తీర్చుకుంది. నాగపూర్‌లోని క్రికెట్ మైదానంలో జరిగిన సెమీ ఫైనల్లో ముంబైపై విదర్భ 80 పరుగుల తేడాతో గెలుపొందింది. విదర్భ నిర్దేశించిన 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై 325 పరుగులకు ఆలౌటైంది. హర్ష్ దూబే5, యశ్ ఠాకూర్, పార్థ్ రేఖడే తలో 2 వికెట్లు తీసి ముంబైని దెబ్బకొట్టారు. ముంబై ఇన్నింగ్స్‌లో ఎవ్వరూ భారీస్కోర్లు చేయలేదు. ముంబై ఓటమి ఖరారైన తర్వాత శార్దూల్ ఠాకూర్ (66) అర్ధ సెంచరీ సాధించాడు. షమ్స్ ములానీ (46)సాయంతో శార్దూల్ ముంబైని గట్టెక్కించే ప్రయత్నం చేశాడు. స్టార్ బ్యాటర్లు అజింక్య రహానే (12), శివమ్ దూబే (12), సూర్య కుమార్ యాదవ్ (23) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో ఆకాశ్ ఆనంద్ ఈ సారి 39 పరుగులకు ఔటయ్యాడు. యువ ఆటగాళ్లు ఆయుశ్ మాత్రే (18), సిద్దేశ్లాడ్ (2) నిరాశపరిచారు. ఆఖర్లో తనుశ్ కోటియన్ (26), మోహిత్ అవస్తి (26), రాయ్‌స్టన్ దయాస్ (23) కంటితడుపు చర్చగా బ్యాట్స్ ఝులిపించారు. అక్షయ్ వాద్కర్ (34) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అథర్వ తైడే 4, పార్థ్ రేఖడే 23, హర్ష్ దూబే 18, భూటే 11, యశ్ ఠాకూర్ 3 పరుగులు చేసిఔట్ కాగా, దర్శన్ నల్కండే 12 పరుగులతో అజేయంగా నిలిచాడు. ముంబై బౌలర్లలో శివమ్ దూబే 5 వికెట్లతో రాణించగా, షమ్స్ ములానీ, రాయ్‌స్టన్ దయాస్ తలో 2, శార్దూల్ ఠాకూర్ ఓ వికెట్ తీశారు. అనంతరం బరిలోకి దిగిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 270 పరుగులకే ఆలౌటైంది. స్టార్ బ్యాటర్లు, టీమిండియా ప్లేయర్లు అజింక్య రహానే (18), సూర్యకుమార్ యాదవ్ (0), శివమ్ దూబే (0) దారుణంగా విఫలమయ్యారు. ఆకాశ్ ఆనంద్ (106) అద్భుతమైన పోరాటపటిమ కనబర్చి సూపర్ సెంచరీతో ముంబైపరువు కాపాడాడు. విదర్భ బౌలర్లలో పార్థ్ రేఖడే4, యశ్ ఠాకూర్, హర్ష్ దూబేతలో 2, దర్శన్ నల్కండే, భూటేచెరో వికెట్ పడగొట్టారు.

## అంగరంగ వైభవంగా ఫార్ములావన్

### మార్చి 16 నుండి మెల్‌బోర్న్‌లో కార్ల రేసింగ్



**న్యూఢిల్లీ:** ఫార్ములావన్ 75వ వార్షికోత్సవ సీజన్ ఆరంభ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. నలుపు రోడ్డుపై వాయువేగంతో కార్లు నడుపుతూ అభిమానులను అలరించే రేసర్లు ఈ ఈవెంట్లో రెడ్ కార్పెట్‌పై అభిమానులకు చేతులూపుతూ దర్శనమిచ్చారు. 24రేసులతో కూడిన 2025 ఫార్ములావన్ సీజన్ మార్చి 16న మెల్‌బోర్న్‌లో జరిగే ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రితో మొదలవుతుంది. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ ఆరంభ కార్యక్రమంలో 2025 సీజన్లో పోటీపడే 20 మంది డ్రైవర్లు తమ కార్లతో పాటు పాల్గొన్నారు. ఏడుసార్లు ప్రపంచ ఛాంపియన్ లూయిస్ హామిల్టన్ స్టేజి మీదకు వచ్చిన సమయంలో ప్రేక్షకుల హర్షధ్వానాలతో ఆడిటోరియం మార్మోగిపోయింది. సుదీర్ఘ ఎఫ్1 చరిత్రలో ఇలాంటి వేడుక జరగడం ఇదేతొలిసారి కాగా, ఇందులో భాగంగా బ్రిటన్ సింగర్ కేన్ బ్రౌన్ మ్యూజిక్ షో ఆహుతులను కట్టిపడేసింది. కనీవినీ ఎరగని రీతిలో కళ్లు మిరుమిట్లు గొలిపేలా సాగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కళాకారులు పాల్గొన్నారు. ఫార్ములావన్ మరింత విస్తరించడంలో భాగంగానే హాలీవుడ్ సినిమా స్థాయిలో ఈ వేడుకు నిర్వహించారు. దీనిపై హామిల్టన్ స్పందిస్తూ 'చాలా ఉత్సాహంగా ఉంది. కొత్త సీజన్లో మరింత వేగంగా దూసుకెళ్లాలని చూస్తున్నా. అందుకు కావాల్సిన శక్తి ఉంది. కొత్త జట్టులో భాగం కావడం ఆనందంగా ఉంది. ఇదే ఉత్తేజంతో ముందుకు సాగుతా' అని అన్నాడు.

# ఫోన్‌పే ఐపిఒకు సెబి గ్రీన్ సిగ్నల్

**ముంబై, ఫిబ్రవరి 21:** గడచిన కొన్ని రోజులుగా దేశీయంగా స్టాక్ మార్కెట్లలోకి వస్తున్న క్రేజీ ఐపీవోల సంఖ్య భారీగా తగ్గిపోయింది. ఈ క్రమంలో మార్కెట్లు ఒడిదొడుకుల్లో ఉండటం కూడా రిటైల్ పెట్టుబడిదారులను మార్కెట్లకు కొంత దూరంగా ఉండేలా చేస్తోంది. ఈ క్రమంలోనే కొత్త కంపెనీలు తమ ఐపీవో ఫ్లోటింగ్ ప్లాన్స్ రివీల్ చేస్తున్నాయి. అమెరికా రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ యాజమాన్యంలో పనిచేస్తున్న 'ఫోన్‌పే' సంస్థ చాలా కాలంగా తన ఐపీవోను తీసుకురావటం కోసం అవసరమైన సన్నాహాలను చేస్తున్న సంగతి తెలిసిందే. చివరిగా 2023లో ఇన్వెస్టర్ల నుంచి ఫండింగ్ అందుకున్న కంపెనీ విలువ అప్పట్లో 10 బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది. అయితే ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులు విస్తరించటంతో ఈ విలువ మరింతగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం కంపెనీ మార్కెట్లో పేటీఎం, నావీ, గూగుల్ పే వంటి ఇతర పోటీదారులను కలిగి ఉంది. వాస్తవానికి సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న సంస్థ 2022 డిసెంబరులో తన బిజినెస్ ఆపరేషన్స్ ఇండియాకు మార్చేసింది. దీని కారణంగా కంపెనీ దాదాపు 8000 కోట్ల మేర భారీ పన్ను చెల్లింపులను చేపట్టాల్సి వచ్చింది. దీని కారణంగా నాన్ పేమెంట్ సేవలను కంపెనీ పూర్తిగా స్వాధీనంలోకి తెచ్చుకుంది. అయితే ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపీవో ఫ్లోట్ చేయటానికి అన్ని పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో కంపెనీ తన ప్లాన్ ముందుకు తీసుకెళ్లాలని చూస్తోంది. కంపెనీ తన ఐపీవోకి సంబంధించి సన్నాహక చర్యలను ప్రారంభించినట్లు ఫోన్‌పే ఒక ప్రకటనలో తెలిపింది.




దీని ద్వారా కంపెనీ తన వ్యాపారాన్ని భారతీయ ఎక్స్చేంజీల్లో లిస్ట్ చేయాలని యోచిస్తోంది. ఈ ఏడాది కంపెనీ తన వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించి 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ ఐపీవో ప్లాన్ మంచి మైలురాయిగా నిలుస్తుందని తెలుస్తోంది. కంపెనీ తన డిజిటల్ సేవల ద్వారా ప్రస్తుతం దేశంలో కోట్ల మంది ప్రజలకు సేవలను అందిస్తూ దగ్గరైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆర్థిక ఫలితాలు ప్రస్తుతం కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించటానికి అనుకూలంగా ఉన్నట్లు యాజమాన్యం భావిస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 73 శాతం వృద్ధిని నమోదు చేసింది. దీంతో కంపెనీ మెత్తం ఆదాయం రూ.5064 కోట్లుగా నమోదైందని బెంగళూరు టెక్ కంపెనీ వెల్లడించింది. ఈ క్రమంలో కంపెనీ తన నికర ఆదాయం రూ.197 కోట్లుగా నమోదు చేసి నష్టాల నుంచి బయటకు వచ్చింది.

## చాట్‌జిపిటి యాక్టివ్ యూజర్లు 400 మిలియన్లు

**ముంబై, ఫిబ్రవరి 21:** ఓపెన్‌ఎఐకి చెందిన ఎఐ చాట్‌బాట్ చాట్‌జిపిటి వినియోగించే వారి సంఖ్య రోజురోజులూ పెరుగుతోంది. ఈ విభాగంలో పోటీ ఇచ్చేందుకు ఇప్పటికే పలు సంస్థలు ముందుకొస్తున్నా చాట్‌జిపిటికి ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. గతేడాది డిసెంబరుతో పోలిస్తే ప్రస్తుతం ఉన్న యూజర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ విషయాన్ని కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బ్రాడ్ లైట్‌క్యాప్ వెల్లడించారు. తమ సేవలు చాలా మందికి చేరువైనట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఓపెన్‌ఎఐ చాట్‌బాట్‌కు వారానికి 400 మిలియన్ల మంది యాక్టివ్ యూజర్లు ఉన్నారు. డిసెంబరులో ఈ సంఖ్య 300 మిలియన్లుగా ఉంది. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్యలో చాలా పెరుగుదల నమోదైంది. చాట్‌జిపిటిని కేవలం వ్యక్తులు మాత్రమే కాదు, కంపెనీలు కూడా వినియోగిస్తున్నాయి. వీటి సంఖ్య దాదాపు 2 మిలియన్ల వరకు ఉంది. సెప్టెంబరుతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపైంది. ఉబెర్, మోర్గాన్ స్టాన్లీ, టి-మొబైల్స్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు ఓపెన్ ఎఐని వినియోగిస్తున్న సంస్థల జాబితాలో ఉన్నాయి. చాలా మంది డెవలపర్లు ఓపెన్‌ఎఐకి చెందిన ఎఐ మోడళ్లను వారి సొంత యాప్‌లలో వినియోగిస్తున్నారు. దీంతో ఈసేవల్ని వినియోగించే డెవలపర్ల సంఖ్య ఆరు నెలల్లో రెట్టింపైంది. అదే సమయంలో ఓపెన్‌ఎఐ అడ్వాన్స్‌డ్ రీజనింగ్ మోడల్ వినియోగం ఏకంగా ఐదు రెట్లు పెరిగిందని కంపెనీ తెలిపింది. ఇదిలా ఉండగా, కృత్రిమ మేధ విభాగంలో ఇప్పటికే పోటీ నెలకొంది. చైనాకు చెందిన ఎఐ కంపెనీ డీప్‌సీక్‌ను ఒక్కసారిగా మార్కెట్‌లోకి దూసుకొచ్చి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. మరోవైపు ఎలాన్ మస్క్‌కు చెందిన గ్రోక్ కూడా తన ఎఐ సేవల్ని మెరుగుపరుస్తూ వస్తోంది. అయినప్పటికీ, చాట్‌జిపిటికి మాత్రం తన యూజర్ల సంఖ్యను ఏ మాత్రం కోల్పోకుండా పెంచుకుంటుండడం విశేషం.




## కియా '1380 ఇవి6' కార్ల రీకాల్

**ముంబై, ఫిబ్రవరి 21:** ప్రముఖ వాహన తయారీ సంస్థ కియా మోటార్స్ తన 'ఇవి6' కోసం స్వచ్ఛందంగా రీకాల్ ప్రకటించింది. 2022 మార్చి 3 నుంచి 2023 ఏప్రిల్ 24 మధ్య తయారైన మొత్తం 1,380 యూనిట్లలో సమస్య ఉన్నట్లు గుర్తించి ఈ రీకాల్ ప్రకటించడం జరిగింది. కియా 'ఇవి6' ఎలక్ట్రిక్ కార్లలో ఇంటిగ్రేటెడ్ ఛార్జింగ్ కంట్రోల్ యూనిట్‌లో 12వి బ్యాటరీ పనితీరును ప్రభావితం చేసే లోపం కారణంగా రీకాల్ ప్రకటించింది. ఈ సమస్య కారణంగా 2024లో కూడా కంపెనీ 1138 యూనిట్లకు రీకాల్ ప్రకటించింది. ఇప్పుడు మరోమారు రీకాల్ జారీచేసింది. ఇంటిగ్రేటెడ్ ఛార్జింగ్ కంట్రోల్ యూనిట్‌లోని సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ 12వి బ్యాటరీ ఛార్జింగ్, పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది కారులోని లైట్స్, వైపర్లు, మ్యూజిక్ సిస్టమ్ వంటి వాటికి శక్తిని ఇస్తుంది. కార్లలో ఈ లోపాన్ని కంపెనీ ఉచితంగానే పరిష్కరిస్తుంది. అయితే సంబంధిత వాహనాల యజమానులను నేరుగాసంప్రదించి వాటిని అప్‌డేట్ చేస్తామని కంపెనీ పేర్కొంది. ప్రభావిత వాహనాల కస్టమర్లు అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకోవడానికి, సంబంధిత కియా డీలర్‌షిప్‌లను సంప్రదించవచ్చు. ఇతర వివరాల కోసం టోల్‌ఫ్రీ నంబర్‌కి కాల్ చేయవచ్చు.



# ట్రంప్‌తో ఆపిల్ సిఇఒ భేటీ

# వాణిజ్యం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో వైట్‌హౌజ్‌లో సమావేశమయ్యాయి. చైనాలో ఆపిల్ తన తయారీ ప్లాంట్ నుంచి భారీగానే వివిధ దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. అందులో కొంతభాగం అమెరికాకూ ఎగుమతి అవుతోంది. అయితే ఇటీవల అమెరికా-చైనాల మధ్య సుంకాల విషయంలో తీవ్ర చర్చ సాగుతున్న నేపథ్యంలో టిమ్ కుక్ ట్రంప్‌తో భేటీ అవ్వడం చర్చనీయాంశం అయింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్ని చైనా దిగుమతులపై 10శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇది చైనాలో ఉత్పత్తి అవుతూ అమెరికాలోకి వస్తున్న ఆపిల్ ఉత్పత్తులను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఇది కంపెనీ ఉత్పత్తుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. ఈ సుంకాల నుంచి ఆపిల్ ఉత్పత్తులను రక్షించడం తన ప్రాథమిక లక్ష్యంగా కుక్ భావించారు. దాంతో ట్రంప్‌ను ప్రత్యక్షంగా కలిసి టారిఫ్ మినహాయిం పులు కోరినట్లు తెలిసింది. అయితే గతంలో మాదిరి కాకుండా ఈ సారి ఆపిల్‌కు ఎలాంటి మినహాయింపులు ఉండవని ట్రంప్ సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది.



వాణిజ్య సమస్యలతో పాటు ఆపిల్ గోప్యతా విధానాలపై ట్రంప్, టిమ్‌కుక్‌ల మధ్య చర్చ జరిగింది. సమర్థంగా చట్టాలను అమలు చేసేందుకు న్యాయ బద్ధమైన సంస్థల కోసం కొన్ని ఐఫోన్లను అన్‌లాక్ చేయాలని ప్రభుత్వం ఎప్పటి నుంచో వాదిస్తోంది. ట్రంప్ ఈ అంశాన్ని లేవనెత్తడంతో కుక్ వినియోగదారుల గోప్యతకు కట్టుబడి కన్నట్లు తెలియ చేశారని తెలిసింది.

## సెన్సెక్స్, నిఫ్టీలకు నాలుగో రోజూ నష్టాలే..

**ముంబై, ఫిబ్రవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. ముఖ్యంగా ఆటో స్టాక్స్‌లో విక్రయాల కారణంగా సూచీలపై ఒత్తిడి పెరిగింది. మహీంద్రాఅండ్ మహీంద్రా 6శాతం టాటా మోటార్స్ షేర్లు 2.46 శాతం చొప్పున నష్ట పోయాయి. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్ బెంచ్ మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా నాలుగో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఉదయం సెన్సెక్స్ 75,612.61 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 75,112.41 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సూచి, చివరికి 424.90 పాయింట్ల నష్టంతో 75,311.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 117.25 పాయింట్ల నష్టంతో 22,795.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలోరూపాయి విలువ 7 పైసలు నష్టపోయి రూ.86.71



వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరే షన్ వంటి షేర్లు నష్టపోయాయి. టాటా స్టీల్, లార్సెన్ అండ్ టూబ్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.90 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2944 డాలర్ల వద్ద ట్రేడయింది.

## కొత్త 'ఇవి' పాలసీ వదంతులు ..టాటా, మహీంద్రా షేర్లు డౌన్

**ముంబై, ఫిబ్రవరి 21:** ప్రముఖ కార్ల తయారీ సంస్థలైన టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. విదేశీ కార్ల తయారీ కంపెనీలకు ఆహ్వానం పలికేందుకు కేంద్రం కొత్త 'ఇవి' పాలసీని తీసుకురాబోతోందన్న వార్తల నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆయా కంపెనీల షేర్లు ఆరు శాతం వరకు నష్టపోయాయి. దేశంలోకి అమెరికా కార్ల తయారీ సంస్థ టెస్లా ఎంట్రీ దాదాపు ఖరారైంది. అయితే సుంకాలు మరింత తగ్గించాలని ఆ కంపెనీ కోరుతోంది. ఈ నేపథ్యంలో టెస్లా కోసం ప్రభుత్వం కొత్త 'ఇవి' పాలసీని మరింత సులభతరం చేస్తూ తీసుకురాబోతోందంటూ వార్తలు వస్తున్నాయి. దిగుమతి సుంకాన్ని తగ్గిస్తే విదేశీ కార్లు దేశీయ మార్కెట్లో ప్రవేశించేందుకు వీలు పడుతుంది. అప్పుడు దేశీయ కార్ల తయారీ కంపెనీలకు గట్టి పోటీ ఏర్పడుతుంది. ఈ భయాల నేపథ్యంలో ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో నిఫ్టీ ఆటో సూచి 2శాతం మేర నష్టపోయింది. మహీంద్రా అండ్ మహీంద్రా 6శాతం, టాటా మోటార్స్ 2 శాతానికిపైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ప్రస్తుతం 'ఇవి' కార్ల మార్కెట్లో ఈ రెండూ మెజారిటీ వాటా కలిగి ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.